PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 24 | విజయవాడ, శనివారం 24 ఆగస్టు 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 24 August 2024 | Rs

2 వారాల్లో సమగ్ర నివేదిక

- అచ్యుతాపురం ప్రమాదంపై సిఎస్, డిజిపికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

2

అదృశ్య గోదావరి!

- భారీగా మాయమవుతున్న నీరు
- రోజుకు సగటున 28 టిఎంసిలు మాయం
- సిడబ్ల్యుసి నివేదికలోనూ ప్రస్తావన
- పోలవరం ప్రాజెక్టు పటిష్టతపై అనుమానాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గోదావరి జలాలు పెద్దమొత్తంలో అదృశ్యమవుతున్నాయి. అవును! వరద గోదావరిలోని నీళ్ల ప్రతి సంవత్సరం కనపడకుండా పోతున్నాయి. నదీ ప్రవాహంలోని నీళ్ల కొద్ది పరిమాణంలో మాయమవ్వడం సహజమే! కానీ, గోదావరిలో అలా కాదు! నిపుణులు చేసిన నిర్ధారణ ప్రకారమే రోజుకు సగటున 28.25 టిఎంసిల నీరు నదీ గర్భంలోనే మాయమవుతోంది. అది కూడా! రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుకు అతి సమీపాన! దీంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం (ఎఫ్‌ఆర్‌ఎల్) 75.20 టిఎంసిల నీటి వినియోగం ప్రశ్నార్ధకంగా మారింది. ఆ మేరకు నీరు నిలువ ఉన్నా మూడు రోజుల్లోనే రిజర్వాయర్ ఖాళీ కావచ్చు. అంతేకాదు, ఈ పరిస్థితి ప్రాజెక్టు భద్రతనూ ప్రశ్నార్థకం చేసింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇంత కీలకమైన విషయాన్ని సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) గణాంకాలతో సహా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఏనాడో తీసుకొచ్చింది. నీటి అదృశ్యాన్ని మరింత లోతుగా పరిశీలించి, నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించింది. పోలవరం ప్రాజెక్టు సమగ్ర అధ్యయన నివేదికలోనూ

ఫైల్ ఫోటో

ఈ విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలోని నీటిపారుదల రంగ నిపుణులు ఒకటికి, రెండు సార్లు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అయినా, ప్రాజెక్టు భద్రతతో పాటు, నీటి వినియోగానికి సంబంధించిన అత్యంత కీలకమైన ఈ విషయాన్ని విభజన తరువాత రాష్ట్రంలో ఏర్పడిన రెండు ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అదే సమయంలో వేల కోట్ల రూపాయలను ప్రాజెక్టు పనుల కోసం ఖర్చు చేశాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కొద్ది రోజుల క్రితం సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు రాసిన లేఖతో ఈ విషయం చర్చనీయాంశమైంది.

29 ఏళ్ల అధ్యయనం

1977 నుండి 2006వ సంవత్సరం వరకు అంటే 29 ఏళ్ల పాటు గోదావరి నీటి ప్రవాహాన్ని అధ్యయనం చేసి సిడబ్ల్యుసి ఈ నిర్ధారణకు వచ్చింది. పోలవరానికి 52 కిలోమీటర్ల ఎగువన ఉన్న కొయిదా నుండి ఈ పరిశీలన సాగింది. ప్రతి సంవత్సరంలో భారీ మొత్తంలో నీళ్లు ఈ ప్రాంతంలో మాయమవుతున్నట్లు నిర్ధారించింది.

1983 ఆగస్టు 15న కోయిదా వద్ద గోదావరి నదిలో 58,616 క్యూసెక్కుల ప్రవాహం వుంటే అది పోలవరం వద్దకు వచ్చే సరికి 40,176 క్యూసెక్కులకు తగ్గిందని గుర్తించారు. 1986లో కోయిదా వద్ద 1,552 టిఎంసిల నీరు వెళ్లగా, పోలవరం వద్దకు వచ్చే సరికి అది 1,345 టిఎంసిలకు తగ్గిపోయింది. అంటే 207 టిఎంసిల నీరు తేడా వచ్చింది. అదే సమయంలో ఇంకా ఎగువన ఉన్న పేరూర్ గేజ్ నుండి నీటి ప్రవాహంలో ఎటువంటి తగ్గదల కనపడకపోగా వాగులు, వంకల నుండి వచ్చి కలిసే నీటితో పెరగడాన్ని మిగతా 7లో

అనిల్ అంబానీపై ఐదేళ్లు నిషేధం

5

'ఫార్మా'లో మరో ప్రమాదం

- 'సినర్జిన్'లో రియాక్టర్ ఛార్జ్ చేస్తుండగా కెమికల్ లీక్‌తో మంటలు
- నలుగురికి తీవ్ర గాయాలు

5

విజయవాడకు చేరిన స్మార్ట్ మీటర్లు

5



వానపల్లి స్వర్ణ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

గ్రామాభివృద్ధే లక్ష్యం

- త్వరలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు
- వానపల్లి స్వర్ణ గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- కేరళ తరహాలో పంచాయతీలు బలోపేతం
- మైసూరివారిపల్లిలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- అమలాపురం, కడప ప్రతినిధి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో శుక్రవారం నిర్వహించిన స్వర్ణ గ్రామ సభకు ఆయన హాజరై ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని పంచాయతీలను స్వర్ణ పంచాతీయలు గా, సెల్ఫ్ గవర్నింగ్ యూనిట్లుగా తీర్చిదిద్దుతామని, కేరళ తరహాలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మైసూరివారిపల్లి గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వానపల్లి గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తమది పేదలకు మేలు చేసే ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వంలా కాంట్రాక్టర్ల అవసరాల కోసం పనిచేసే సర్కారు కాదని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటికే రూ.998 కోట్లు విడుదల చేశామని, మరో రూ.1100 కోట్లు విడుదల చేయనున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 17,500 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్లు, అదేవిదంగా పది వేల కిలోమీటర్ల మేర సిసి డ్రెయినేజీలు, వీటితో పాటు 2,500 కిలోమీటర్ల మేర బిటి రోడ్లు నిర్మిస్తామన్నారు. వైసిపి హయాంలో గ్రామాలాభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, రోడ్లను, డ్రెయినేజీలను పట్టించుకోలేదని విమర్శించారు. ఐదు లక్షల ఇంకుడు గుంతలు, 1.50 లక్షల పశువుల షెడ్ల నిర్మాణం చేపడతామన్నారు. 87 రకాల పనుల ద్వారా 54 లక్షల కుటుంబాలకు ఉపాధి హామీ చట్టం కింద పనులు కల్పించడం వల్ల గ్రామీణ పేదలకు మేలు జరుగుతోందన్నారు. ఉపాధి హామీ కార్మికులకు కూలి రేట్లు పెంచుతామని ప్రకటించారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, కేంద్రం నుంచి నిధులు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికీ మూడు సెంట్ల ఇళ్ల స్థలం, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వమే ఇంటిని నిర్మించి ఇవ్వనుందని తెలిపారు. త్వరలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు.

మైసూరివారిపల్లి గ్రామసభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 70 శాతం మిగతా 7లో

మైసూరివారిపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

CREDAI HYDERABAD

#CREDAIbility

అంటే అందరూ మెచ్చే హైదరాబాద్‌లో మీకు నచ్చిన ఇల్లు ఎంచుకోవడం.

(మెర్‌సర్స్ క్వాలిటీ ఆఫ్ లివింగ్ సర్వే, 2023)

23-25 Aug, 2024 - నాగోల్, మెట్రో స్టేషన్

లక్కీ డ్రా

అబ్బురపరిచే బహుమతులు

ప్రతి 25వ రిజిస్ట్రేషన్‌కు

లక్కీ డ్రా కూపన్‌తో కారు గెలుచుకోండి!

CREDAI HYDERABAD PROPERTY SHOW

TRANSPARENT. TRUSTWORTHY. TRANSFORMING.

Title Sponsor: VASAVI GROUP You dream. We deliver.

Palladium Sponsors: NAMISHREE, NSL INFRATECH, ACE VENTURES, AASHVI VIJETHA

Platinum Sponsors: JAIN CONSTRUCTIONS, PRANAVA GROUP, SUMADHURA, SANGHI CITY, VANTAGE

Diamond Plus Sponsor: APARNA

Diamond Sponsors: AV CONSTRUCTIONS, SIRI SAMPADA HOMES, Fuerzaa, UDAYA GROUP

Banking Partner: Union Bank of India

Gold Plus Sponsors: DSL VIRTUE MALL, VAISHNAVI

Gold Sponsors: SBI, Vasavi, SAI VARSHITH

Silver Sponsors: SV Constructions, Brihaspathi, Schindler

Topaz Sponsors: Modi Builders, KAPIL PROPERTIES, MODI PROPERTIES, Central Bank of India, Bank of Baroda

Supporting Partners: GHMC, TG RERA

Event Partner: NAMDHARI EVENTS

అతి పెద్ద వన్-స్టాప్ ప్రాపర్టీ షోను సందర్శించండి!

Scan & know more

www.credaihyd.org

Call: 040 - 40151614

మరో ఫార్మా ప్రమాదం బాధాకరం

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

అచ్యుతాపురం ఫార్మా సెజ్‌లో ప్రమాదం జరిగి పలువురు మరణించిన ఘటన మరువక ముందే పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో సినర్జిన్ యాక్టివ్ ఇన్గ్రేడియంట్స్‌లో అర్ధరాత్రి మరో ప్రమాదం జరగడం, నలుగురు తీవ్రంగా గాయపడటం బాధాకరమని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రమాదకరమైన రసాయనాలతో ఉత్పత్తులను తయారు చేసే ఫార్మా కంపెనీల్లోనే ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని, యాజమాన్యాలు, సంబంధిత అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే గాయపడిన వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును ఆదేశించినట్లు పేర్కొన్నారు.

ఆర్‌టిసి హౌస్‌లో టంగుటూరి జయంతి వేడుకలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలను ఆర్‌టిసి హౌస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెఎస్ బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టంగుటూరి ప్రకాశం పంతులు సైమన్ కమిషన్ బహిష్కరణ పిలుపులో భాగంగా మద్రాస్‌లో జరిగిన ఆందోళన కార్యక్రమంలో బ్రిటీష్ పోలీసులకు ఎదురుగా నిలబడి కాల్చమని ఛాతి చూపిన వీరుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఉన్నతాధికారులు జయశంకర్, చంద్రశేఖర్, రవివర్మ, సుధాకర్‌రావు, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలూ శ్రమించానని, తన మూడేళ్ల పదవీ కాలంలో పార్టీలు, తరగతులకు అతీతంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం తన వంతు పాత్ర పోషించానని ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ మూరుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండులోని ఎన్‌టిఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ అంతస్తులోని ఎస్‌సి కమిషన్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్‌సి కమిషన్ ఛైర్మన్‌గా శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు 6 సార్లు పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కరించానన్నారు. 200 హియరింగ్‌లు జరిపిన ఎస్‌సి కమిషన్ ఛైర్మన్‌గా తాను గర్వపడుతున్నానన్నారు. తనకు అన్ని విధాలా సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

'జోగి' పిటిషన్‌పై తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

నారా చంద్రబాబు నాయుడు విపక్షనేతగా ఉన్నప్పుడు ఆయన ఇంటి వద్ద గొడవ జరిగిందనే కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ వైసిపి నేత, మాజీ మంత్రి జోగి రమేష్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. జోగి పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ ఆర్ కృపాసాగర్ ఎదుట వాదనలు పూర్తయ్యాయి. సెప్టెంబరు 3న తీర్పు వెలువరిస్తానని చెప్పారు. పోలీసుల దర్యాప్తునకు జోగి సహకరించడం లేదని చెప్పడం సరికాదని సీనియర్ అడ్వకేట్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. పోలీసులు కోరింది చెబితే జవాబు చెప్పినట్టా? అని ప్రశ్నించారు. పోలీసుల ప్రశ్నలకు జోగికి బదులు మీరు (పొన్నవోలు) జవాబు చెప్పారట కదా? అని న్యాయమూర్తి ప్రశ్నకు ఆయన స్పందిస్తూ అది అవాస్తవమని అన్నారు. పోలీసుల తరపున సీనియర్ అడ్వకేట్లు సిద్దార్థ లూథ్రా, పోసాని వెంకటేశ్వర్లు వాదిస్తూ, నిందితుడైన జోగిని విచారణ చేసేప్పుడు ఆయన న్యాయవాది దూరంగా ఉండాలని, నిందితుడి పక్కనే కూర్చోడానికి వీల్లేదని అన్నారు.

వైసిపి మహిళా విభాగం అధ్యక్షులుగా వరుదు కల్యాణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపిలో అనుబంధ సంఘాలకు అధ్యక్షులను నియమించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ మేరకు 15 అనుబంధ సంఘాలకు అధ్యక్షులను నియమిస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. వైసిపి మహిళా విభాగానికి అధ్యక్షులుగా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణిని, రైతు విభాగానికి ఎంవిఎస్ నాగిరెడ్డిని, ఎస్‌టి సెల్‌కు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును, మైనార్టీ సెల్‌కు ఖాదర్‌బాషా, పంచాయతీరాజ్‌కు వెన్నపూస రవీంద్రారెడ్డి, మున్సిపల్ విభాగానికి రేపాల శ్రీనివాస్, రాష్ట్ర వలంటీర్ విభాగానికి నాగార్జున యాదవ్‌ను, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్‌కు గౌతంరెడ్డిని, లీగల్ సెల్‌కు మనోహర్‌రెడ్డి, సాంస్కృతిక విభాగానికి వంగపండు ఉష, ఐటి విభాగానికి పోసమరెడ్డి సునీల్, వికలాంగుల విభాగానికి బండెల కిరణ్‌రాజు, రాష్ట్ర గ్రీవెన్స్ విభాగానికి నారాయణమూర్తిని, వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిని, అంగన్‌వాడీ విభాగానికి చిన్నమ్మను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారు.

పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్

- భద్రతా చర్యలు చేపట్టండి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు
- యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

విశాఖ నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సిహెచ్.నర్సింగరావు తదితరులు

ప్రజాశక్తి -యంత్రాంగం

ప్రయివేట్ పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ జరిపి భద్రతా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా ప్రమాదంపై విచారణ జరిపి కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసనలు తెలిపారు. విశాఖ జిల్లా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జరిగిన నిరసనలో సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం జరిగిన తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని ఆయన తప్పుబట్టారు. నష్టపరిహారం ఎంతోకొంత ప్రకటిస్తే సరిపోతుందని అనుకోవడం సరైనది కాదన్నారు. ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ఘటన జరిగి రెండు రోజులవుతున్నా యాజమాన్యాన్ని అరెస్టు చేయకుండా ఎందుకు రక్షిస్తున్నారని ప్రశ్నించారు. 18 మంది కార్మికుల నిండు ప్రాణాలు బలికావడానికి, మరో 45 మంది తీవ్రంగా గాయాలపాలవడానికి కారణమైన యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో కార్మికులకు భద్రత, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం కృష్ణ బజార్ సెంటర్‌లోనూ, అనకాపల్లి పట్టణంలోనూ నిరసన తెలిపారు. అచ్యుతాపురం జంక్షన్‌లో రాస్తారోకో చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విజయనగరం జిల్లా పరిశ్రమల ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వద్ద, నెల్లిమర్లలోని ఎపి బేవరేజ్ కార్యాలయం వద్ద, పూసపాటిరేగ మండలంలోని మైలాన్ పరిశ్రమ వద్ద, శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం పైడిభీమవరం వద్ద, గుంటూరులోని రిజిస్టర్ ఆఫీస్ ఏరియాలో, తిరుపతి నగరంలోని టిటిడి ఎడి బిల్డింగ్ ఎదుట, సూళ్లూరు పేటలో, నాయుడుపేటలో కార్మికులు ధర్నా చేశారు.

2 వారాల్లో సమగ్ర నివేదిక

- సిఎస్, డిజిపికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు
- నిర్లక్ష్యం కారణంగా బాధితుల హక్కుల ఉల్లంఘన
- అచ్యుతాపురం ఘటనను సుమోటోగా స్వీకరించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అచ్యుతాపురం ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) స్పందించింది. ఈ మేరకు శుక్రవారం ఈ ఘటనను సుమోటోగా స్వీకరించింది. రెండు వారాల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్), డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)కు ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులిచ్చింది. వివరణాత్మక నివేదికలో భద్రతా నిబంధనలలో ఏదైనా నిర్లక్ష్యం ఉంటే స్పష్టంగా తెలియజేయాలని స్పష్టం చేసింది.

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) వద్ద ఒక ప్రైవేట్ పారిశ్రామిక యూనిట్‌లో 2024 ఆగస్టు 21న జరిగిన రియాక్టర్ పేలుడులో కనీసం 17 మంది కార్మికులు మరణించారని, మరో 50 మంది గాయపడ్డారని మీడియాలో వచ్చిన వార్తలను ఎన్‌హెచ్‌ఆర్‌సి సుమోటోగా స్వీకరించిందని నోటీసుల్లో పేర్కొంది. ఈ పేలుడు వెనుక కారణాలు ఇప్పటికీ స్పష్టంగా లేవని, పేలుడు తరువాత శిథిలాల్లో ఎవరైనా ప్రాణాలతో బయటపడ్డారా? అని స్టేట్ డిజాస్టర్స్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు వెతుకుతున్నట్లు సమాచారం వచ్చిందని తెలిపింది. మృతదేహాలు చిక్కుకుపోయి ఉంటాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారని పేర్కొంది. పేలుడు జరిగిన సమయంలో ఎంత మంది కార్మికులు విధుల్లో ఉన్నారనే దానిపై స్పష్టత లేదని తెలిపింది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా బాధితుల జీవించే హక్కు ఉల్లంఘించినట్లు మీడియా నివేదికల్లోని అంశాలు సూచిస్తున్నాయని కమిషన్ అభిప్రాయపడుతోందని నోటీసుల్లో పేర్కొంది. దీని ప్రకారం, పారిశ్రామిక యూనిట్ యజమాని అన్ని భద్రతా నిబంధనలు, చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటిస్తున్నారా? సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తున్నారో? లేదో? తనిఖీ చేయడానికి సమగ్ర దర్యాప్తును ఆదేశిస్తూ సిఎస్, డిజిపికి నోటీసులు జారీ చేస్తున్నామని పేర్కొంది. రెండు వారాల్లో వివరణాత్మక సమగ్ర నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. నివేదికలో ఎఫ్ఐఆర్ పరిస్థితి, గాయపడిన వారి ఆరోగ్యం, వైద్య చికిత్స, నష్ట పరిహారం పంపిణీ, గాయపడిన వారితోపాటు చనిపోయిన కార్మికుల కుటుంబాలకు అందించిన ఏదైనా ఇతర ఉపశమనం, పునరావాసంపై అప్‌డేట్ చేయబడిన సమాచారం చేర్చాలని సూచించింది. దుర్ఘటనకు బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్యల గురించి కూడా నివేదికలో పొందుపరచాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసుల్లో పేర్కొంది.

పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఆవాజ్ ఆధ్వర్యంలో ముస్లిముల మానవహారం

వైద్యురాలిపై హత్యాచారానికి వ్యతిరేకంగా నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్యను నిరసిస్తూ శుక్రవారం పలు జిల్లాల్లో ఆందోళనలు జరిగాయి. ఎస్‌ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీలు, మానవహారాలు చేపట్టారు. న్యాయవాదు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారికి ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని, వైద్యులకు, మహిళలకు రక్షణ కల్పించాలని నినదించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట కళామందిర్ సెంటర్‌లో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మానవహారంతో నిరసన తెలిపారు. ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టి మాట్లాడుతూ వైద్యురాలి ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ర్యాలీ, అబీద్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. విజయనగరం జిల్లా బొబ్బిలి, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో ర్యాలీ నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న హత్యాచారాలను ఖండిస్తూ ప్రకాశం జిల్లా బాపట్లలో, పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కృష్ణా జిల్లా బంటుమిల్లి, ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ వన్‌టౌన్‌లో నిరసన ప్రదర్శనలు చేశారు.

అపోహలకు గురిచేయొద్దు

- యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- నైపుణ్య గణన సర్వేపై మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

త్వరలో చేపట్టబోయే నైపుణ్య గణన సర్వేలో యువత, ప్రజలను అపోహలకు గురిచేసే అనవసరమైన ప్రశ్నలు అడగొద్దని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సర్వే అంతిమ లక్ష్యం యువతకు ఉద్యోగాలు కల్పించడమేనని, ఆ దిశగా జరగాలని చెప్పారు. నైపుణ్య గణన సర్వే నిర్వహణపై ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సర్వే మొక్కుబడిగా కాకుండా అర్థవంతంగా చేపట్టాలని అన్నారు. యువతకు చెందిన విద్య, ఎంప్లాయిమెంటు, స్కిల్ ప్రొఫైల్స్‌ను క్రోడీకరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెస్యూమ్ తయారుచేసి కంపెనీలకు నేరుగా యాక్సెస్ ఇస్తామని తెలిపారు. తద్వారా ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న యువతను నేరుగా ఎంపిక చేసుకునే విధానం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలోని పరిశ్రమల పెద్దలు, జాబ్‌పోర్టల్స్ నిర్వాహకులతో మాట్లాడి మెరుగైన నైపుణ్య గణనకు సలహాలు తీసుకోవాలని చెప్పారు. ఈ గణన తరువాత యువతలో స్కిల్ డెవలప్‌మెంటుకు చర్యలు చేపడతామన్నారు. పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధమైన తర్వాత మంగళగిరిలో పైలెట్ ప్రాజెక్టు చేపట్టాలని ఆదేశించారు. న్యాయపరమైన చిక్కులు తొలగించి విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఉన్నత విద్య, ఐటిశాఖ ముఖ్యకార్యదర్శి సౌరబ్‌గౌర్, ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ రామ్మోహన్‌రావు, స్కిల్ డెవలప్‌మెంట్ ఎమ్‌డి జి గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికే పుస్తకాలు

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు సిద్ధంగా ఉంచాలని పాఠశాల విద్యాశాఖ అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పాఠశాల విద్యపై తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ ప్రశ్నాపత్రాలు ఏ స్థాయిలో లీకైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్దుబాటు ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని చెప్పారు. సెప్టెంబరు 5న గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు.

నవంబరులో మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో సైన్స్‌ఫేర్, స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించాలని తెలిపారు. ఆయాలు, వాచ్‌మెన్లకు పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనకాపల్లి అనాథ శరణాలయంలో కలుషితాహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తులు నడిపే ఆశ్రమాలు, పాఠశాలలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకూ ప్రగతి శోభ

- స్వర్ణ గ్రామ పంచాయతీల పేరుతో అభివృద్ధి
- 4 అంశాలతో గ్రామీణాభివృద్ధికి కార్యాచరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పల్లె పల్లెకూ ప్రగతి శోభను తీసుకొచ్చే దిశగా టిడిపి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 'స్వర్ణ' గ్రామ పంచాయతీల పేరుతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు 13,326 గ్రామ సభలను నిర్వహించింది. ఇందుకోసం రానున్న ఐదేళ్లలో గ్రామాల్లో ఏమేం అభివృద్ధి పనులు కావాలో తెలుసుకుని తీర్మానం చేసేలా గ్రామ సభలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు అనుగుణంగా ఆయా సభల్లో పలు తీర్మానాలు చేశారు. గ్రామ సభలను ప్రతి మూడు నెలలకోసారి ఇటువంటి గ్రామ సభలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీలు బలోపేతానికి గ్రామస్తుల్లో చైతన్యం అవసరమని, ఈ సభల ద్వారా ప్రజల నుంచి వచ్చే వినతులను కూడా పరిగణనలోకి తీసుకుని పంచాయతీల తీర్మానంలో కలపాలని ప్రభుత్వం భావిస్తోంది. స్వర్ణ గ్రామ పంచాయతీ పేరుతో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధం చేసిన కార్యాచరణ ప్రణాళికలో ప్రాథమికంగా పలు అంశాలను గుర్తించారు. మొదటి ప్రాధాన్యతగా ప్రతి ఇంటికీ విద్యుత్తు కనెక్షన్లు, మంచినీటి కుళాయి కనెక్షన్లు, మరుగుదొడ్డి సదుపాయం, వంట గ్యాస్ కనెక్షన్లు కల్పించడం కాగా, రెండో అంశంగా మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, వీధి దీపాలు, సిమెంట్ రహదారులు, ఘన వ్యర్థాల నిర్వహణ, మూడో అంశంగా గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, గ్రామాల నుంచి మండల కేంద్రాలకు లింక్ రోడ్లు వేయడం, నాలుగో అంశంగా వర్షపు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతల ఏర్పాటు, పంటకుంటల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి సదుపాయాల కల్పన, పశువుల పెంపకం, షెడ్ల నిర్మాణానికి సహకారం వంటి అంశాలకు సంబంధించి గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు చేయాలని ప్రభుత్వం పంచాయతీరాజ్‌శాఖకు, కలెక్టర్లకు సూచించింది. గ్రామ పంచాయతీల నుంచి వచ్చే తీర్మానాలు, వాటి అమలుకు సంబంధించి డిఎల్‌డిఒ, ఎంపిడిఒలు పర్యవేక్షించాలని, గ్రామ సభల్లో చర్చకు రాని అంశాలకు సంబంధించిన సూచనలు, సలహాలు ఇతరత్రా ప్రజలు వినతులు ఇవ్వదలిస్తే ఆయా మండల ఎంపిడిఒలకు కూడా ఇచ్చే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. గ్రామ సభలు నిర్వహించే సమయంలో గ్రామ సచివాలయ కార్యదర్శులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలంటూ గ్రామ, వార్డు సచివాలయాలశాఖ డైరెక్టరు శివప్రసాద్, అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలోని వారంతా కూర్చొని గ్రామాభివృద్ధిపై నిర్ణయాలు తీసుకోవడం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో, పారదర్శకంగా నిధులు వినియోగించుకోవడం అనే లక్ష్యంతో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

గృహ నిర్మాణ శాఖలో 2.0

- ఒక్కో యూనిట్ విలువ రూ.4.30 లక్షలకు పెంపు
- రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబరు నుంచి ఇంటింటి సర్వే !

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పేదవానికి ఇళ్లు నిర్మించాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా గృహ నిర్మాణశాఖ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై 2.0) కింద గృహాలు నిర్మించేందుకు కసరత్తు ప్రారంభించింది. ఆ పథకంలో అర్బన్, పిఎంఎవై గ్రామీణ్ కింద గ్రామాల్లో ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకాన్ని 60:40 నిష్పత్తిలో పూర్తి చేసేందుకు ప్రణాళిక డిజైన్ చేసింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లు లేని పేదలు సుమారు 10 నుంచి 12 లక్షల వరకు ఉండొచ్చని ప్రాథమిక అంచనా వేస్తోంది. అర్హులైన పేదలను గుర్తించేందుకు అక్టోబరు నుంచి ఇంటింటి సర్వే చేపట్టాలని భావిస్తోంది. అందుకు తగ్గట్టుగా అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేసే పనిలో రాష్ట్ర గృహ నిర్మాణశాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేసే పనిలో పడ్డారు. గతంలో ఇళ్లు మంజూరైన వారు, ప్రభుత్వ పరంగా లబ్ధి పొందినవారు, దారిద్ర్య రేఖకు ఎగువున ఉన్న వారు గృహ నిర్మాణశాఖ నూతనంగా తేనున్న 2.0 పథకానికి అనర్హులు.

పిఎంఎవై 2.0 కింద అర్బన్‌లో ఒక్కో యూనిట్ రూ.4.30 లక్షలు

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 యూనిట్ కింద నిర్మించనున్న గృహాల నిర్మాణ విలువను ఇప్పుడు అమల్లో ఉన్న రూ.1.80 లక్షలు కాకుండా అర్బన్‌లో యూనిట్ కాస్ట్‌ను రూ.4.30 లక్షలకు పెంచారు. అర్బన్‌లో నిర్మించే ఇళ్లలో కేంద్ర ప్రభుత్వ వాటా కింద రూ.2.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.1.80 లక్షలు చెల్లించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించే ఇళ్లను పిఎంఎవై గ్రామీణ్ కింద ఒక్కో యూనిట్ విలువ రూ.2.10 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది.

ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.1.08 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.72 వేలతో పాటు ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్/ఎస్‌బిఎమ్ కన్వర్జెన్స్ కింద మరో రూ.30 వేలు ఇవ్వనున్నారు.

హడ్కో రుణాలతో ఎంఐజిలో ఇంటి నిర్మాణాలు

ఇంటింటి సర్వే పూర్తికాగానే ఆయా లబ్ధిదారులకు తక్కువ ధరకే ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిడిల్ ఇన్‌కమ్ గ్రూప్ (ఎంఐజి), లోయిస్ట్ ఇన్‌కమ్ గ్రూప్(ఎల్‌ఐజి) వర్గాలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలాలు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆయా స్థలాల్లో ఇంటి నిర్మాణాలు లబ్ధిదారులకు భారంగా మారకుండా ఉండేందుకు వీలుగా ప్రభుత్వం హడ్కో ద్వారా రుణాలు ఇప్పించనుంది. ఎంఐజిలో నిర్మించనున్న ఇళ్లు హౌసింగ్ బోర్డు తరహాలో నిర్మించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

'ఉక్కు'పై కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

పోరాటాలతో ఏర్పాటైన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1289వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరంలో ఎఐటియుసి కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నాశనం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, దానిలో భాగంగానే సొంత గనులు కేటాయించడంలేదని తెలిపారు. రా మెటీరియల్‌ను తగినంతగా సరఫరా చేయకపోవడం వల్ల ఉక్కు ఉత్పత్తికి తీవ్ర నష్టం కలుగుతోందన్నారు. ఇప్పటికైనా తన తీరును మార్చుకుని కర్మాగారాన్ని పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని, ఆర్థిక వనరులు సమకూర్చాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు మసేన్‌రావు, జె రామకృష్ణ, కె రాజబాబు, తాండ్ర కనకరాజు, బిఎంఎల్ నాయుడు, వరప్రసాద్, చీకటి శ్రీనివాసరావు, వి కృష్ణంనాయుడు పాల్గొన్నారు.

అసత్యాలకు కేరాఫ్ అడ్రస్ జగన్

- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అబద్ధాలు, అసత్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా మాజీ సిఎం వైఎస్ జగన్ మారారని వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు విమర్శించారు. అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అన్ని విధాలా అండగా నిలబడిందని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ మాత్రం నిస్సిగ్గుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు అందుతున్న పరిహారంపై కూడా దిగజారి రాజకీయాలు చేస్తున్న జగన్‌ను ప్రజలు క్షమించరని అన్నారు. ప్రమాదంలో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించి అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ధర్నా చేస్తానని జగన్ ప్రకటించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్ ప్రమాదంలో జగన్ ప్రకటించిన పరిహారం పూర్తిస్థాయిలో అందలేదని విమర్శించారు.

మెడికల్ కాలేజీల్లో 488 అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వున్న 488 అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఖాళీలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను శుక్రవారం ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ విడుదల చేశారు. డైరెక్ట్, లేటరల్ ఎంట్రీ ద్వారా శాశ్వత ప్రాతిపాదికన బ్రాడ్, సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు. అనస్తీషియా విభాగంలో 33 ఖాళీలు, డెర్మటాలజీలో 4, ఎమెర్జెన్సీ మెడిసిన్‌లో 15, ఇఎన్‌టిలో 8, జనరల్ మెడిసిన్‌లో 34, జనరల్ సర్జరీలో 25, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్‌లో 9, న్యూక్లియర్ మెడిసిన్‌లో 6, ఒబిజిలో 23, ఆర్థోపెడిక్స్‌లో 19, పిడియాట్రిక్స్‌లో 11, సైకియాట్రిలో 3, రేడియోలజీలో 32, రేడియో థెరపీలో 2, టిబి అండ్ సిడి (పల్మనాలజీ)లో రెండు, ట్రాన్స్‌ఫ్యూషన్ మెడిసిన్‌లో 5, ఫోరెన్సిక్ మెడిసిన్స్‌లో 10, మైక్రో బయోలజీలో 35, పథాలజీలో 18, ఫార్మకాలజీలో 24, ఎస్‌పిఎమ్‌లో 11, సిటి సర్జరీలో 11, కార్డియాలజీలో 17, ఎండోక్రైనాలజీలో 4, మెడికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీలో 6, మెడికల్ అంకాలజీలో 16, నియోనాటలజీలో 5, నెఫ్రాలజీలో 18, న్యూరో సర్జరీలో 14, న్యూరోలజీలో 12, పీడియాట్రిక్ సర్జరీలో ఆరు, ప్లాస్టిక్ సర్జరీలో 5, సర్జికల్ అంకాలజీలో 10, యురాలజీలో 12, ఆప్తామాలజీలో 14, రేడియోషన్ అంకాలజీలో 8, వాస్క్యులర్ సర్జరీలో 1 చొప్పున ఖాళీలు వున్నట్లు పేర్కొంది. ఆసక్తి వున్నవారు 2024 ఆగస్టు 23 నుంచి సెప్టెంబరు 9వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రకటించారు.

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో టిడిపి, వైసిపి నాయకుల వాగ్వాదం

దేవరపల్లిలో రసాభాసగా గ్రామసభ

ప్రజాశక్తి - యంత్రాంగం

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దేవరపల్లి పంచాయతీ గ్రామసభ రసాభాసగా మారింది. సర్పంచ్ కమిడి వీరకుమారికి బదులుగా షాడో వ్యక్తి సర్పంచ్‌గా వ్యవహరించడాన్ని టిడిపి నాయకులు ప్రశ్నించారు. గ్రామసభకు వైసిపి వార్డు సభ్యులు మాత్రమే హాజరవ్వడంపై టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన వారికి ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది.

ఉపాధి హామీ పనుల బకాయిలు, పని దినాలు పెంపుపై అధికారులకు ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ వినతిపత్రం అందజేశారు. గ్రామ రహదారులు, పారిశుధ్యం, వీధిదీపాలు మొదలగు సమస్యలపై కృష్ణా జిల్లా పెడన, మోపిదేవిలో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామ సభలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ పాల్గొన్నారు. అనిత మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

'పిన్నెల్లి'కి బెయిల్ మంజూరు

- నేడు విడుదల

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాచెర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఎపి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. శుక్రవారం సాయంత్రం విడుదల కావాల్సి ఉండగా బెయిల్ పేపర్లు ఆలస్యం కావడంతో శనివారం విడుదల కానున్నారు. విషయం తెలుసుకున్న పిన్నెల్లి అనుచరులు పెద్దఎత్తున జైలు వద్దకు తరలివచ్చారు. బుజబుజనెల్లూరు, పొదలకూరు రోడ్డు, జైలు వద్ద భారీగా పోలీసులు మోహరించడంతో ఉద్రిక్తత నెలకొంది. సాయంత్రం 5.30 గంటల వరకు జైలు అధికారులకు బెయిల్ పత్రాలు అందకపోవడంతో పిన్నెల్లిని విడుదల చేయలేదు. మరో కేసులో ఆయనను అరెస్టు చేయడానికి గుంటూరు పోలీసులు నెల్లూరు వచ్చారనే ప్రచారం సాగుతోంది.

ఏలూరులో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్

ప్రజాశక్తి - ఏలూరుసిటీ

ఏలూరు రైల్వేస్టేషన్‌లో ఈ నెల 25 నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆగనుంది. ఈ మేరకు భారత రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20708) 25వ తేదీ మధ్యాహ్నం 2:35 నిమిషాలకు విశాఖపట్నంలో బయలుదేరి సాయింత్రం 5:54 నిమిషాలకు ఏలూరు రైల్వేస్టేషన్‌కు చేరుకోనుంది. 5:55 గంటలకు రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరి రాత్రి 11.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. 26 ఉదయం 5:05 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి 9:49 గంటలకు ఏలూరు చేరుకోనుంది. 9:50 గంటలకు స్టేషన్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

బాలికపై అత్యాచారం

- గర్భం దాల్చిన మైనర్!
- ఆలస్యంగా వెలుగులోకి

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తిలో బాలికపై నలుగురు కామాంధులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను గర్భవతి చేసి నిందితులు పరారయ్యారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు... శ్రీకాళహస్తి బహదూర్ పేటకు చెందిన మైనర్ బాలిక చిన్నతనంలోనే తన తల్లిదండ్రులను కోల్పోవడంతో అమ్మమ్మ ఇంట్లో ఉంటూ చదువుకుంటోంది. నలుగురు యువకులు బాలికకు మాయమాటలు చెప్పి లోబరుచుకున్నారు. అత్యాచార విషయం ఇటీవల వెలుగులోకి రావడంతో యువకులను మందలించి గ్రామ పెద్దలు రాజీ చేశారు. అయితే, బాలిక గర్భవతి అయిందన్న సంగతి తెలుసుకున్న అమ్మమ్మ గురువారం రాత్రి శ్రీకాళహస్తి టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులు మధు, సునీల్, చంద్రతో పాటు తిరుపతికి చెందిన మరో యువకుడిపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం శుక్రవారం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి బాలికను తీసుకెళ్లారు. అక్కడి నుంచి తిరుపతి రుయాకు తరలించారు.

బొబ్బిలి చరిత్రపై సినిమా

- రచయిత సాయిమాధవ్

ప్రజాశక్తి-బొబ్బిలి (విజయనగరం జిల్లా)

బొబ్బిలి చరిత్రపై సినిమా చిత్రీకరణ చేసేందుకు కథ సిద్ధం చేస్తున్నట్లు ప్రముఖ సినీ రచయిత బుర్రా సాయిమాధవ్ తెలిపారు. బొబ్బిలి చరిత్రను తెలుసుకునేందుకు శుక్రవారం బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయనను ఆయన కలిశారు. సాయిమాధవ్ మాట్లాడుతూ.. అత్యాధునిక టెక్నాలజీతో బొబ్బిలి చరిత్రపై సినిమా తీసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బొబ్బిలి చరిత్ర గురించి తనకు సమాచారం కావాలని బేబినాయనను కలిశానని తెలిపారు. బొబ్బిలి చరిత్రపై పూర్తి సమాచారం ఇచ్చి సహకరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు.

సామ్‌సంగ్ నుంచి పది ఎఐ శ్రేణి వాషింగ్ మెషీన్‌లు

గూర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఎఐ ఆధారిత 10 రకాల వాషింగ్ మెషీన్‌లను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ నెలాఖరులో విడుదల చేయబోతున్న దాని రాబోయే ఫ్రంట్-లోడ్ ఎఐ పవర్డ్ వాషింగ్ మెషీన్ కోసం ఇటీవల టీజర్‌ను విడుదల చేసినట్లు పేర్కొంది. అద్భుతమైన మేడ్ ఇన్ ఇండియా శ్రేణి దేశీయ లాండ్రీ మార్కెట్‌లో గేమ్ ఛేంజర్‌గా ఉంటుందని భావిస్తున్నామని ఆ సంస్థ పేర్కొంది.

ప్రభుత్వ స్పందన సరిగాలేదు

- 'ఎసెన్షియా' బాధితులకు పూర్తి పరిహారం అందించకుంటే ధర్నా
- మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- అనకాపల్లి ఆస్పత్రిలో ఫార్మా ప్రమాద బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

'ప్రజలకు మంచి చేయాలని ఈ ప్రభుత్వంలో లేదు. బాధిత కుటుంబాలకు పరిహారం సకాలంలో ఇవ్వాలి. ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలి. పరిశ్రమల భద్రతపై ప్రొటోకాల్ అమలు చేయాలి. లోతైన విచారణ చేసి తప్పు ఎందుకు జరిగిందో తెలుసుకోవాలి' అని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అచ్యుతాపురంలోని ఎసెన్షియా ఫార్మా ప్రమాద ఘటనపై ప్రభుత్వం స్పందించిన తీరు సరిగాలేదన్నారు. అనకాపల్లి పట్టణంలోని ఉషా ప్రైమ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను శుక్రవారం ఆయన పరామర్శించారు. ప్రమాద కారణాలను, ఆరోగ్య పరిస్థితిని రోగులను, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాదంలోని మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు న్యాయం జరగకపోతే అనకాపల్లిలో ధర్నా చేస్తామని, ఆ ధర్నాలో తానూ పాల్గొంటానని తెలిపారు. ఎల్‌జి పాలిమర్స్ ఘటనపై వైసిపి ప్రభుత్వం స్పందించినట్లు ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాదంపై ఈ ప్రభుత్వం సరిగా స్పందించలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున 24 గంటల్లోనే నాడు ఆర్థిక సహాయం అందించామని, ఆస్పత్రుల్లో చేరిన బాధితులకు మెరుగైన వైద్య సేవలందించామని తెలిపారు. ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం అనంతరం పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ చైర్మన్‌గా ఆనాడు కమిటీ వేసినట్లు గుర్తు చేశారు. పరిశ్రమల భద్రత కోసం తీసుకొచ్చిన ప్రొటోకాల్‌ను అమలు చేయకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. నీరబ్‌కుమార్ ప్రసాద్ సిఫార్సుల ప్రకారమే పరిశ్రమల భద్రత అమలుపై ప్రత్యేక జిఒ తీసుకొచ్చామన్నారు. ఆ జిఒ అమలును పర్యవేక్షిస్తే ఈ ప్రమాదాలు జరిగేవికావని తెలిపారు. ప్రమాద సమయాల్లో ప్రజలు, బాధితుల పట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించాలని సూచించారు. సూపర్ -6 హామీల అమలుపై ప్రభుత్వం శ్రద్ధ చూపకుండా కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదన్నారు. పెట్టుబడిసాయం, పంటల బీమా చెల్లించలేదని తెలిపారు. ప్రభుత్వంలో అవినీతి పెరుగుతోందని విమర్శించారు. జగన్ వెంట అరకు ఎంపి డాక్టర్ తనూజారాణి, ఎమ్మెల్సీలు బొత్స సత్యనారాయణ, వరుదు కల్యాణి, మాజీ మంత్రులు బూడి ముత్యాలనాయుడు, అమర్‌నాథ్, పేర్ని నాని, జివిఎంసి మేయర్ హరి వెంకటకుమారి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, మాజీ ఎంపి డాక్టర్ సత్యవతి, మాజీ ఎమ్మెల్యేలు ఉమాశంకర్ గణేష్, కరణం ధర్మశ్రీ, జోగులు తదితరులు ఉన్నారు.

అనకాపల్లిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రున్ని పరామర్శిస్తున్న జగన్

సముద్ర తీరంలో నిర్మాణాల కూల్చివేతపై నివేదిక ఇవ్వండి

- హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

విశాఖపట్నం, భీమునిపట్నం బీచ్ సముద్ర తీర సమీపంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్ జెడ్) రూల్స్‌కు వ్యతిరేకంగా ఉన్న నిర్మాణాల కూల్చివేతపై వివరణ ఇవ్వాలని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) అధికారులను హైకోర్టు ఆదేశించింది. సిఆర్‌జెడ్ రూల్స్‌కు వ్యతిరేక నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వేసిన పిల్‌ను శుక్రవారం చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. తదుపరి విచారణను సెప్టెంబరు 11కు వాయిదా వేసింది.

మాచర్ల మున్సిపాల్టీ టిడిపి వశం

- వైసిపిని వీడి టిడిపిలోకి ఫిరాయించిన మెజార్టీ కౌన్సిలర్లు

ప్రజాశక్తి - మాచర్ల (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాల్టీ టిడిపి వశమైంది. మాచర్ల పట్టణంలోని 31 వార్డులకుగాను గత పురపాలక సంఘ ఎన్నికల్లో అన్ని వార్డులనూ అప్పటి వైసిపి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నేతృత్వంలో కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపిలోకి వైసిపి కౌన్సిలర్లు ఒక్కొక్కరుగా 17 మంది చేరారు. మెజార్టీ సభ్యుల ఫిరాయింపుతో టిడిపికి ఆధిక్యత లభించింది. ఈ నేపథ్యంలో చైర్మన్ రాజీనామా చేశారు. నూతన చైర్మన్ ఎన్నిక కోసం శుక్రవారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఇప్పటి వరకూ వైస్ చైర్మన్‌గా ఉన్న 17వ వార్డు కౌన్సిలర్ పోలూరి నరసింహారావును ఇన్‌ఛార్జి చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో జరిగే అభివృద్ధి కోసం ఈ పాలకవర్గంలో ఈ మార్పులు జరుగుతున్నాయేనే గాని రాజకీయాలకు సంబంధం లేదన్నారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జి చైర్మన్‌గా పని చేసిన మాచర్ల చిన ఏసోబు గతంలో వారు అనుకున్న నిబంధనల ప్రకారం సమయం ముగియడంతో రాజీనామా చేశారని, ఖాళీ అయిన మరో వైస్ చైర్మన్ పదవిని భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం అనుమతి కోరుతూ సమావేశం తీర్మానించిందని చెప్పారు.

ఇన్‌ఛార్జి చైర్మన్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

తుప్పు పట్టకుండా ఉక్కుకు లోహపు పూత

- మార్కెట్‌లోకి ఎఎం, ఎన్ఎస్ ఆప్టిగల్

హైదరాబాద్ : ప్రముఖ ఉక్కు తయారీదారులైన ఆర్సెలార్ మిట్టల్ (ఎఎం), నిప్పన్ స్టీల్ (ఎఎస్) సంస్థలు సంయుక్తగా కలర్ కోటెడ్ స్టీల్ బ్రాండ్ 'ఆప్టిగల్'ను ఆవిష్కరించాయి. జింక్, అల్యూమినియం, మెగ్నీషియం లోహ పూతతో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నాయి. ఈ హై-ఎండ్ వాల్యూ యాడెడ్ స్టీల్ 'ఆప్టిగల్' - ఆర్సెలర్ మిట్టల్ యూరోప్ పేటెంట్ బ్రాండ్ అని తెలిపాయి. దేశంలో తొలిసారి ఎఎం, ఎన్ఎస్ ఇండియా ద్వారా పంపిణీ చేయబోతున్నట్లు ఆ సంస్థ సిఇఒ దిలీప్ ఊమెన్ తెలిపారు. మేక్ ఇన్ ఇండియా నినాదానికి అనుగుణంగా దీనిని తీర్చిదిద్దామన్నారు.



జడ్చర్లలో పిడిలైట్ రాఫ్ కొత్త తయారీ కేంద్రం

హైదరాబాద్ : పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీపంలోని జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపింది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఈశాన్య కర్ణాటక మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడనుందని పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ పూరి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియం ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకోనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

గ్రేసియాతో పటిష్టంగా మిరప మొలకలు

- గోద్రెజ్ ఆగ్రోవెట్ వెల్లడి

హైదరాబాద్ : గ్రేసియాతో శుద్ధి చేసిన మిరప మొలకలు పటిష్టంగా, ఆరోగ్యంగా ఉంటాయని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇఒ రాజవేలు ఎన్‌కె తెలిపారు. సరైన సమయంలో, సరైన పరిమాణంలో గ్రేసియాను వినియోగించటం ద్వారా, నర్సరీ యజమానులు పొలాల్లో మెరుగైన నాట్ల కోసం తెగులు లేని నారును పొందవచ్చన్నారు. దేశం మొత్తం సుగంధ ద్రవ్యాల ఎగుమతుల్లో 42శాతంగా ఉన్న మిరప పంటలు రైతుల అభ్యున్నతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. గ్రేసియా తెగుళ్ల, పర్యావరణ ఒత్తిళ్లకు మరింత నిరోధకతను కలిగి ఉన్న ఆరోగ్యకరమైన నారును అందిస్తుందన్నారు.

ఎన్నో పాఠాలు నేర్పిన పర్వతారోహణ

- ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించిన అన్నపూర్ణ

ప్రజాశక్తి-తాడేపల్లి (గుంటూరు జిల్లా)

రష్యాలో ఎత్తైన ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించిన గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన యువతి కె అన్నపూర్ణ గురువారం స్వగ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడారు. పర్వతారోహణ తనకు ఎన్నో పాఠాలు నేర్పిందని తెలిపారు. భర్త మహేష్‌రెడ్డి, కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే తనను ఇంత వరకు నడిపించాయని చెప్పారు. ప్రస్తుతం సౌదీలోని జడ్డా అనే ప్రాంతంలో నివాసముంటూ ఇంటర్నేషనల్ ఎంబిసి పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నట్లు తెలిపారు. రష్యాలో అధిరోహించిన ఎల్బ్రస్ పర్వతం సముద్ర మట్టానికి 5,642 మి (18,510 అడుగులు) ఎత్తులో ఉందన్నారు. ఇది ప్రపంచంలోనే ఎత్తైన పర్వతాల్లో 10వదని చెప్పారు. భారతదేశం నుంచి ముఖ్యంగా మన రాష్ట్రం నుంచి తమ బృందంలో నలుగురు ఈ శిఖరాన్ని అధిరోహించినట్లు తెలిపారు. గతంలో హిమాలయాల్లోని కేదార్ పర్వత శ్రేణుల్లో క్లైంబింగ్ చేసినట్లు వివరించారు. తన తదుపరి లక్ష్యం ఆఫ్రికాలో ఉన్న కిలిమంజారో అధిరోహణ అని ప్రకటించారు. ప్రపంచంలో ఉన్న ఏడు మంచు పర్వతాలు అధిరోహించాలన్నదే తన ధ్యేయమని అన్నపూర్ణ తెలిపారు.

పర్వతారోహకురాలు అన్నపూర్ణ

హ్యుందాయ్ నుంచి అల్కజార్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్

న్యూఢిల్లీ : హ్యుందాయ్ మోటార్ ఇండియా అల్కజార్‌లో సరికొత్త ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను సెప్టెంబర్ 9న విడుదల చేయనున్నట్లు తెలిపింది. 1.5 టర్బో జిడిఐ పెట్రోల్, 1.5 యూ2 సిఆర్‌డిఐ డీజిల్ ఇంజిన్ వేరియంట్లలో అల్కజార్ ఫేస్‌లిఫ్ట్ లభించనుందని తెలిపింది. ఈ ఇంజిన్ గరిష్టంగా 158 బిహెచ్పీ విద్యుత్, 253 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుందని పేర్కొంది. ఈ వాహనానికి ముందస్తు బుకింగ్‌లను స్వీకరిస్తున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. రూ.25,000 చెల్లించి కొనుగోలుదార్లు కొత్త అల్కజార్‌ను బుక్ చేసుకోవచ్చని పేర్కొంది.

ఐసిఐసిఐ బ్యాంక్‌తో టాటా పవర్ సోలార్ జట్టు

న్యూఢిల్లీ : టాటా పవర్ సోలార్ సిస్టమ్స్ లిమిటెడ్ (టిపిఎస్ఎస్ఎల్) నివాస, కార్పొరేట్ వినియోగదారులకు సోలార్ ప్యానెల్స్, యూనిట్ల కొనుగోలు కోసం రుణాలు అందించడానికి ఐసిఐసిఐ బ్యాంకుతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. వినియోగదారులు 5 ఏళ్ల వరకు పూచీకత్తు లేకుండా రూ.90 లక్షల వరకు రుణాలను పొందవచ్చని ఆ సంస్థ తెలిపింది. అంతకంటే అధిక రుణాల కోసం పూచీకత్తుతో 20 ఏళ్ల వరకు కాలపరిమితిని ఎంచుకోవచ్చని పేర్కొంది.

[illegible]

1.	[illegible]	[illegible]
2.	[illegible]	28 04 2010
3.	[illegible]	[illegible]
4.	[illegible]	U17120AP2010PTC68180
5.	[illegible]	[illegible]
6.	[illegible]	10 08 2024
7.	[illegible]	21-08-2024
8.	[illegible]	[illegible]
9.	[illegible]	[illegible]
10.	[illegible]	08-09-2024
11.	[illegible]	18-09-2024
12.	[illegible]	28-09-2024
13.	[illegible]	08 10 2024
14.	[illegible]	20-08-2024
15.	[illegible]	[illegible]
16.	[illegible]	23-12-2024
17.	[illegible]	[illegible]
18.	[illegible]	22-11-2024
19.	[illegible]	[illegible]
20.	[illegible]	[illegible]
21.	[illegible]	[illegible]
22.	[illegible]	[illegible]
23.	[illegible]	24 08 2024

తేది: 24-08-2024
AFA 28-8-2024 వరకు చెల్లుబాటు

బహిరంగ ప్రకటన
ఆభరణాల వేలం మరియు ఆహ్వాన ప్రకటన
...ముంబయి-400013.
డిసిబి బ్యాంక్
[illegible] https://egold.auction tiger.net ద్వారా 06.09.2024 & 07.09.2024 న 12.00 నుండి 03.00 [illegible]

క్ర. సం	ఖాతాదారుని ఐడి	ఖాతాదారుని పేరు	ప్రాంతం
1	104480231	[illegible]	[illegible]
2	101622033	[illegible]	[illegible]
3	105202444	[illegible]	[illegible]
4	104745180	[illegible]	[illegible]
5	106013928	[illegible]	[illegible]
6	104452524	[illegible]	[illegible]
7	104416888	[illegible]	[illegible]
8	105538545	[illegible]	[illegible]
9	106446229	[illegible]	[illegible]
10	104757089	[illegible]	[illegible]
11	106441189	[illegible]	[illegible]
12	106513834	[illegible]	[illegible]
13	106445478	[illegible]	[illegible]
14	106448174	[illegible]	[illegible]
15	106344028	[illegible]	[illegible]
16	106290750	[illegible]	[illegible]
17	102841321	[illegible]	[illegible]
18	106304857	[illegible]	[illegible]
19	104871643	[illegible]	[illegible]
20	106560811	[illegible]	[illegible]
21	105759703	[illegible]	[illegible]
22	104540861	[illegible]	[illegible]
23	104937263	[illegible]	[illegible]
24	106573184	[illegible]	[illegible]
25	[illegible]	[illegible]	[illegible]
26	[illegible]	[illegible]	[illegible]
27	[illegible]	[illegible]	[illegible]
28	[illegible]	[illegible]	[illegible]
29	[illegible]	[illegible]	[illegible]
30	104764452	[illegible]	[illegible]
31	103194651	[illegible]	[illegible]
32	106348747	[illegible]	[illegible]
33	106595609	[illegible]	[illegible]
34	106078332	[illegible]	[illegible]
35	102153310	[illegible]	[illegible]
36	104900085	[illegible]	[illegible]
37	104317930	[illegible]	[illegible]
38	104463704	[illegible]	[illegible]
39	102870097	[illegible]	[illegible]
40	106501226	[illegible]	[illegible]
41	104481922	[illegible]	[illegible]
42	101537080	[illegible]	[illegible]
43	104005298	[illegible]	[illegible]
44	105217995	[illegible]	[illegible]
45	102881958	[illegible]	[illegible]
46	102812016	[illegible]	[illegible]
47	104406448	[illegible]	[illegible]
48	106488087	[illegible]	[illegible]
49	103247534	[illegible]	[illegible]
50	104481878	[illegible]	[illegible]
51	102764857	[illegible]	[illegible]
52	102304535	[illegible]	[illegible]
53	[illegible]	[illegible]	[illegible]
54	[illegible]	[illegible]	[illegible]
55	[illegible]	[illegible]	[illegible]
56	[illegible]	[illegible]	[illegible]
57	[illegible]	[illegible]	[illegible]

[illegible] egold.auctiontiger.net [illegible]
తేది: 24-08-2024

చిత్తూరు, అనకాపల్లిలో ఫుడ్‌పాయిజనింగ్ ఘటనలపై

ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

- సిఎస్, డిజిపి రెండు వారాల్లో రిపోర్టు ఇవ్వాలని ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

చిత్తూరు అపోలో హెల్త్ యూనివర్సిటీలో 70 మంది విద్యార్థులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తెచ్చిపెట్టిన ఫుడ్ పాయిజనింగ్, అనకాపల్లి జిల్లాలోని ఓ అనాధాశ్రమంలో ఫుడ్ పాయిజనింగ్‌కు ముగ్గురు చిన్నారులు మృతి, 37 మంది అస్వస్థతకు గురికావడం వంటి ఘటనలను జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) సుమోటోగా స్వీకరించింది. రెండు ఘటనలపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్), డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)కు శుక్రవారం ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 19, 21 తేదీల్లో రాష్ట్రంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే రెండు ఫుడ్ పాయిజనింగ్ సంఘటనల గురించి మీడియా నివేదికలను స్వీకరించిందని ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసుల్లో పేర్కొంది. చిత్తూరు అపోలో హెల్త్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజనింగ్ కారణంగా 70 మంది విద్యార్థుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతిన్నది. వారు చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో ఘటనలో అనకాపల్లి జిల్లాలోని ఓ అనాధాశ్రమంలో ఫుడ్ పాయిజన్‌తో ముగ్గురు చిన్నారులు మృతి చెందగా, 37 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిని అనకాపల్లి, విశాఖపట్నంలోని వివిధ ఆస్పత్రుల్లో చేర్పించారు. వార్తా నివేదికల్లోని అంశాలు నిజమైతే, బాధితుల మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన తీవ్రమైన సమస్యను లేవనెత్తుతున్నాయని కమిషన్ అభిప్రాయపడిందని తెలిపింది. ఈ రెండు ఘటనలు సరైన ఆహార నాణ్యత, విద్యార్థుల ఆరోగ్యాన్ని నిర్ధారించడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తున్నాయని పేర్కొంది. ఈ రెండు ఘటనలపై రెండు వారాల్లోగా సమగ్రమైన నివేదిక ఇవ్వాలని సిఎస్, డిజిపికి కమిషన్ నోటీసుల్లో పేర్కొంది. ఇందులో ఎఫ్ఐఆర్ నమోదు పరిస్థితి, బాధితుల ఆరోగ్య పరిస్థితిని చేర్చాలని ఆదేశించింది. ఇటువంటి బాధాకరమైన సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకున్న చర్యలను కూడా నివేదికలో పేర్కొనాలని సూచించింది.

సంపాదకీయం

ముసురుకుంటున్న అంటువ్యాధులు

మేఘాలయలో తాజాగా ఒక పోలియో కేసు వెల్లడి కావడం తీవ్ర ఆందోళనకరం. మీడియాలో పలు కథనాలు రావడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14న అధికారికంగా రిపోర్టు చేసింది కూడా. కోల్‌కతాలో వైరస్‌ను విసర్జకాల్లో 2022 ఏప్రిల్‌లో గమనించిన విషయం గుర్తు చేసుకోవాలి. దాన్ని జెనెటిక్ సీక్వెన్సింగ్ చేయగా తగినంత రోగనిరోధక శక్తి లేని పిల్లలకు వేసిన వ్యాక్సిన్ వల్ల సంక్రమించినట్టు పరిశోధనలో తేలింది. అయితే మేఘాలయ ప్రభుత్వం ఇప్పటి పోలియో కేసును నిర్ధారించినా ఇంతవరకు ఆ వైరస్ వ్యాక్సిన్ సంక్రమితమైనదా లేక తీవ్ర (వైల్డ్) వైరస్సా అన్నది అధికారికంగా రిపోర్టు చేయకపోవడం శోచనీయం. మన దేశంలో టైప్ 2 వైల్డ్ వైరస్‌ను 2015లోనూ, టైప్ 3 వైల్డ్ వైరస్‌ను 2019లోనూ అంతమొందించినా ఆ తరువాత కూడా టైప్1 వైరస్ అవశేషాలు కనిపించాయంటే అవి విదేశాల నుండి దిగుమతి అయినట్టు భావించక తప్పదు. ఇటువంటి పరిస్థితిలో ఈ ఏడాది ఆగస్టు 13న ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ 14 టైప్1 వైల్డ్ వైరస్ కేసులున్నట్లు ప్రకటించడం ఆందోళనకరం.

గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం, ఊచకోత పోలియో ప్రబలడానికి కారణమవుతున్నది. టీకాల కార్యక్రమం ఆగిపోవడం వల్ల, మురుగు నీటి వ్యవస్థ విచ్ఛిన్నం కావడం వల్లా యుద్ధానికి ముందు నియంత్రణలో ఉన్న పోలియో, మళ్లీ విజృంభిస్తున్నదని డబ్ల్యు.హెచ్.ఓ చెబుతున్నది. వ్యాక్సిన్ సక్రమంగా ఇవ్వకపోతే వచ్చే 'వ్యాక్సిన్ పోలియో' కూడా కనిపిస్తోంది. సురక్షిత నీరు, శానిటేషన్ లేకపోవడం వల్ల ఇతర అంటువ్యాధులూ పెరుగుతున్నాయి. హెపటైటిస్-ఎ కేసులు బాగా పెరుగుతున్నాయి. అక్టోబర్ నుండి 4000 కేసులు రిపోర్టు అయ్యాయి. వైరస్‌లు మనుషులు పెట్టుకొన్న సరిహద్దులను లెక్కచేయవు. అవి అన్ని వైపులా వ్యాపిస్తాయి. వెంటనే తగిన చర్యలు తీసుకొని వైద్య సేవలు పునరుద్ధరించక పోయినట్లయితే, పౌరులకే కాదు...గాజాకే కాదు...ఆ ప్రాంతమంతటా...ఒక ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటి వరకు, ఇజ్రాయిల్ పాలస్తీనాపై యుద్ధం మొదలెట్టాక 18 లక్షల అంటువ్యాధుల కేసులు రిపోర్ట్ అయ్యాయి. 2003లో ఇరాక్‌పై అమెరికా దురాక్రమణ యుద్ధం తరువాత, సైనికుల్లో అంటువ్యాధులు కనిపించాయి. రెండో ప్రపంచ యుద్ధంలో సైన్యం తరలింపులు, మిలిటరీ క్యాంపులు అంటువ్యాధుల వ్యాప్తికి కావాల్సిన పరిస్థితులు సృష్టించాయి. ఆనాడు, తట్టు (మీజిల్స్), క్షయ (టి.బి) లాంటివి సైనికుల్లో మామూలైపోయి విజృంభిస్తున్న జబ్బుల్ని నియంత్రించడం వీలు కాలేదు. వియత్నాం యుద్ధంలో కూడా ఇదే జరిగింది. మలేరియా, ఇతర ఉష్ణ మండల జబ్బులు చెలరేగాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో ఇన్‌ఫ్లుయంజా మహమ్మారి వచ్చింది.

యాంటీబయాటిక్స్‌ను సక్రమంగా వాడకపోతే, డ్రగ్ రెసిస్టెన్స్ వస్తుంది. అంటే సూక్ష్మజీవులు యాంటీబయాటిక్స్ వల్ల నశించడం కాకుండా, వాటికి అలవాటు పడి, తట్టుకొని మరింత శక్తివంతంగా తయారవుతాయి. ప్రస్తుతం మన దేశంలో డ్రగ్ రెసిస్టెంట్ టిబి, మలేరియా విజృంభిస్తున్నాయని వైద్యులు, ప్రజారోగ్య నిపుణులు ఆందోళన ప్రకటిస్తున్నారు. ప్రభుత్వం మందులు సరిగా సరఫరా చేయకపోవడం ఒక కారణమైతే పోషకాహార లోపం మరో ముఖ్య కారణమని వారంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ యా వ్యాధులను అదుపు చేయడానికి కొత్త మందులు వచ్చినా వాటి ఖరీదు ఎక్కువగా ఉంటోంది. టిబి, మలేరియా బాధితుల్లో అత్యధికులు పేద, మధ్యతరగతి ప్రజలే! తినడానికే ఇబ్బందికర పరిస్థితులుండగా వైద్యం, మందులు వారికి పెనుభారమే అవుతాయి. అంటువ్యాధుల వ్యాప్తికి సరిహద్దులు ఆటంకం కాదని కరోనా మహమ్మారి అందరికీ తెలియజెప్పింది. ఈ నేపథ్యంలో వైరస్‌లను అదుపు చేయడానికి, డ్రగ్ రెసిస్టెంట్ బ్యాక్టీరియాల పని పట్టేందుకూ అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టడం ప్రభుత్వాల బాధ్యత. ఒకసారి అవి విజృంభిస్తే అదుపు చేయడం చాలా కష్టం కనుక సర్కారు త్వరగా మేలుకొని ప్రజారోగ్యాన్ని కాపాడాలి!

మహనీయుల మాట

సుఖం కాని, దుఃఖం గాని
ఒంటరిగా అనుభవించజాలరు.
పంచుకునేవారు కావాలి.
అందుకే కుటుంబం-సమాజం.
- డా॥ దాశరథి రంగాచార్య,
సాహితీవేత్త.

వ్యాఖ్య

పసలేని ప్రసంగం



PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

> లోక్‌సభ ఎన్నికలలో ప్రధానంగా ముందుకొచ్చింది ఉద్యోగ కల్పన సమస్య కాగా యువతకు ఇంటి ముంగిట్లో అసంఖ్యాకమైన ఉద్యోగావకాశాలు వచ్చేశాయని మోడీ ప్రకటించారు. కానీ ఈ అవకాశాలేమిటో మాత్రం నిర్దిష్టంగా చెప్పింది లేదు. ఆయన ప్రభుత్వం చేసిందల్లా ఒకటే. కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగాలతో ముడిపడిన కొన్ని ప్రోత్సాహకాలను ప్రకటించడమే. ఈ పథకాలు 500 అగ్రశ్రేణి కంపెనీలలో ఇంటర్న్‌షిప్ చేయడానికి అవకాశం కల్పిస్తాయి. ఇందులోనూ వేతనాల మొత్తంలో కొంత భాగాన్ని ప్రభుత్వం సబ్సిడీగా తన ఖజానా నుంచి సమకూరుస్తుంది. ఏమైనా ఈ నియామకం కూడా ఏడాది పాటు మాత్రమే వుంటుంది. అంటే నిర్ణీత కాలానికి మాత్రమే వారిని తీసుకుంటారన్నమాట. శిక్షణ పొందిన వారిని ఏడాది తర్వాత క్రమబద్ధీకరించకుండా మళ్లీ కొత్తవారిని నియమించుతారు. ఇది యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యకు ఏ విధంగానూ పరిష్కారం చూపబోదు.

స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన పదకొండవ ప్రసంగం ఇప్పటి వరకూ ఆయన చేసిన వాటిలో అతి సుదీర్ఘమైంది. ఆయన కొలబద్దలతో చూసినా అత్యంత నిరుత్సాహకరమైంది. ఆ ప్రసంగంలో ప్రధాన భాగం తన సర్కారు విజయాల జాబితాను వల్లించడానికే సరిపోయింది. స్వచ్ఛ భారత్ నుంచి జల్ జీవన్ మిషన్ నుంచి పునరుత్పాదక ఇంధనం వరకూ, బ్యాంకింగు రంగాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన వాటితో సహా సంస్కరణల వరకూ అందులో ఏకరువు పెట్టారు. వీటన్నిటిని కూడా వికసిత్ భారత్ 2047 గురించిన అస్పష్ట భాషణలో పొందుపర్చారు. సాధించిన విజయాలుగా చెప్పుకున్న కొన్నిటికి వాస్తవ పునాది లేనే లేదు. ఉదాహరణకు పునరుత్పాదక ఇంధనం విషయానికి వస్తే జి20 దేశాలన్నీ కలసి సాధించిన దానికంటే ఇండియా ఒక్కటే ఎక్కువ సాధించిందని ఆయన చెప్పుకున్నారు. ఈ గొప్పలకు ప్రాతిపదిక ఏమిటో తెలియదు.

ఉపాధి సమస్య, ఉత్పత్తి గొప్పలు

మూడోసారి అధికారంలోకి వచ్చాక చేసిన తొలి స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగం గనక తన ప్రభుత్వం అమలు చేసే నూతన వైఖరులు, విధానాలు ఏమిటో మోడీ చెబుతారని ఎవరైనా ఆశిస్తారు. కాని అలాంటివాటి ఊసే లేదు. మనం స్వర్ణయుగ భారత్‌లోకి ప్రవేశించబోతున్నామన్న హామీ ఒక్కటే ఆయన ఇచ్చిన హామీ. లోక్‌సభ ఎన్నికలలో ప్రధానంగా ముందుకొచ్చింది ఉద్యోగ కల్పన సమస్య కాగా యువతకు ఇంటి ముంగిట్లో అసంఖ్యాకమైన ఉద్యోగావకాశాలు వచ్చేశాయని మోడీ ప్రకటించారు. కానీ ఈ అవకాశాలేమిటో మాత్రం నిర్దిష్టంగా చెప్పింది లేదు. ఆయన ప్రభుత్వం చేసిందల్లా ఒకటే. కేంద్ర బడ్జెట్‌లో ఉద్యోగాలతో ముడిపడిన కొన్ని ప్రోత్సాహకాలను ప్రకటించడమే. ఈ పథకాలు 500 అగ్రశ్రేణి కంపెనీలలో ఇంటర్న్‌షిప్ చేయడానికి అవకాశం కల్పిస్తాయి. ఇందులోనూ వేతనాల మొత్తంలో కొంత భాగాన్ని ప్రభుత్వం సబ్సిడీగా తన ఖజానా నుంచి సమకూరుస్తుంది. ఏమైనా ఈ నియామకం కూడా ఏడాది పాటు మాత్రమే వుంటుంది. అంటే నిర్ణీత కాలానికి మాత్రమే వారిని తీసుకుంటారన్నమాట. శిక్షణ పొందిన వారిని ఏడాది తర్వాత క్రమబద్ధీకరించకుండా మళ్లీ కొత్తవారిని నియమించుతారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యకు ఇది ఏ విధంగానూ పరిష్కారం చూపబోదు. అయితే ఉద్యోగాల గురించి వున్నది ఈ ఒక్క ప్రస్తావన మాత్రమే. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఉత్పత్తి రంగం కీలకమని మోడీ అంటారు. భారతదేశం ఉత్పత్తి హబ్‌గా మారే రోజు ఎంతో దూరంలో లేదనీ చెబుతారు. అయితే ఉత్పత్తి రంగంలో, పారిశ్రామికాభివృద్ధిలో మన పరిస్థితి మాత్రం ఇందుకు సంబంధించి పెద్ద విశ్వాసం కలిగించదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం జిడిపిలో ఉత్పత్తి రంగం వాటా 2014లో 15 శాతం వుంటే 2024 ఆర్థిక సంవత్సరం నాటికి 13 శాతానికి పడిపోయింది. గత పదేళ్లలోనూ దాదాపు యాభై వేల చిన్న మధ్య తరహా పరిశ్రమల మూతల్లో 3,17,641 ఉద్యోగాలు లేకుండా పోయాయని సంబంధిత మంత్రి 2024 జులై 25న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కనుక ఇండియా అంతర్జాతీయ పారిశ్రామిక హబ్‌గా రూపొందుతుందని మోడీ గొప్పలు చెప్పుకోవడం బూటకమని అర్థమవుతుంది.

అవినీతిపై యుద్ధమంటే..?

అవినీతిపై యుద్ధం గురించి మాట్లాడే సందర్భంలో మోడీ ఒక విచిత్రమైన ప్రస్తావన చేశారు. అవినీతిపై పోరాటం కోసం ఒక మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు. తన ప్రతిష్టనే ఫణంగా పెట్టినట్టు చెప్పారు. ఇక అవినీతికి వ్యతిరేకంగా తన పోరాటం పూర్తి నిజాయితీతో వేగంగా కొనసాగుతుందన్నారు. ఈ మొత్తం ప్రసంగంలో మరీ కపట పూరితంగా వున్న భాగం ఇదే. గౌతమ్ అదానీ గ్రూపు కంపెనీలు కార్పొరేట్ అవినీతికి, చట్టాల ఉల్లంఘనకు పాల్పడితే ఆ తీవ్రారోపణల నుంచి కాపాడటానికి మోడీ ఎంతగా బరితెగించిందీ గత ఏడాది చూశాం. ఇప్పుడు కూడా ఆయన ప్రభుత్వం అదానీ గ్రూపుపై దర్యాప్తుల విషయంలో లాలూచీ పడిన సెబీ అధ్యక్షురాలిని కాపాడేందుకు ఆయన ప్రభుత్వం ఎంతకైనా సిద్ధపడుతున్నదీ చూస్తున్నాం. మోడీకి సంబంధించినంత వరకూ అవినీతిపై పోరాటం అంటే ఇ.డి ని, సి.బి.ఐ ని ప్రతిపక్ష నాయకులపై ప్రయోగించడం, వారిపై తప్పుడు కేసులు బనాయించడం మాత్రమే.

మహిళలు, ముస్లింలపై దాడికే కోడ్?

మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టినప్పటికీ తన పార్టీ మాత్రం లోక్‌సభలో మెజార్టీ కోల్పోయింది. ఆరెస్సెస్-బిజెపి ప్రధాన ఎజెండానే అనుసరిస్తామనే సంకేతం ఇవ్వాలనుకుంటున్నారు. బిజెపి మూల ఎజెండాలో నిర్దేశించుకున్న మూడు ముఖ్యాంశాలు-370 ఆర్టికల్ రద్దు, అయోధ్యలో రామమందిరం, ఏకరూప పౌరస్మృతి. మొదటి రెండూ అమలయ్యాయి గనక మోడీ ఇక ఏకరూప పౌరస్మృతి చేపడతామని ప్రకటించారు. గత 75 ఏళ్ల నుంచి అమలవుతున్న మతతత్వ పౌర స్మృతికి విరుద్ధంగా అది లౌకిక పౌర స్మృతిగా వుంటుందని ఆయన అంటున్నారు. బిజెపి, ఆరెస్సెస్‌లకు సంబంధించినంత వరకూ ఏకరూప పౌర స్మృతి విభిన్న మతాలలో స్త్రీపురుష సమానత్వం తీసుకు రావడం కోసం కాదు. అది వారి లక్ష్యమైతే ఆ యా మతాల వ్యక్తిగత చట్టాలలో సంస్కరణలు తేవడం మొదటి అడుగవుతుంది. అందుకు భిన్నంగా ఈ ఏకరూప పౌర స్మృతి ముస్లిం మతాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది. గిరిజనుల వ్యక్తిగత చట్టాలు ఈ సమీక్ష పరిధిలోకి రాబోవని బిజెపి ఇప్పటికే ప్రకటించింది. ఉత్తరాఖండ్ పౌర స్మృతినే తీసుకున్నట్టయితే అది నేరుగా లైంగిక విషయాల్లో యుక్త వయస్కులైన మహిళల స్వయం నిర్ణయాధికారాన్ని సూటిగా దెబ్బ తీసేదిగా వుంది. వారిపైన నైతిక కాపలాకు నిఘాకు చట్టబద్ధమైన లైసెన్సునిస్తున్నది. అలాంటి తిరోగామి పౌర స్మృతిని బలవంతంగా రుద్దేందుకు జరిగే ఏ ప్రయత్నాన్నయినా లౌకిక ప్రజాస్వామిక శక్తులు అత్యంత తీవ్రంగా ప్రతిఘటిస్తాయి. లోక్‌సభ ఎన్నికల తీర్పు గుణపాఠాలను మోడీ, బిజెపి జీర్ణం చేసుకున్నట్టు కనిపించదు. బిజెపికే గనక 400కు పైన సీట్లు వస్తే రాజ్యాంగాన్ని, దాని మౌలిక లక్షణాలనూ సమూలంగా మార్చేస్తుందనే భయం ఓటర్లలో వున్న కారణంగానే ఆ పార్టీ స్థానాలు కోల్పోయింది. మోడీ ఎంతో మోజు పడే 'ఒకే దేశం ఒకే ఎన్నిక' అనే తన నినాదాన్ని ఈ ప్రసంగంలో నొక్కి చెప్పడం అందుకే ఆశ్చర్య కరమనిపిస్తుంది. ఆ పథకాన్ని అమలు చేయాలన్నట్టయితే రాజ్యాంగానికి దాని వెలుపల చట్టాలకూ సవరణల పరంపర అవసరమవుతుంది. ప్రస్తుతం బిజెపి పార్లమెంటు ఉభయ సభల్లో ఆ విధమైన సవరణలు ఆమోదించుకోగలిగిన స్థితిలో లేదు. ఎందుకంటే తన మిత్రపక్షాలతో కలిసినా దానికి మూడింట రెండు వంతుల మెజార్టీ లేదు. అయినా మోడీ మాత్రం 'స్వర్ణ భారతం' అనే తన కలనే పట్టుకు వేలాడుతున్నారు. దాని అర్థం హిందూత్వ నియంతృత్వ రాజ్యం తప్ప మరోటి కాబోదు.

> లోక్‌సభ ఎన్నికల తీర్పు గుణపాఠాలను మోడీ, బిజెపి జీర్ణం చేసుకున్నట్టు కనిపించదు. బిజెపికే గనక 400కు పైన సీట్లు వస్తే రాజ్యాంగాన్ని, దాని మౌలిక లక్షణాలనూ సమూలంగా మార్చేస్తుందనే భయం ఓటర్లలో వున్న కారణంగానే ఆ పార్టీ స్థానాలు కోల్పోయింది. మోడీ ఎంతో మోజు పడే 'ఒకే దేశం ఒకే ఎన్నిక' అనే తన నినాదాన్ని ఈ ప్రసంగంలో నొక్కి చెప్పడం అందుకే ఆశ్చర్యకరమనిపిస్తుంది. ఆ పథకాన్ని అమలు చేయాలన్నట్టయితే రాజ్యాంగానికి దాని వెలుపల చట్టాలకూ సవరణల పరంపర అవసరమవుతుంది. ప్రస్తుతం బిజెపి పార్లమెంటు ఉభయ సభల్లో ఆ విధమైన సవరణలు ఆమోదించుకోగలిగిన స్థితిలో లేదు. ఎందుకంటే తన మిత్రపక్షాలతో కలిసినా దానికి మూడింట రెండు వంతుల మెజార్టీ లేదు. అయినా మోడీ మాత్రం 'స్వర్ణ భారతం' అనే తన కలనే పట్టుకు వేలాడుతున్నారు. దాని అర్థం హిందూత్వ నియంతృత్వ రాజ్యం తప్ప మరోటి కాబోదు.

/ఆగస్టు 21 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం/

జనవాక్యం

సిబిఎస్‌ఇ సామర్థ్య పరీక్ష-లోపాలు

రాష్ట్ర ప్రభుత్వం సిబిఎస్‌ఇ పరీక్షా విధానాన్ని పున:పరిశీలించాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ఇంకో ఆరు నెలల్లో 1000 పాఠశాలల్లో సిబిఎస్‌ఇ విధానంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తామంటూ ఇటీవల విద్యాశాఖ అసంబద్ధ ప్రయోగాలు చేస్తున్నది. విద్యార్థుల సామర్థ్యాల అంచనాకు ట్యాబ్‌లో పరీక్ష నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లు ప్రారంభంలో విఫలమయ్యాయి. ఎట్టకేలకు ఆన్‌లైన్ పరీక్షకు ఈ నెల 21న సిద్ధమయ్యారు. ఇది కూడా అనేక సాంకేతిక సమస్యలు తెచ్చిపెట్టింది. విద్యార్థులకు ఆన్‌లైన్లో బేస్ లైన్ పరీక్ష అంటూ విద్యాశాఖ ముప్పతిప్పలు పెడుతున్నది. పరీక్షల నిర్వహణకు సాఫ్ట్‌వేర్ సిద్ధం అయ్యాకే పరీక్ష షెడ్యూల్ ప్రకటించకుండా, సాఫ్ట్‌వేర్ తయారీ అన్ని పూర్తికాకుండానే పరీక్షకు సిద్ధమవడం, ఆ తర్వాత లోపాలను సరిదిద్దడం చాలా సమయాన్ని హరించింది. అసలు ఈ పరీక్షకు ప్రామాణికత ఏమిటి అని కూడా సిబిఎస్‌ఇ అధికారులు తెలుపలేదు. ఆన్‌లైన్లో నిర్వహించే ఈ పరీక్షలకు విద్యార్థులు ఏదో ఒక సమాధానం ఎంచుకున్నా కొన్ని మార్కులను సంపాదిస్తారు. ఈ విధంగా వచ్చిన మార్కుల ప్రకారంగా విద్యార్థుల సామర్థ్యాన్ని ఏ విధంగా అంచనా వేస్తారో స్పష్టత ఇవ్వలేదు. క్రిస్ప్ అనే స్వచ్ఛంద సంస్థకు, రాష్ట్రంలో అమలవుతున్న విద్యా విధానం పట్ల అవగాహన లేదు. ఇటువంటి సంస్థ నిర్ణయాలను బలవంతంగా రాష్ట్ర విద్యార్థులపై రుద్దడం సరికాదు. గ్రామీణ ప్రాంతాలలో, విద్యా పరంగా వెనుకబడి ఉన్న ప్రాంతాల్లో ఉండే విద్యార్థులకు, అధ్యయనం చేయకుండా, సిబిఎస్‌ఇ పరీక్షా విధానం ప్రవేశపెట్టడం గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం. ప్రాథమిక స్థాయి నుండి సిబిఎస్‌ఇ విధానంలో చదువుకున్న వాళ్ళు ఈ పదవ తరగతి పరీక్షలను ఎదుర్కోగలరు. 8, 9, 10 తరగతి మధ్యలో సిబిఎస్‌ఇ విధానం ప్రవేశపెట్టడం విద్యార్థులకు తీవ్ర నష్టాన్ని కలుగజేస్తుంది. నూతన ప్రభుత్వానికి సిబిఎస్‌ఇ విధానంలో ఉన్న లోపాలను, వాస్తవ విషయాలను పూర్తిగా వివరించకుండా చేస్తున్న ఈ ప్రయోగం విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగం లేనిది. ఆలస్యం చేయకుండా పదవ తరగతి విద్యార్థులకు సిబిఎస్‌ఇ పరీక్ష విధానాన్ని రద్దు చేసి రాష్ట్రమంతా పదో తరగతి విద్యార్థులకు ఒకే పబ్లిక్ పరీక్ష విధానాన్ని అమలు చేయాలి. అది కూడా ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాలలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించే రాష్ట్ర బోర్డు ద్వారా అమలు చేస్తే ఉపయోగం.

- బి. తిలక్, గార మండలం, శ్రీకాకుళం జిల్లా.

విశ్లేషణ

ప్రమాదాలకు కారకులైన యాజమాన్యాలకు శిక్ష లేదా?

కె.లోకనాథం

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అత్యంత ఘోర ప్రమాదం సంభవించింది. ఈ 20 ఏళ్ళలో రాష్ట్రంలో జరిగిన ప్రమాదాల్లో ఇదే అతి పెద్దది. ఈ దుర్ఘటనలో 17 మంది కార్మికులు మరణించగా 36 మంది క్షతగాత్రులయ్యారు. ఆగస్టు 21న మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగితే రాత్రి 2 వరకు మరణించిన వారి మృతదేహాలను వెలికితీస్తూనే ఉన్నారు. యాజమాన్యం చిన్న ప్రమాదమే జరిగిందని, చిన్న చిన్న గాయాలు మాత్రమే అయ్యాయని మొదట ప్రచారం చేసింది. బాహ్య ప్రపంచానికి తెలియకూడదని కుటిల యత్నాలు చేసింది. ఎ షిఫ్టు ముగింపు బి షిఫ్టు కార్మికులు వచ్చే సమయం కావడంతో పెద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో యాజమాన్యం నిర్లక్ష్యం అణు వణువునా కనిపిస్తుంది. ఈ విస్ఫోటనం జరగడానికి ప్రధాన కారణం...రియాక్టర్‌లో తయారైన మిథైల్ టెర్డ్-బ్యుటైల్ ఈథర్ మిశ్రమాన్ని స్టోరేజ్ ట్యాంకులోకి మార్చే సమయంలో ఆ మిశ్రమం లీకవ్వడంతో ప్రొడక్షన్ బ్లాక్‌లోని రియాక్టర్ పేలింది. స్లాబ్ పైకప్పు కూలడంతో ఎక్కువ మంది చనిపోవడానికి కారణమైంది. శిథిలాల మధ్య ఎంత మంది వున్నారో తెలియని దుస్థితి.

అధికారులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు వచ్చి సహాయక కార్యక్రమాలు మొదలు పెట్టి శిథిలాలను తొలగిస్తుంటే ఒక్కొక్క మృతదేహం బయటికొచ్చింది. చనిపోయిందెవరనేది గుర్తు పట్టలేని విధంగా వుంది. పెద్ద పేలుడు ధాటికి కొన్ని మృతదేహాలు, శరీర భాగాలు తెగి కిలోమీటర్ల దూరంలోని చెట్లు, ముళ్ల పొదల్లో పడ్డాయి. దీనిని బట్టి ఈ ప్రమాద తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇది యాజమాన్యం వారి అత్యంత బాధ్యతా రహితమైన చర్య. రసాయనాలను స్టోరేజ్‌లోకి పంపేటప్పుడు తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలను యాజమాన్యాలు తీసుకోకపోవడం వలనే ఈ దుర్ఘటనలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదంలో చనిపోయిన వారు, క్షతగాత్రులైన వారి పేర్లు కూడా ప్రకటించకుండా రహస్యంగా వుంచారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వలేదు. ప్రమాద తీవ్రత గురించి మీడియాలో రావడంతో బంధువులు ఫోన్లు చేసినా యాజమాన్యం స్పందించలేదు. కార్మికుల కుటుంబ సభ్యులు తమ వారి కోసం ఫోన్లు చేసినా ఫలితం లేక తీవ్ర ఆందోళన చెందారు. కంపెనీ దగ్గరకు వచ్చి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నా సమాచారం ఇచ్చే వారు లేరు. ఈ ప్రమాదం జరిగిన చోట అత్యవసర సర్వీసులైన అంబులెన్సులు అంతంత మాత్రంగానే వున్నాయి. ఎవరైనా నిలదీస్తే మీపై కేసులు పెడతామని పోలీసులు, యాజమాన్యాలు బెదిరింపు చర్యలకు పూనుకున్నాయి. విశాఖపట్నం కెజిహెచ్, అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రుల్లోని మార్చురీల దగ్గర మృతుల కుటుంబాలకు కనీసం మంచినీరు అందించే వారే కరువయ్యారు. సిపిఎం, సిఐటియు నాయకులు, కార్యకర్తలే కంపెనీలోకి వెళ్లి క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడంలోను, ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలని ఆందోళన చేయడంలోను ముందున్నారు. మృతదేహాలను తీసుకెళ్ళాలని అధికారులు కుటుంబీకుల వెంటపడితే మాకు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇవ్వాలని నిలదీస్తేగాని అధికారులకు కనికరం కలగలేదు. ఈ ఘటన తీవ్రతను బట్టి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) సుమోటోగా కేసును స్వీకరించింది.

> ఏ కంపెనీలో ఎప్పుడు ఏ రియాక్టర్ పేలుతుందో, ఏ ప్రమాదం జరుగుతుందో, డ్యూటీలకు వెళ్ళిన తమ కుటుంబ సభ్యులు తిరిగి ఇంటికి వస్తారో రారో తెలియని పరిస్థితి ఈ పరిశ్రమల్లో ఉంది. ఉద్యోగ అవకాశాలు లేక తమ ప్రాణాలను కంపెనీల లాభాల కోసం ఫణంగా పెడుతున్న కార్మికుల కోసం కనీసం ఆలోచించడం లేదు. యజమానులకు లాభాలే పరమావధిగా భావించడం తప్ప కార్మికుల ప్రాణాలకు విలువనివ్వడం లేదు.

ఎస్‌ఇజెడ్‌లలో కంపెనీలు ప్రజల డబ్బుతో రాయితీలు పొందుతూ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో యాజమాన్యాల ఇష్టారాజ్యంగా కంపెనీలు నడుపుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇస్తున్నాయి. అచ్యుతాపురం సెజ్, నాన్ సెజ్‌లో కలిపి 208 కంపెనీలుంటే అందులో 130 రెడ్ కేటగిరీకి చెందిన ప్రమాదకర పరిశ్రమలున్నాయి. కానీ ఇందులో పని చేస్తున్న కార్మికులకు కనీస భద్రత కల్పించడం లేదు. సేఫ్టీ ఆడిట్ నిర్వహించి వాటి ఆధారంగా ప్రమాణాలు పాటించని కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వాటి అనుమతులు రద్దు వంటి చర్యలు తీసుకోకుండా నామమాత్రపు చర్యలతో సరిపెట్టడం కూడా ఈ ప్రమాదాలు పెరగడానికి కారణం! గతంలో జరిగిన ప్రమాదాలపై అనేక కమిటీలను వేసినా ఆ రిపోర్టులను బహిర్గతం కాకుండా తొక్కిపెడుతూ యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నారు.

ఏ కంపెనీలో ఎప్పుడు ఏ రియాక్టర్ పేలుతుందో, ఏ ప్రమాదం జరుగుతుందో, డ్యూటీలకు వెళ్ళిన తమ కుటుంబ సభ్యులు తిరిగి ఇంటికి వస్తారో రారో తెలియని పరిస్థితి ఈ పరిశ్రమల్లో ఉంది. ఉద్యోగ అవకాశాలు లేక తమ ప్రాణాలను కంపెనీల లాభాల కోసం ఫణంగా పెడుతున్న కార్మికుల కోసం కనీసం ఆలోచించడం లేదు. యజమానులకు లాభాలే పరమావధిగా భావించడం తప్ప కార్మికుల ప్రాణాలకు విలువనివ్వడం లేదు. వందలాది కంపెనీలున్న అచ్యుతాపురం, పరవాడలలో కనీసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లేదు. స్పెషల్ బర్న్ వార్డు సైతం లేకపోవడంతో ప్రమాదం జరిగితే అనకాపల్లికి 20 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 40 కిలోమీటర్లు తరలించేలోపే మధ్యలోనే కార్మికులు చనిపోతున్నారు. కాలిన గాయాలతో కార్మికులు నరక యాతన అనుభవిస్తున్నారు.

ఒక్క అనకాపల్లి జిల్లా పరిధిలో 2019 నుండి 2024 ఆగస్టు వరకు జరిగిన 40 పైగా ప్రమాదాల్లో సుమారు 55 మంది వరకు మరణించగా, వందల మంది కన్ను, కాళ్లు, చేతులు పోయి, ఒళ్లంతా కాలిన గాయాలతో క్షతగాత్రులయ్యారు. ఇవన్నీ అధికారికంగా నమోదైన కేసులు కాగా బయటకురాని సంఘటనలు అనేకం ఉంటాయి. అచ్యుతాపురం సెజ్‌లో బ్రాండిక్స్ సీడ్స్ విభాగంలో 2022 జూన్ 3న, ఆగస్టు 2న విషవాయువు లీకై 539 మందికి పైగా మహిళా కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ప్రమాదంపై కమిటీ ఇచ్చిన నివేదికను బహిర్గత పర్చలేదు. ఈ ఘటనను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) సుమోటగా తీసుకొని కార్మికులకు ప్రతీ కార్మికునికి లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని వెల్లడించింది. దీనిని బ్రాండిక్స్ యాజమాన్యం అమలు చేయకుండా సుప్రీం కోర్టుకు అప్పీల్‌కి వెళ్ళింది. తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పని చేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాల్సిన యాజమాన్యాలు తమ లాభాల కోసం వెంపర్లాడడం కార్మిక ద్రోహం.

పరిశ్రమల్లో ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ డిపార్ట్‌మెంట్, బాయిలర్ ఇన్‌స్పెక్టర్ సంయుక్తంగా తనిఖీలు చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు నివేదికలను రూపొందించి, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయడం మినహాయిస్తే ప్రమాద కారణాలపై నివేదికలను విడుదల చేసిన పరిస్థితి కూడా లేదు. దీంతో కార్మికుల రక్షణ, కార్మిక చట్టాలు, హక్కులు, పరిశ్రమల్లో సేఫ్టీ అంశాలు, పరికరాలపై నిత్యం తనిఖీలు చేయడం వట్టి మాటగానే మారింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట ప్రభుత్వ శాఖల నుండి జరగవలసిన తనిఖీలు దాదాపు నిలిపివేశారు. దాంతో కంపెనీల ఇష్టారాజ్యంగా ఉంది. ఫార్మా పరిశ్రమల్లో వినియోగించే హానికరమైన రసాయనాలపై ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం, రక్షణ పరికరాలు సమకూర్చడం తదితర చర్యలన్నింటినీ పరిశ్రమలు గాలికొదిలేశాయి. పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థ రసాయనాలను శుద్ధి చేయడం, పర్యావరణ పరిరక్షణకు, వాతావరణంలో విషవాయువుల మోతాదును తగ్గించడానికి గ్రీన్ బెల్ట్‌ను ఏర్పాటు చేయడం, రహదారులను నిర్మించడం వంటివి ఎక్కడా కానరావడంలేదు. కార్మికులు, ఉద్యోగుల ప్రాణాలను కాపాడటం, పరిసర ప్రాంతాల వారికి సైతం కాలుష్యం నుంచి ఉపశమనం కలిగించేందుకు అవసరమైన అన్ని చర్యలను పరిశ్రమల యాజమాన్యాలు, ప్రభుత్వాలు చేపట్టాలి. చట్టబద్ధంగా, అన్ని ప్రమాణాలను పాటిస్తున్నారో లేదో ప్రభుత్వ అధికారులు తనిఖీ చేసి పర్యవేక్షించాలి. కార్మికుల ప్రాణాలకు, ప్రజల జీవనానికి అవసరమైన పర్యావరణాన్ని కాపాడడం ప్రభుత్వ బాధ్యత. అందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి.

ప్రమాదాలు జరుగుతున్నప్పుడు అధికారులతో ఒక కమిటీ వేయడం, నివేదికలు తయారు చేయడం జరుగుతున్నా అమలుకు నోచుకోవడంలేదు. విశాఖలోని ఎల్జీ పాలిమర్స్ కంపెనీలో పెద్ద ప్రమాదం జరిగినప్పుడు అధికారులు సమగ్రంగా విచారించి నివేదిక ఇచ్చారు. నేటికీ అది అమలు కాలేదు. ఇప్పుడు పాలిమర్స్ కంపెనీకి శ్రీ సిటీలో స్థలం కేటాయింపులు చేశారు. ప్రమాదాలు జరుగుతున్నప్పుడు యాజమాన్యం నుండి నష్టపరిహారం ఇప్పించేదానిలో తీవ్ర వైఫల్యం వుంటుంది. నష్టపరిహారం ఇవ్వడంతో యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. లాభాపేక్షతో ఉన్న కంపెనీలు భద్రత ఆడిట్ జరపకుండా తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయి. దీనితోపాటు థర్డ్ పార్టీ ఆడిట్ కూడా జరగడంలేదు. ప్రమాదాలు జరిగినప్పుడు యాజమాన్యం మీద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఎసెన్షియా ఫార్మా కంపెనీలో 17 మంది చనిపోయి 36 మంది క్షతగాత్రులైతే ఆ కంపెనీ యాజమాన్యం మీద 106(1), 125(బి), 125(ఎ) బిఎన్‌ఎస్ సెక్షన్లు పెట్టారు. ఈ సెక్షన్ల ప్రకారం 5 సంవత్సరాలు మరియు 3 సంవత్సరాలు శిక్షకి అర్హులని పోలీసులు కేసు పెట్టారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను బట్టి స్టేషన్‌లోనే బెయిల్ తీసుకొని యాజమాన్యం వెళ్ళిపోవచ్చు. ప్రభుత్వం కార్మికుల పక్షానా? యజమానుల పక్షానా? అనేది దీనిని బట్టే అర్థమౌతుంది. యాజమాన్యాల పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వుంటున్నాయి. కార్మికుల భద్రతకు సంబంధించి కనీస చర్యలు కూడా చేపట్టడంలేదు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న అన్ని పరిశ్రమల్లో నిపుణులతో అధ్యయనం చేసి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలి. యాజమాన్యాలకు తగిన శిక్షలు కూడా వేయాలి.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

అందుబాటులో లేని ప్రత్యామ్నాయ విత్తనాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖరీఫ్‌లో కీలకమైన జులై నెలలో వర్షాలు పడలేదు. దీంతో ప్రధాన పంటల సాగు అనుకున్నంత జరగలేదు. ఆగస్టు దాటక ఇప్పుడు వర్షాలు పడుతున్నాయి. ఈ సమయంలో పంట విత్తనాలువేసేందుకు ప్రత్యామ్నాయ విత్తనాలు అందుబాటులో లేవు. ప్రణాళికలైతే జులై నెలాఖరులనే చేసినప్పటికీ విత్తన పంపిణీ నిర్ణయంతీసుకోలేకపోవడం, సేకరణ ప్రారంభమవకపోవడంతో విత్తన పంపిణీ జరగలేదు. ఒకప్పుడు వర్షాలు విస్తారంగా పడుతుండటంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలైనా సాగు చేసుకుందామంటే వీల్లేకుండా ఉంది. ప్రత్యామ్నాయ విత్తనాలు అందుబాటులో లేవు.

5.54 లక్షల ఎకరాలు బీడు

అనంతపురం జిల్లాలో 8.56 లక్షల ఎకరాలున్నాయి. సాధారణ పంటల సాగవుతుందని అంచనా వేసే జులై నెలలో తీవ్ర వర్షాభావం నెలకొంది. 3.02 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగైంది. తక్కిన సాగుభూమి అంతా బీడుగా ఉంది. 5.54 లక్షల ఎకరాల్లో విత్తనం పడలేదు. ఆగస్టు రెండవ వారం నుంచి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. దీనికి తగ్గట్టు వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించింది. 27,907 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఉలవలు 21,791 క్వింటాళ్లు, పెసలు 1501 క్వింటాళ్లు, అలసంద 3253 క్వింటాళ్లు, జొన్నలు 973 క్వింటాళ్లు, కొర్ర 369 క్వింటాళ్లు, మినుములు 90 క్వింటాళ్లు మొత్తం 27907 క్వింటాళ్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. అయితే ఇప్పటికీ విత్తన ధర నిర్ణయం జరగలేదు. సేకరణ టెండరు ప్రక్రియ వరకే పూర్తయింది. ఇంకా టెండరు ఫైనల్ అయి సేకరణ ప్రారంభమై, పంపిణీకి మరింత సమయం పడుతుంది. అంతలోపు నేలలో తేమ ఆరిపోతే విత్తుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతాయి. మంచి వర్షాలు పడిన సమయంలో విత్తనం పంపిణీ జరిగుంటే బాగుండేదని రైతులు వాపోతున్నారు.

'ఫార్మా'లో మరో ప్రమాదం

- సినర్జిన్ కంపెనీలో రియాక్టర్ ఛార్జ్ చేస్తుండగా కెమికల్ లీకై వ్యాపించిన మంటలు
- నలుగురికి తీవ్ర గాయాలు

ఇండస్ ఆస్పత్రిలో క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న హోం మంత్రి అనిత

ప్రజాశక్తి- పరవాడ (అనకాపల్లి జిల్లా), విశాఖ కలెక్టరేట్

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ఘోర ప్రమాదం జరిగి 48 గంటల గడవక ముందే ఇదే జిల్లాలోని పరవాడ మండలంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో మరో ప్రమాదం గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత చోటుచేసుకుంది. సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ కెమికల్ లీకవడంతో మంటల వ్యాపించి నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు, విజయనగరం జిల్లాకు చెందిన ఒకరు తీవ్ర ఉన్నాయి. వారిని విశాఖలోని ఇండస్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తోటి కార్మికుల కథనం ప్రకారం... సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ ఫార్మా కంపెనీలోని బి-బ్లాక్ ఒకటో ఫ్లోర్‌లో ఆరు కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన రియాక్టర్ ఉంది. దీనిలోకి కెమికల్ నింపి ఛార్జింగ్ చేస్తున్నప్పుడు మ్యాన్‌హోల్ నుంచి కెమికల్ లీకవడంతో మంటల వ్యాపించాయి. ఆ సమయంలో సి-షిఫ్టు డ్యూటీలో ఉన్న షిఫ్టు ఇన్‌ఛార్జి విజయనగరానికి చెందిన కొవ్వాడ సూర్యనారాయణ, జార్ఖండ్‌కు చెందిన హెల్పర్లు రొయా అంగారియా, వైబన్ కొరా, లాల్‌సింగ్ తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కొరాకు 90 శాతం గాయాలవ్వడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం వీరంతా విశాఖలోని ఇండస్ ఆస్పతిలో చికిత్స పొందుతున్నారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో ఫార్మా కార్మికులు, ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ కంపెనీ ఎటువంటి భద్రతా చర్యలూ కార్మికులకు కల్పించకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. పరవాడ సిఐ బాలసూర్యారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని అనకాపల్లి ఎంపీ సిఎం.రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్‌పి దీపిక, పెందుర్తి ఎమ్మెల్యే పంచర్ల రమేష్ బాబు పరిశీలించారు.

బాధితులకు మెరుగైన చికిత్స : హోం మంత్రి అనిత

ప్రమాదంలో గాయపడి ఇండస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి పరామర్శించారు. బాధితులతో మాట్లాడి వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తామన్నారు. పరిశ్రమల నిర్వాహకులతో, అధికారులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

సమగ్ర విచారణ జరపాలి : సిపిఎం, సిఐటియు

ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి వివి.శ్రీనివాసరావులతో కలిసి ఘటనా స్థలాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు.

గ్రామాల్లో సదుపాయాలపై దృష్టి

- మూడోరోజు ప్రపంచ బ్యాంకు బృందం పర్యటన
- పాఠశాలలు, ఆస్పత్రులు, రోడ్ల పరిశీలన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి నగరానికి రుణం మంజూరు చేసే విషయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఆయా గ్రామాల పరిధిలోని కనీస సదుపాయాలపై దృష్టి సారించారు. ఎక్కడెక్కడ ఏమేమి అవసరం అనే అంశాలను పరిశీలిస్తున్నారు. వీటిల్లో ముఖ్యంగా విద్యాలయాలు, ప్రభుత్వ భవనాలు, గ్రామాల్లో తాగునీటి సదుపాయాలను అధ్యయనం చేస్తున్నారు. సిఆర్‌డిఎ అధికారులు వారికి దగ్గరుండి మరీ వివరిస్తున్నారు. ప్రస్తుతం అమరావతి భవనాల నిర్మాణం లేనందున, అమరావతి నగర ప్లానింగు పరిధిలో ఉన్న గ్రామాల్లో సదుపాయాలపై దృష్టి సారించారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో సదుపాయాల కల్పన ప్రాజెక్టు కోసమే ప్రపంచ బ్యాంకు నిధులు మంజూరు చేయనుంది. దీనిపై ఇండియా హెడ్ రఘు కేశవన్ పలు ప్రశ్నలు సిఆర్‌డిఎ అధికారుల ముందుంచినట్లు తెలిసింది. ప్లానింగులో చూపించిన అమరావతి, ప్రస్తుతం గ్రామాల పరిస్థితి వేర్వేరుగా ఉన్నాయని, తామిచ్చే రుణాన్ని ఎలా వినియోగిస్తారో చెప్పాలని సిఆర్‌డిఎ అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. నిధుల వినియోగం ఎక్కడ చేయాలో ప్రత్యక్షంగా చూపించే పనిలో భాగంగా శుక్రవారం కూడా పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, రోడ్లను చూపించారు. అలాగే గ్రీనరీకి కేటాయించిన కృష్ణానది కరకట్ట ప్రాంతాన్ని బృందానికి చూపించారు. గ్రామాల్లో యువతకు నైపుణ్యం, వైద్య, విద్యా అవసరాలను మెరుగుపరచడం, ఐనవోలు, నెక్కల్లు, అనంతవరం, నేలపాడు వంటి గ్రామాల్లో మంచినీటి సదుపాయాల కోసం పైపులైన్లు వేయడం, అన్ని గ్రామాలకూ సురక్షిత తాగునీటిని సరఫరా చేయడం తమ అభివృద్ధి ప్రణాళికలో ఉన్నాయని సిఆర్‌డిఎ అధికారులు వివరించారు. వీటికి సంబంధించిన రిపోర్టును ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భూమిలేని పేదల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని, దీనికి నిధుల అవసరం ఉందని తెలిపారు. వరద ముంపు నివారణకు సంబంధించిన ప్రణాళిక వివరాలనూ బృందానికి తెలిపారు. మొత్తం అమరావతి పరిధిలో అండర్ గ్రౌండ్ విద్యుత్ సదుపాయం, రోడ్లకు సంబంధించిన అంశాలపై అదనపు వివరాలు కోరగా సిఆర్‌డిఎ అధికారులు ఇచ్చినట్లు తెలిసింది.

కొండవీటివాగు ముంపు నివారణ ప్రాజెక్టుపై పలు సందేహాలను బృందం సభ్యులు వ్యక్తం చేయగా అమరావతి నగర నిర్మాణంలో దాన్ని కూడా కీలకంగా పరిగణిస్తున్నామని, దానికి కెనాల్స్‌ను కూడా రూపొందించామని, త్వరలోనే వాటికి కార్యచరణ ప్రారంభిస్తామని తెలిపినట్లు తెలిసింది. దీంతోపాటు ఆహ్లాద వాతారణం కోసం రూపొందించిన ప్రాజెక్టు వివరాలనూ తెలిపారు. మొత్తంగా ప్రస్తుతం ఉన్న గ్రామాల్లో 2041 నాటికి 3.54 మిలియన్ల ప్రజలు ఉంటారని అంచనా వేస్తున్నట్లు బృందానికి వివరించారు. జనాభా పెరిగిన తరువాత నగరానికి 742 మిలియన్ లీటర్ల నీటి అవసరం ఉంటుందని తెలిపారు. అలాగే 592 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేయాల్సి ఉంటుందని వివరించారు. 316 కిలోమీటర్ల యుటిలిటీ డక్టులను నిర్మించాల్సి ఉందని, 2,710 మెగావాట్ల విద్యుత్, 3,355 మిలియన్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని వీటి నిర్వహణ ఖర్చుతో కూడుకున్నదని ప్రపంచ బ్యాంకు బృందానికి తెలిపినట్లు తెలిసింది.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాశక్తి-బొమ్మనహల్

అనంతపురం జిల్లా బొమ్మనహల్ మండలంలోని దేవగిరి గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో ఓ యువరైతు రైతు శుక్రవారం మరణించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. దేవగిరి గ్రామానికి చెందిన వడ్డే నాగేంద్ర(25)కు వ్యవసాయ పొలం ఉంది. బోరుబావి కింద ఈయన పంటలు సాగు చేసేవారు. వ్యవసాయ బోరుబావి కోసం సమీపంలోని విద్యుత్తు స్తంభం నుంచి కరెంట్ తీగను ఏర్పాటు చేసుకున్నారు. విద్యుత్ అధికారులు ఈ తీగను వేసే క్రమంలో అదనపు స్తంభాన్ని ఏర్పాటు చేయకుండా రైతు పొలం చుట్టూ రక్షణ నిమిత్తం వేసుకున్న ఇనుప కంచెకు ఈ విద్యుత్ తీగను తాడుతో కట్టారు. గాలికి తరుచూ విద్యుత్ తీగ ఇనుప కంచెకు రాసుకోవడంతో తీగపై ఉన్న ప్లాస్టిక్ ఊడిపోయింది. దీంతో ఇనుప కంచెకు విద్యుత్ సరఫరా అయ్యింది. రోజు మాదిరే రైతు నాగేంద్ర పొలం పనులకు వెళ్లారు. పొలానికి వేసిన ఇనుప గేటును తెరిచేందుకు ముట్టుకోగానే షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు. సమీప రైతులు గుర్తించి విషయాన్ని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలియజేశారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా విద్యుత్ అధికారులు సరైన రక్షణ లేకుండా విద్యుత్ తీగను ఇనుప కంచెపై ఏర్పాటు చేయడం వల్లనే ప్రమాదం జరిగి రైతు మరణించాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్మార్ట్ మీటర్ల రాకను వ్యతిరేకిస్తూ విద్యుత్‌సౌధ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

విజయవాడకు చేరిన స్మార్ట్ మీటర్లు

- సిపిఎం నిరసన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అధికారంలో ఉన్న పార్టీలు మారినా విధానాలు మాత్రం మారడం లేదు. ప్రజల వ్యతిరేకతను బే ఖాతరు చేస్తూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు విజయవాడకు చేరుకోవడమే దీనికి నిదర్శనం. విజయవాడలోని సిపిడిసిఎల్ కార్యాలయానికి నాలుగు కంటైనర్లలో ఈ మీటర్లు శుక్రవారం చేరుకున్నాయి. ఈ విషయం తెలియడంతో సిపిఎం నాయకులు, కార్యకర్తలు అక్కడకు చేరుకుని నిరసన తెలిపారు. ప్రజలను వివిధ రూపాల్లో దోపిడీ చేసేందుకు రాష్ట్రప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగిస్తోందని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగి గత వైసిపి ప్రభుత్వం ఇళ్లకు, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఒప్పందం చేసుకుందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా ఈ మీటర్లను టిడిపి వ్యతిరేకించడంతో పాటు హైకోర్టులో పిటిషన్లు కూడా వేసిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఒప్పందాన్ని రద్దు చేయకపోగా అమలుకు సిద్ధమౌతోందని అన్నారు. గతంలో వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లను బిగిస్తే బద్దలు కొట్టాలని టిడిపి నేతలు పిలుపునిచ్చి ఇప్పుడు భిన్నంగా వ్యవహరిస్తోందని చెప్పారు. ఈ మీటర్లను వెనక్కి పంపి, విద్యుత్ కార్యాలయంలో అదానీ సంస్థకు స్థల కేటాయింపు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డి కాశీనాథ్, జిల్లా, విజయవాడ నగర నేతలు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, పి కృష్ణ, కె దుర్గారావు, వి గురుమూర్తి, వై సుబ్బారావు, కోరాడ రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలకు తొలుత 'స్మార్ట్'

- నేటి నుండి అదాని మీటర్ల బిగింపు ప్రక్రియ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిపిడిసిఎల్ పరిధిలో ప్రభుత్వ భవనాలకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియ నేటి నుండి ప్రారంభం కానుంది. తొలి దశలో 27.68 లక్షల కనెక్షన్లకు ప్రిపెయిడ్ స్మార్ట్ మీటర్లను బిగించేందుకు డిస్కంలు సిద్ధమయ్యాయి. ఇపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్ డిస్కంల పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు మీటర్లు అమర్చే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. విజయవాడకు శుక్రవారం మీటర్లు చేరుకోవడంతో నేటి నుండి సిపిడిసిఎల్ పరిధిలోనూ ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రభుత్వ భవనాలకు బిగింపు ప్రక్రియ పూర్తయిన తరువాత గృహ వినియోగదారులకు కూడా డిస్కంలు స్మార్ట్ ప్రిపెయిడ్ మీటర్లను బిగించనున్నాయి. తొలుత నగరాల్లో 500 యూనిట్లు దాటి వాడుతున్న ఇళ్లకు డిస్కంలు మీటర్లు బిగించనున్నాయి. మీటర్ల టెండర్లను మొత్తం అదానీ కంపెనీకి రాష్ట్రప్రభుత్వం కట్టబెట్టింది. తొలిదశలో 4.72లక్షల గృహ వినియోగదారులకు ప్రిపెయిడ్ మీటర్లను డిస్కంలు బిగించనున్నాయి. ఒక్కో మీటర్ ధర సుమారు రూ.11వేల చొప్పున అదానీకి ప్రభుత్వం టెండర్ కట్టబెట్టింది. ఇందులో 30శాతం సబ్సిడీ రాగా మిగిలిన భారం వినియోగదారులపై పడనుంది. సబ్సిడీ పోనూ మిగిలిన ధరను వినియోగదారుల నుంచి ఒకేసారి కాకుండా విడతాల వారీగా డిస్కంలు వసూలు చేయనున్నాయి. రూ.231.21ల చొప్పున 93నెలల పాటు వినియోగదారులపై మీటర్ల భారం మోపనున్నాయి. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం(ఆర్‌డిఎస్ఎస్)లో భాగంగా రాష్ట్రప్రభుత్వం వీటిని అమర్చనుంది. రైతులు వ్యతిరేకిస్తున్నా ఇప్పటికీ వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న సంగతి తెలిసిందే.

'అభయ' కేసులో నిందితుడికి 6 వరకు జ్యుడీషియల్ కస్టడీ

కొల్‌కతా : దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన కోల్‌కతా జూనియర్ వైద్యురాలి అత్యాచారం, హత్య (అభయ) కేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కు సెప్టెంబరు 6 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. సంజయ్‌రాయ్‌కు కూడా పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు కోర్టు నుండి సిబిఐకి అనుమతి మంజూరైంది. పది రోజులకు పైగా విధులను బహిష్కరించి సమ్మె చేస్తున్న రెసిడెంట్ డాక్టర్లకు తిరిగి విధులకు హాజరు కావాల్సిందిగా పశ్చిమ బెంగాల్ ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎన్.ఎస్.నిగమ్ విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఆరోగ్య సేవలన్నీ తీవ్రరంగా దెబ్బతిన్నాయని తెలిపారు. రాత్రి వేళల్లో పనిచేసే మహిళా డాక్టర్లకు విడిగా ఒక గది లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ ఆస్పత్రి ఆవరణలో తమకు గల భద్రతపై డాక్టర్లు, విద్యార్థులు, పోస్టు గ్రాడ్యుయేట్ ట్రెయినీలు ప్రశ్నిస్తున్నారు.

ఖరీఫ్‌కు ఎరువు కొరత

కేంద్రం తీరుతో రైతన్నకు కష్టాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

అతివృష్టి, అనావృష్టితో సేద్యం సాగని ఖరీఫ్ రైతును అదనంగా ఎరువుల కొరత కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు సాగు సాగించేందు కు సిద్ధమైన అన్నదాతలకు ఇటు ప్రభుత్వ సంస్థలు అటు ప్రైవేటు డీలర్లు ఇద్దరి వద్ద అవసరమైన ఎరువులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా యూరియాకు సమస్య వచ్చి పడింది. అక్కడక్కడ డిఎపికి కూడా కొరత ఉంది. ఎరువుల కొరత తలెత్తడానికి ఎరువుల అమ్మకాల విధానంలో కూటమి ప్రభుత్వం మార్పు చేయడం ఒక కారణమైతే ఫెర్టిలైజర్ కంపెనీల లాభాపేక్ష అంతకుమించిన పెద్ద కారణంగా చెబుతున్నారు. సహకార, ప్రభుత్వరంగంలో ఎరువుల ఉత్పత్తి సంస్థలు, ప్రైవేటు ప్రొడక్షన్ కంపెనీలు తమ లాభాల కోసం ఫలానా ఎరువు కావాలంటే తమ ఉప ఉత్పత్తులు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని లింక్ పెడుతున్నాయి. రైతులకు అవసరం ఉన్నా లేకపోయినా కంపెనీల ఒత్తిడికి గురి కావాల్సి వస్తోంది. రైతులు అందుకు విముఖత వ్యక్తం చేసిన ప్రాంతాల్లో వారికి అవసరమైన యూరియా, డిఎపి ఇత్యాది ఎరువుల సరఫరాను తగ్గించేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. రైతులకు అదనుకుకావాల్సిన ఎరువులు దొరక్క వెతుక్కుంటున్న పరిస్థితి.

కేంద్ర సర్కార్ సూత్రధారి

ఎరువుల సరఫరా, కంపెనీల అక్రమాల పై నియంత్రణ బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. కాగా తన అధీనంలో నడిచే క్రిబ్‌కో, ఇఫ్కో వంటి సంస్థలతో వాటి ఉప ఉత్పత్తులను రాష్ట్రాలకు, అక్కడి నుంచి డీలర్లకు అంటకడు తోంది. నానో యూరియా, నానో డిఎపి, సిటి కంపోస్టు, ఇతర బయో ప్రొడక్ట్స్‌ను బలవంతంగా అంటకడుతోంది. నానో యూరియాకు శాస్త్రీయత లేదని అంతర్జాతీయ శాస్త్రవేత్తల పరిశోధనల్లో అభ్యంతరాలు లేవనెత్తగా కేంద్ర ప్రభుత్వం వినిపించుకో లేదు. కేంద్ర ప్రభుత్వమే ఆ పని చేస్తుండటం తో ప్రైవేటు కంపెనీలు మరింత రెచ్చిపోతు న్నాయి. బైప్రొడక్ట్స్‌తో రైతులను దోపిడీ చేస్తున్నాయి. గత వైసిపి, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వాలు కేంద్రం మాట జవదాట కుండా నానో, బయో ఉత్పత్తులను ప్రభుత్వ సంస్థల్లో సైతం అమ్మిస్తున్నాయి. ఉప ఉత్పత్తులతో లింక్ పెట్టకపోతే కేవలం యూరియా, డిఎపి వంటి వాటిపై తమకు లాభాలు రావని, మనుగడ కష్టమని కంపెనీలు తెగేసి చెబుతున్నాయి.

పాలసీ మార్పు

వైసిపి ప్రభుత్వం ప్రైవేటు డీలర్లకు సమాంతరంగా రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె)లో కొంత మొత్తంలో ఎరువులు అమ్మించింది. ఎక్కువగా యూరియాపై ఫోకస్ పెట్టింది. కూటమి ప్రభుత్వం రాగానే ఆర్‌బికె పేరును రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కె)గా మార్చింది. ఆ కేంద్రాల్లో ఎరువుల అమ్మకాలను క్రమంగా తగ్గించి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పిఎసిఎస్)లో అమ్మేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని సగం సొసైటీలు నష్టాల్లో ఉన్నాయి. చాలా సంఘాలకు లైసెన్సులు లేవు. ఎరువులు అమ్మాలంటే లైసెన్సులతో పాటు కనీస క్వాలిఫికేషన్ కావాలన్న నిబంధన ఉంది. సదరు అర్హత కోసం పిఎసిఎస్‌ల సిబ్బందిని శిక్షణ కోసం ఢిల్లీ పంపారు. లైసెన్సులు, శిక్షణలు ముగిసే సరికి మరింత సమయం పట్టేలా ఉంది. మరో వైపు కొత్త ప్రభుత్వం అయినందున ఎరువుల సరఫరా ప్రణాళికపై పెట్టాల్సినంత దృష్టి పెట్టలేదని తెలుస్తోంది. కేంద్రం నుంచి ఎరువుల సరఫరాపై అంతగా అప్రమత్తత లేదని సమాచారం. మార్క్‌ఫెడ్‌కు ఎరువుల సరఫరా అంతంతమాత్రంగా ఉంది. బఫర్ స్టాక్స్ లేవు. దాంతోపాటు కంపెనీల 'లింక్' ఒత్తిళ్ల వలన ప్రైవేటు డీలర్ల వద్ద కూడా ఎరువులకు కృత్రిమ కొరత నెలకొంది.

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Capital & Housing Finance

సిఐఎన్ : L65910MH1984PLC032639

నమోదిత కార్యాలయం : యూనిట్ నం. 601, 6వ అంతస్తు పిరమల్ అమితీ భవనం, పిరమల్ ఆగస్త్య కార్పోరేట్ పార్క్, కామని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్ (వెస్ట్), ముంబాయి - 400 070.

శాఖ చిరునామా : దీరజ్ భాగ్, భవనం "ఎ" దిగువ మరియు 1వ అంతస్తు, యాక్సిస్ బ్యాంక్ పక్కన, మొనాలిసా భవనం ఎదురుగా, ఆగ్రా రోడ్, హరినివాస్ సర్కిల్, నౌపడ, థాణె (వెస్ట్) - 400 602.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే ది సెక్యూరిటైజేసన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద, క్రింది సంతకందారు **పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిసిహెచ్ఎఫ్ఎల్)(గతంలో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిహెచ్ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేసన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి, దిగువ రుణగ్రహీతలను (సదరు రుణగ్రహీతలు) సదరు డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మరియు ఇందు దిగువ కూడా ఇవ్వబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు. సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడిన ఏవేని ఇతర పత్రాలు/వ్రాతలతో చదువబడే రుణ ఒప్పందం క్రింద చెల్లించబడు మరియు దిగువ తేదీ నుండి చెల్లించు /రియలైజేషన్ తేదీ వరకు సదరు డిమాండ్ నో టీసులో వివరించినట్లు తదుపరి వడ్డీతోపాటు ఇందు దిగువ సూచించిన మొత్తాలను, ఈ ప్రకటన ప్రచురించబడిన 60 రోజుల్లోగా పిసిహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించవలసిందిగా మరోసారి సదరు రుణగ్రహీతలను ఇందుమూలంగా ప్రకటన ఇవ్వబడుచున్నది. రుణంను తిరిగి చెల్లించుటకుగాను హామీగా, సదరు రుణగ్రహీతలుచేత వరుసగా పిసిహెచ్ఎఫ్ఎల్‌కు దిగువ ఆస్తులు తాకట్టుపెట్టబడినవని గమనించగలరు.

రుణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఎ తేదీతో మొత్తాలు	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ
(ఎల్‌సి నం. ఎం0079999, విజయవాడ శాఖ) పాటిబల్ల శివకుమార్ (రుణగ్రహీత), విశాలి చింతపల్లి (సహ-రుణగ్రహీత 1)	25.07.2024/రూ.17,50,469/- (రూ. పదిహేడు లక్షల యాభై నాలుగు వేల నాలుగు వందల అరవై తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఎ (04.04.2024)	ఫ్లాట్ నం.201, ఆర్ఎస్ నం.88, ప్లాట్ నం.3, డోర్ నం.1-158 దగ్గర, మొదటి అంతస్తు, డిపియు రెసిడెన్సీ, ఆర్ఎస్ నం.88, అల్లూరి ఫుడ్ జంక్షన్ దగ్గర, అంబాపురం, కృష్ణా, ఆం.ప్ర.-520011.
(ఎల్‌సి నం. ఎం0079999టియు, విజయవాడ శాఖ) పాటిబల్ల శివ కుమార్ (రుణగ్రహీత) విశాలి చింతపల్లి (సహ-రుణగ్రహీత 1)	25.07.2024/ రూ.1,35,817/- (రూ. ఒక లక్ష ముప్పై ఐదు వేల ఎనిమిది వందల పదిహేడు మాత్రమే) ఎన్‌పిఎ (04.04.2024)	ఫ్లాట్ నం.201, ఆర్ఎస్ నం.88, ప్లాట్ నం.3, డోర్ నం.1-158 దగ్గర, మొదటి అంతస్తు, డిపియు రెసిడెన్సీ, ఆర్ఎస్ నం.88, అల్లూరి ఫుడ్ జంక్షన్ దగ్గర, అంబాపురం, కృష్ణా, ఆం.ప్ర.-520011.
(ఎల్‌సి నం.02400004949, విజయవాడ శాఖ) శ్రీ రాజారామ్ కన్‌స్ట్రక్షన్స్ (రుణగ్రహీత) వెంకట నాగేశ్ మల్లినేని (సహ-రుణగ్రహీత 1) వెంకట జగన్నాధ్ కోనేరు (సహ-రుణగ్రహీత 2)	25.07.2024/ రూ.1,64,44,352/- (రూ. ఒక కోటి అరవై నాలుగు లక్షల నలభై నాలుగు వేల మూడు వందల యాభై రెండు మాత్రమే) ఎన్‌పిఎ (09.01.2024)	డోర్ నం.57-14-23బి (కొత్త), డోర్ నం.57-14/22ఎ (పాత), ప్లాట్ నం.67, 1వ రోడ్, వి.వి.రావు వీధి, దుర్గా పాలి క్లినిక్ దగ్గర, పటమట, విజయవాడ, కృష్ణా (పాత), ఆం.ప్ర.-520010.
ఎల్‌సి నం.02400006543, విజయవాడ శాఖ) శ్రీ రాజారామ్ కన్‌స్ట్రక్షన్స్ (రుణగ్రహీత) వెంకట నాగేశ్ మల్లినేని (సహ-రుణగ్రహీత 1) వెంకట జగన్నాధ్ కోనేరు (సహ-రుణగ్రహీత 2)	25.07.2024/ రూ.53,73,228/- (రూ. యాభై మూడు లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల ఇరువై ఎనిమిది మాత్రమే) ఎన్‌పిఏ (09.01.2024)	డోర్ నం.57-14-23బి (కొత్త), డోర్ నం.57-14/22ఎ (పాత), ప్లాట్ నం.67, 1వ రోడ్, వి.వి.రావు వీధి, దుర్గా పాలి క్లినిక్ దగ్గర, పటమట, విజయవాడ, కృష్ణా (పాత), ఆం.ప్ర.-520010.
(ఎల్‌సి నం.హెచ్ఎల్ఎస్ఎ00002276, విజయవాడ శాఖ) బొల్లినేని అశోక్ (రుణగ్రహీత), బొల్లినేని శ్రవంతి (సహ-రుణగ్రహీత 1) బొల్లినేని నాగవర్ధిని (సహ-రుణగ్రహీత 2), బొల్లినేని రామచంద్రయ్య (సహ-రుణగ్రహీత 3)	25.07.2024/ రూ.25,73,543/- (రూ. ఇరువై ఐదు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల నలభై మూడు మాత్రమే) ఎన్‌పిఎ (04.04.2024)	డోర్ నం.2-88, డోర్ నం.820/ఎ, అసెస్మెంట్ నం.288, బ్లాక్-బి, ఫ్లాట్ నం.బి8-టి4, 3వ అంతస్తు, కలర్స్ పార్క్, అంకిరెడ్డిపాలెం, నల్లపాడు మెయిన్ రోడ్ దగ్గర, అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు, ఆం.ప్ర.-522005.
(ఎల్‌సి నం.హెచ్ఎల్ఎస్ఎ00002276టియు, విజయవాడ శాఖ) బొల్లినేని అశోక్ (రుణగ్రహీత), బొల్లినేని శ్రవంతి (సహ-రుణగ్రహీత 1) బొల్లినేని నాగవర్ధిని (సహ-రుణగ్రహీత 2), బొల్లినేని రామచంద్రయ్య (సహ-రుణగ్రహీత 3)	25.07.2024/ రూ.4,92,533/- (రూ. నాలుగు లక్షల తొంబై రెండు వేల ఐదు వందల ముప్పై మూడు మాత్రమే) ఎన్‌పిఎ (04.04.2024)	డోర్ నం.2-88, డోర్ నం.820/ఎ, అసెస్మెంట్ నం.288, బ్లాక్-బి, ఫ్లాట్ నం.బి8-టి4, 3వ అంతస్తు, కలర్స్ పార్క్, అంకిరెడ్డిపాలెం, నల్లపాడు మెయిన్ రోడ్ దగ్గర, అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు, ఆం.ప్ర.-522005.
(ఎల్‌సి నం.06600001895, రాజమండ్రి శాఖ) మల్లేశ్వర రావు మైలపల్లి (రుణగ్రహీత), పుణ్యవతి మైలపల్లి (సహ-రుణగ్రహీత 1)	25.07.2024/ రూ.7,90,828/- (రూ. ఏడు లక్షల తొంబై వేల ఎనిమిది వందల ఇరవై ఎనిమిది మాత్రమే) ఎన్‌పిఎ (09.06.2024)	ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-2, రెండవ అంతస్తు, సాయి ఎంక్లేవ్, ప్లాట్ నం.54, అభినంద స్కూల్ రోడ్, పటేల్ నగర్, రైల్వే స్టేషన్ దగ్గర, రామవరపాడు గ్రామం, కృష్ణా, ఆం. ప్ర.-521108.

ఒకవేళ సదరు రుణగ్రహీతలు పై చెప్పినట్లుగా పిసిహెచ్ఎఫ్ఎల్ కు చెల్లింపులుచేయుటలో విఫలం చెందినట్లైతే, పిసిహెచ్ఎఫ్ఎల్ అనుసది, సదరు రుణగ్రహీతల పూర్తి బాధ్యతపై, చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్ పై చర్యలను తీసుకొంటుంది. పిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా, పై చెప్పిన ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధాలలో బదిలీచేయుట నుండి చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేదింపబడినారు. ఇందు దిగువ సదరు చట్టం లేదా రూల్స్ యొక్క నియమాలపై ఏవేని వివేదాలు లేదా అతిక్రమణలు కలిగిన ఎవరైనా వ్యక్తి, చట్టం క్రింద ఇవ్వబడినట్లుగా జైలు శిక్ష మరియు / లేదా జరిమానాకు బాధ్యులగుదురు.

తేది : 24.08.2022
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

సం/- (అధీకృత అధికారి)
పిరమల్ క్యాపిటల్& హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

అనిల్ అంబానీపై ఐదేళ్లు నిషేధం

- రూ.25 కోట్ల జరిమానా
- మరో 24 సంస్థలపైనా సెబీ వేటు

ముంబయి : ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ అవినీతిపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) ఎట్టకేలకు చర్యలు తీసుకుంది. స్టాక్ మార్కెట్ల నుంచి ఆయన్ను ఐదేళ్ల పాటు నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్ఎఫ్ఎల్)లో నిధుల మళ్లింపుపై శుక్రవారం అనిల్ అంబానీతో పాటు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ మాజీ అధికారులపై కూడా సెబీ చర్యలు చేపట్టింది. వీరితో పాటు మరో 24 సంస్థలపై ఐదేళ్ల నిషేధాన్ని విధించింది. పైగా అనిల్ అంబానీకి రూ.25 కోట్ల జరిమానా విధిస్తూ సెబీ నిర్ణయం తీసుకుంది. ఏ లిస్టెడ్ కంపెనీలోనైనా డైరెక్టర్ లేదా కీ మేనేజిరియల్ పర్సనల్ (కెఎంపి) లేదా మార్కెట్ రెగ్యులేటర్ వద్ద నమోదైన మధ్యవర్తి పొజిషన్ సహా సెక్యూరిటీస్ మార్కెట్‌లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనకుండా ఐదేళ్లపాటు అంబానీపై నిషేధం ప్రకటించింది. లిస్టెడ్ కంపెనీలో డైరెక్టర్ పోస్టు నుంచి కూడా ఆయన్ను తప్పించింది. రిలయన్స్ హోం ఫైనాన్స్‌ను సైతం సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆరు నెలలపాటు పాటు నిషేధించడంతోపాటు రూ.6 లక్షల జరిమానా విధించింది. ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన మరికొన్ని సంస్థలపై రూ.25 కోట్ల జరిమానాకు ఆదేశించింది. అక్రమంగా రుణాలు పొందడం లేదా రుణాలు జారీ అయ్యేందుకు సహకరించినందుకు గానూ వాటిపై చర్యలు తీసుకుంది. 2022లోనూ సెబీ వీరందరిపై నిషేధం విధించడం గమనార్హం.

రుణాల రూపంలో ఆర్‌హెచ్ఎఫ్ఎల్ నిధులు మళ్లింపు

మొత్తం 222 పేజీలతో సెబీ రిపోర్టును విడుదల చేసింది. ఆ వివరాలు.. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్ఎఫ్ఎల్ నిధులను మళ్లించారు. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారు. ఆర్ఎఫ్‌హెచ్ఎల్ డైరెక్టర్ల బోర్డు నిలువరించే ప్రయత్నం చేసినా, యాజమాన్యం పట్టించుకోలేదు. అనిల్ అంబానీ ఒత్తిడితోనే కీలక అధికారులు నిబంధనలను అతిక్రమించడంతో పాటుగా అవినీతికి పాల్పడ్డారు. ఇతర సంస్థలు నిధుల గ్రహీతలుగా లేదా మళ్లింపునకు మధ్యవర్తిగా వ్యవహరించాయని విచారణలో తేలింది. ఈ రుణాలు పొందిన చాలా కంపెనీలు తిరిగి చెల్లించటంలో విఫలమయ్యాయి. ఆర్ఎఫ్‌హెచ్ఎల్ దివాలా తీసింది. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం దివాలా పరిష్కార ప్రణాళికకు వెళ్లడంతో పబ్లిక్ వాటాదారుల పరిస్థితి దుర్భరంగా మారింది. '2018లో కంపెనీ షేరు ధర రూ.59.60గా ఉండగా.. 2020 నాటికి కంపెనీ మోసం బయటపడింది. షేరు విలువ రూ.0.75కు పడిపోయింది. ఇప్పటికీ తొమ్మిది లక్షల మంది వాటాదారులు నష్టాలతో కొనసాగుతున్నారు." అని సెబీ తన నివేదికలో పేర్కొంది.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ చిరునామా : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు - 560 068

దిగువ సంతకందారుడు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు / రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ / లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది / డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	నిలోఫర్ సయ్యద్ / సయ్యద్ ఉమర్ అలీ / LBCKT00003246089	**ఆస్తి యొక్క షెడ్యూల్ "ఏ" :** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ లిమిట్స్, బ్లాక్ నెం.3, పురుషోత్తమపట్నం గ్రామం, సర్వే నెం.159, సమీప పాత డోర్ నెం.3-233, కొత్త డోర్ నెం.3-383, మరియు అధిరామ నివాస అపార్ట్‌మెంట్‌ల పేరు మరియు శైలితో కలదు. సరిహద్దులుగా: తూర్పు: మునిసిపల్ బజార్-117 అ.లు, దక్షిణం: ఇల్లు కందిమల్ల అశోక్-90.6 అ.లు, పడమర: మున్సిపల్ బజార్-116.6 అ.లు, ఉత్తరం: మున్సిపల్ బజార్-90.6 అ.లు. ఈ సరిహద్దుల పరిధిలో 1177.22 లేదా 988.85 చ.మీ.ల విస్తీర్ణపు స్థలంఓ 60 చ.గజాలు లేదా 54.86 చ.మీ.ల విడదీయలేని మరియు పేర్కొనబడని విస్తీర్ణం. **షెడ్యూల్-"బి" :** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉప జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ లిమిట్స్, బ్లాక్ నెం.3, పురుషోత్తమపట్నం గ్రామం, సర్వే నెం.159, సమీప పాత డోర్ నెం.3-233, కొత్త డోర్ నెం.3-383, మరియు అధిరామ నివాస అపార్ట్‌మెంట్‌ల పేరు మరియు శైలిలోని నాల్గవ అంతస్తులోగల ఫ్లాట్ నెం.504 మొత్తం. సరిహద్దులుగా: తూర్పు: కారిడార్, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఒపెన్ టు స్కై. ఈ సరిహద్దులోపు ఫ్లాట్ నెం.504 యొక్క విడదీయబడని మరియు పేర్కొనబడని మరియు 1750చ.అ.లలో నిర్మించినది. అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్సింగ్‌లతో. లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 21.08.2024	07/03/2024 Rs. 48,83,363.00/-	గుంటూరు

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు) / హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది : ఆగష్టు 23, 2024, ప్రదేశం : గుంటూరు

అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

బదిలీల సమాచారం కోసం ఫోన్ నెంబర్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి సాంకేతిక అంశాలపై అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు ఆ శాఖ ప్రత్యేకంగా సెల్ నెంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. జిఎస్‌డబ్ల్యుఎస్ డైరెక్టరు కార్యాలయంలో 7981927494, 8309961905 నెంబర్లకు సంప్రదించాలని ఆ శాఖ పేర్కొంది. ఆయా ఫోన్ నెంబర్లు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బదిలీలకు సంబంధించి శుక్రవారం మార్గదర్శకాలను ఆ శాఖ విడుదల చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో సెక్రటరీలుగా పనిచేస్తున్న ఉద్యోగులు బదిలీల కోసం ఆన్‌లైన్‌లో ఈ నెల 28లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. నోటీసు బోర్డుల్లో సంబంధిత హోదాల కింద ఖాళీలను పూర్వపు జిల్లాల కలెక్టర్లు జాబితాను ప్రచురించాలి. ప్రాధాన్యత ప్రకారం దరఖాస్తులను వర్గీకరణ చేస్తారు. మెరిట్ ర్యాంకు ఆధారంగా సీనియారిటీ ప్రకారం భర్తీ చేస్తారు. అపాయింటింగ్ అథారిటీ అనుబంధంలో పొందుపరిచిన ఎస్‌ఒపి ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. ఆగస్టు 31 కంటే ముందే వారికి పోస్టింగులు ఇవ్వాలి. అపాయింటింగ్ అథారిటీలు పరిపాలనా అవసరాల రీత్యా ఏదైనా గ్రామం/వార్డు కార్యకర్తలను బదిలీ చేయొచ్చు. గ్రామ, వార్డు సెక్రటేరియట్‌లోని ఉద్యోగి తప్పుడు సమాచారం/పత్రాలు సమర్పించినట్లయితే వారిపై క్రమశిక్షణ చర్యలతోపాటు క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటారు. ఐటిడిఎ ప్రాంతాలతో పాటు వెనుకబడిన ప్రాంతాలు భర్తీ చేసేటప్పుడు పెద్ద సంఖ్యలో ఖాళీలకు ప్రాధాన్యత ఇవ్వబడును. రెండేళ్లకుపైగా ఐటిడిఎ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు వారు ఎంచుకున్న స్టేషన్‌కు బదిలీ చేయొచ్చని, ఉద్యోగుల్లో సీనియారిటీకి ప్రాధాన్యత ఇవ్వాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఐటిడిఎ ప్రాంతాల్లో పోస్టింగ్ కోసం కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. 50 ఏళ్ల కంటే తక్కువ వయసు కలిగి ఉండాలి. ఐటిడిఎలో గతంలో పనిచేయని ఉద్యోగులు వారి సర్వీసును పరిగణనలోకి తీసుకుని బదిలీలు కోసం వారిని గుర్తించాలి.

అంబేద్కర్ విగ్రహ ఆవరణ అభివృద్ధి

- కెవిపిఎస్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడ నగరంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవరణను అభివృద్ధి చేయాలని కెవిపిఎస్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి కె కన్నబాబుకు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. విగ్రహం వద్ద నిరంతరం వాటర్ ఫౌంటెన్‌లు, లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆ ప్రాంతంలో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణం విగ్రహం కింది భాగంలోని ఆడిటోరియం నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. విగ్రహం నిర్వహణ కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాలతో ఒక కమిటీని వేయాలని విజ్ఞప్తి చేశారు.

అక్రమ లే అవుట్లపై చర్యలు: మంత్రి నారాయణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, మున్సిపాలిటీలలోని అక్రమ లే అవుట్లపై కఠినంగా వ్యవహరించాలని మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ ఆదేశించారు. శుక్రవారం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ లే అవుట్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అక్రమ లే అవుట్‌లో వున్న కాలనీల్లో ఎలాంటి మౌలిక సదుపాయాలూ వుండవనే అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అర్బన్ అథారిటీలతో ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టరు విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఇఎన్‌సి గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

కార్పొరేట్ ఆఫీసు: "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు.వి.క. ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. శాఖా కార్యాలయం: ఇంటి నం.6-9-23, వార్డు 3, 9వ లైన్, 2వ అంతస్తు, అరండల్‌పేట, గుంటూరు-522002.

రూల్ 8(1) క్రింద స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మెసర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ఇందు తదుపరి 'చట్టం'గా పిలువబడును క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు, ఎవరి పేర్లయితే కాలం (సి)లో సూచించిన తేదిన దిగువ కాలం (బి) లో పేర్కొన్న పేర్లగల రుణగ్రహీతలకు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలం (డి)లో గుర్తించిన బకాయి మొత్తాలను దానిపై వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు దాని క్రింద రూపొందించిన రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని కాలం (ఎఫ్)లో పేర్కొన్న సదరు తేదీలపై ఇందు దిగువ కాలం (ఇ)లో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టబడిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, దిగువ కాలం (ఇ)లో పేర్కొన్న ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు అట్టి లావాదేవీలును కాలం (డి)లో పేర్కొన్న మొత్తాలును వడ్డీ మరియు ఇతర చార్జీలతోపాటు మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కు చెల్లించుటకులోబడి లావాదేవీలు జరుపుకొనుట ఉంటుంది.

రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది. మొత్తం బకాయితో పాటు అన్నీ ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో అమ్మకం నోటీసుకు ముందు చెల్లించవలెను.

క్ర. సం. [A]	రుణగ్రహీత పేరు మరియు చిరునామా మరియు రుణ ఖాతా నం. [B]	[illegible] [C]	బకాయి మొత్తం [D]	[illegible] [E]
1	లోన్ అకౌంట్ నం.: HE01GUN00000019176 1. చిన్న మస్తాన్‌వలి షేక్ (దరఖాస్తుదారు), 2. ఖాసీంబీ షేక్ (సహ దరఖాస్తుదారు), ఇరువురి నివాసం : డో.నం.8-50, మోతదాక, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522016. 3. నాజ్ ట్రేడర్స్ (సహ దరఖాస్తుదారు), డో.నం.7/61, గుడి వద్ద, మోతదాక, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522016.	23-04-2024	23/04/2024 నాటికి రూ. 20,65,079/- మరియు దానిపై వడ్డీ.	20-08-2024

స్థిరాస్తి వివరణ : అంశం నం.1 : షెడ్యూల్-బి, అంశం నం.1 : గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట ఉపజిల్లా, నరసరావుపేట మున్సిపల్ పరిధి, షాలెం నగర్, ప్రకాష్ నగర్, కొత్త వార్డు 12, బ్లాక్ నం.1/27, టి.ఎస్.నం.1787/1, తేదీ : 20.10.2016 నరసరావుపేట ఎస్.ఆర్.డి., సీలు శ్రీనివాసరావు రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నం.15111/2016, డో.నం.12-1-33 విస్తీర్ణం 160-44 చ.గ.లు. ఆర్‌సిసి దాబా. ఉన్న హద్దులు : తూర్పు : సీల్ అడము సైట్ షెడ్యూల్ఎ కొంత మేరకు మరియు సీలు శ్రీనివాసరావు అంశం-2 ఉమ్మడి గోడ 38 అ.లు., దక్షిణం : అమృతం సైట్ మరియు సీలు శ్రీనివాసరావు సొంత గోడ 38 అ.లు., పడమర : సీలు శ్రీనివాసరావు మరలా సైట్ సొంత గోడ 38 అ.లు., ఉత్తరం : దేగల ప్రేమ్‌రాజు లూథర్ సైట్ 38 అ.లు.

షెడ్యూల్ : 2 : అంశం 2 : షెడ్యూల్-బి అంశం 2 : గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట ఉపజిలాల, ప్రకాష్ నగర్, షాలెం నగర్, నరసరావుపేట మున్సిపల్ పరిధి, తేది : 20.10.2016న నరసరావుపేట ఎస్.ఆర్.ఓ. వద్ద సీలు శ్రీనివాసరావుకు చెందిన రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నం.15111/2016, కొత్త వార్డు 12, బ్లాక్ నం.1/27, టి.ఎస్.నం.1787/1, డో.నం.12-1-33 ఆర్‌సిసి దాబా విస్తీర్ణం 80-22 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : మున్సిపల్ బజార్ 12-8 అ.లు., దక్షిణం : అమృతం ఇంటి సైట్ 57 అ.లు., పడమర : సీలు శ్రీనివాసరావు 1వ అంశం సైట్ 12-8 అ.లు., ఉత్తరం : షెడ్యూల్ ఎ సీలు ఆదం ఇంటి సైట్ 57 అ.లు.

షెడ్యూల్ 3 : అంశం 3 : గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., నరసరావుపేట ఉపజిలాల, ప్రకాశ నగర్, షాలెం నగర్, నరసరావు పేట మున్సిపల్ పరిధి, తేది : 20.10.2016న నరసరావుపేట ఎస్.ఆర్.ఓ.వద్ద సీలు శ్రీనివాసరావుకు చెందిన పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నం.15111/2016, కొత్త వార్డు 12, బ్లాక్ నం.1/27, టి.ఎస్.నం.1787/1, డో.నం.12-1-33 ఆర్‌సిసి దాబా విస్తీర్ణం 63-33 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : మున్సిపల్ రోడ్డు 8 అ.లు., దక్షిణం : షెడ్యూల్ ఎ సైట్ 57 అ.లు., పడమర : సీలు శ్రీనివాసరావు 1వ అంశం సైట్ 12 అ.లు, ఉత్తరం : దేగల ప్రేమ్‌రాజు సైట్ 57 అ.లు.

తేది: 24-08-2024 ప్రదేశం: గుంటూరు

సం/- అధీకృత అధికారి, మెసర్స్.చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 6వ అంతస్తు (లెవెల్ 2), భవనం నం.క్యూ2, అవురం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘంసోలి, నవి ముంబై-400710.

స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన మెసెర్స్.శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తో విలీనం అయింది, తదుపరి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో తేది : 30.11.2022 దీని ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (సదరు రూల్స్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించమని రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా దిగువసంతకందారు అతని అధికారాలను నిర్ణయించి అధ్యాయనం చేస్తూ రూల్ 8 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్తిని 23 అగస్టు, 2024వ తేదీన స్వాధీనపరుచుకున్నాడు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం
1. ఎస్.ఉమా మహేశ్వరరావు, తండ్రి. సుబ్బారావు, నివాసం : హౌ.నం.19-28/1, భారత్ టాకీస్ సెంటర్, నందిగామ, కృష్ణాజిల్లా, ఎ.పి.-521185... రుణగ్రహీత నం.1. 2. శ్రీమతి. ఎస్.పద్మజ, భర్త. ఎస్.ఉమా మహేశ్వరరావు, నివాసం : హౌ.నం.19-28/1, భారత్ టాకీస్ సెంటర్, నందిగామ, కృష్ణాజిల్లా, ఎ.పి.-521185... సహ రుణగ్రహీత/హామీదారులు నం.1, 3. ఎ.చిరంజీవి, తండ్రి. నాగభూషణం, నివాసం : డో.నం.16-28/1, రామాలయం వీధి, నందిగామ, కృష్ణాజిల్లా, ఎ.పి.-521185...సహ రుణగ్రహీత/హామీదారులు నం.2	రూ.1,29,62,104/- (ఒక కోటీ ఇరవై తొమ్మిది లక్షల అరవై రెండు వేల ఒక వందా నాలుగు రూపాయలు మాత్రమే)

MDHR1TF1602290003 - స్థిరాస్తి వివరణ : (ఆస్తి హక్కుదారు పేరు : ఎస్. ఉమా మహేశ్వరరావు తో డాక్యుమెంట్ నం.1308/2016 : నందిగామ గ్రామ పంచాయతీ బ్లాక్ నం.19 లో ఉన్న ఆర్‌సిసి భవనం బేరింగ్ నం. 19-17 (పాత) 19-26 (కొత్త) తో విద్యుత్ సర్వీస్ నంబరు 995 తో నిర్మించబడిన ఎస్‌వై.నం.522/3 యొక్క సైట్‌లో 60.00 చ.గ.లు. హద్దులు : తూర్పు : ఉమ్మడి గొంది, పడమర : సముద్రాల సురేష్ షాప్, ఉత్తరం : ఉమ్మడి గొంది, దక్షిణం : రోడ్డు.

పైన పేర్కొన్న స్థిరాస్తి ఎస్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోబడిందని సాధారణ ప్రజలకు ఇక్కడ పెద్ద ఎత్తున నోటీసు ఇవ్వడమైనది మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా ఎస్‌ఎఫ్‌ఎల్ యొక్క వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఈ నోటీసులో సూచించబడిన పైన పేర్కొన్న ఏదైనా సెక్యూర్డ్ అసెట్స్‌తో అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా ఈ నోటీసు బదిలీని స్వీకరించకూడదు.

ప్రదేశం : నందిగామ తేది : 23.08.2024

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నిరసన పౌరుని ప్రాథమిక హక్కు

- తేల్చి చెప్పిన కొల్‌కతా హైకోర్టు
- 27న నిరసన యాత్రకు అనుమతి

కోల్‌కతా: మహిళా డాక్టర్‌ను అత్యాచారం చేసి, చంపేసిన క్రూరమైన ఘటనకు నిరసనగా బెంగాల్ రాష్ట్ర సచివాలయానికి జరపతలపెట్టిన నిరసన యాత్రను అనుమతిస్తూ కలకత్తా హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుని అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కు అని సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన వివిధ తీర్పులను హైకోర్టు ధర్మాసనం ఈ సందర్భంగా ఉటంకించింది. ఆగస్టు 27న పౌర సమాజం జరపతలపెట్టిన రాష్ట్ర సచివాలయ దిగ్బంధనాన్ని నిషేధించాలంటూ శిబ్‌పూర్ వాసి, న్యాయవాది వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. శాంతియుత నిరసనలు పౌరుని ప్రాథమిక హక్కు దీనిని అడ్డుకోజాలం అని న్యాయమూర్తి హరీష్ టాండన్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ తోసిపుచ్చింది. ఆగస్టు9న జరిగిన అమానవీయ ఘటనపై రాష్ట్రంలోను, దేశంలోను శాంతియుతంగా నిరసన ర్యాలీలు జరుగుతున్న విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. ఈ కేసును సుమోటోగా విచారణకు తీసుకున్న సుప్రీం కోర్టు పౌర సమాజం చేపట్టే శాంతియుత నిరసనలపై బెంగాల్ ప్రభుత్వం సంయమనం పాటించాలని హితవు పలికింది.

బెంగాల్ సిపిఎం రాష్ట్ర కమిటీ ఈ తీర్పును స్వాగతించింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం మీడియాతో మాట్లాడుతూ, నిరసన ర్యాలీలను అడ్డుకోవడానికి మమత బెనర్జీ ప్రభుత్వం ముందస్తు అరెస్టులు, నిర్బంధానికి పాల్పడుతోందని విమర్శించారు. శనివారం లాల్ బజార్ నుండి జరపతలపెట్టిన నిరసన ప్రదర్శనను యథావిధిగా నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ వేధింపులను లెక్క చేయకుండా విద్యార్థులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో ఈ నిరసనలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సిపిఎం, సిపిఐ, వైసిపి నేతలపై కేసు కొట్టివేత

2016లో అంగన్‌వాడీ ఉద్యోగుల ఆందోళనకు మద్దతు తెలిపినందుకు కేసు

ప్రజాశక్తి- విజయవాడ

తమ సమస్యలపై ఆందోళన నిర్వహించిన అంగన్‌వాడీలకు మద్దతు తెలిపిన సిపిఎం, సిపిఐ, వైసిపి నేతలపై మోపిన కేసును విజయవాడ 3వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2016లో సిఐటియు నేతృత్వంలో విజయవాడలోని అప్పటి సిఎం క్యాంపు కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన 16 మంది సిపిఎం, సిపిఐ, వైసిపి నాయకులు, కార్యకర్తలపై అప్పటి టిడిపి ప్రభుత్వం సెక్షన్లు 141, 341, 353 ఆర్/డబ్ల్యు 149 ఐకెన్డ్ యు/ఎస్ 32 ఆఫ్ ఐపిసి కింద కేసులు నమోదు చేసింది. 25 వాయిదాలతో ఎనిమిదేళ్లపాటు విచారణ సాగింది. ఈ కేసులో సిపిఎం పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, అప్పటి వైసిపి నేత, నేడు టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా ఉన్న కొలుసు పార్థసారథి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర నాయకులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ రాష్ట్ర నాయకులు ఓబులేసు తదితర నేతలు ఉన్నారు. పూర్వాపరాలను పరిశీలించిన తర్వాత ఈ కేసును కొట్టివేస్తూ 3వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి తీర్పు చెప్పారు. నేతల తరపున ప్రముఖ న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్, ఎస్.రమేష్ బాబు, ముప్పా హర్షిత వాదించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదారులు & భవనముల శాఖ

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

'ఇ' నిట్ నం.12/ఎస్ఇ/ఆర్ అండ్ బి/ఎలెక్/విజెఎ/2024-25, తేదీ : 22.08.2024

పని పేరు : గుంటూరు జిల్లాలోని ఉండవల్లి వద్ద గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నివాసం వద్ద ఇప్పటికే ఉన్న సిసిటివి సిస్టమ్‌లో అదనపు కెమెరాల కేటాయింపు. అంచనా విలువ : రూ.64,82,782/-, టెండర్ రసీదు కొరకు చివరి తేదీ/సమయం : 30.08.2024, @ మ.12.30 గం. తదుపరి వివరాలకు www.apeprocurement.gov.in సందర్శించండి. ఫోన్ : 9491086699.

సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, ఆర్ అండ్ బి, విద్యుత్ సర్కిల్, ఎ.పి. హెడ్‌క్వార్టర్స్, విజయవాడ

DIPRNo.13930/CL/ADVT/1/1/2021-22

విక్రమసింఘే దోషి

- శ్రీలంక సుప్రీం కోర్టు రూలింగ్

కొలంబో : స్థానిక ఎన్నికలను ఏడాదికి పైగా నిర్వహించకుండా జాప్యం చేయడం ద్వారా చట్టవిరుద్ధంగా వ్యవహరించారన్న కేసులో శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను దోషిగా ఆ దేశ అత్యున్నత న్యాయస్థానం తేల్చింది. అధ్యక్షుడిగా ఉన్నందున ఆయనకు గల ప్రత్యేక రక్షణల వల్ల ఈ తీర్పు వల్ల ఎలాంటి చట్టపరమైన పర్యవసానాలు ఉండకపోవచ్చు. కానీ, వచ్చే నెలలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నందున ఓటర్ల తీర్పుపై తప్పక ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. 2023 మార్చిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కావాల్సిన నిధులు విడుదల చేయడంలో విక్రమసింఘే విఫలమయ్యారని ఐదుగురు సభ్యుల సుప్రీం కోర్టు ధర్మాసనం గురువారం ఏకగ్రీవంగా తీర్పు చెప్పింది. స్థానిక ఎన్నికలు వాయిదా పడినందున, సెప్టెంబరు 21న జరిగే ఎన్నిక ఈ ప్రభుత్వ మొదటి ఎన్నికలు కానున్నాయి. విక్రమసింఘే ఈఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ప్రత్యర్థుల నుండి గట్టి సవాలు ఎదుర్కొంటున్నారు.

బడ్జెట్ కసరత్తు వేగవంతం

- హడావుడి పడుతున్న శాఖలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వార్షిక బడ్జెట్‌పై శాఖల్లో కసరత్తు వేగవంతం అవుతోంది. ఇన్నాళ్లూ కేవలం ఓట్ ఆన్ అక్కౌంట్‌తోనే ముందుకు సాగుతున్న శాఖలు ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాయి. గత ప్రభుత్వం శాసనసభలో ప్రతిపాదించిన బడ్జెట్‌ను సమూలంగా మార్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొనడం, అన్ని శాఖలకు కొత్త అధికారులు రావడంతో ప్రతిపాదనలు కూడా కొత్తగా సిద్ధం చేయాలని నిర్ణయించారు. ప్రధానంగా ఈ మార్పులు సంక్షేమం, ఇంజనీరింగ్ శాఖల్లోనే ఎక్కువగా ఉంటున్నాయని ఆర్థికశాఖ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. 2.86 లక్షల కోట్లకు గత ప్రభుత్వ హయాంలో బడ్జెట్‌ను ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఇందులో సింహభాగం సంక్షేమ పథకాలకే రెవెన్యూ పద్దు ద్వారా ఖర్చు చేయాలని ప్రతిపాదించారు. ప్రస్తుత ప్రభుత్వం పెట్టుబడి వ్యయానికి కూడా భారీగానే ఖర్చు చేయాలని భావిస్తుండడంతో ఆ దిశగా కూడా బడ్జెట్‌లో మార్పులు చేయాల్సి వస్తోందని ఆర్థికశాఖ అధికారులు అంటున్నారు. అందుకే పెట్టుబడి వ్యయం ఎక్కువగా ఉండే శాఖలపై వత్తిడి పెరుగుతోంది. ప్రధానంగా 12 నుంచి 15 శాఖల వరకు పెట్టుబడి వ్యయం చేయాల్సిన శాఖలు ఉన్నాయని అధికారులు అంటున్నారు. ఇందులో వ్యవసాయం, ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖ, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, వైద్య ఆరోగ్యం, ఇంధనశాఖ, గృహనిర్మాణశాఖ, పరిశ్రమలు, మున్సిపల్, పట్టణాభివృద్ధి వంటి కీలక శాఖలు ఉన్నాయి. ఈ శాఖల ప్రతిపాదనలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే ఆయా శాఖల కార్యదర్శులకు, శాఖాధిపతులకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సూచనలు వెళ్లినట్లు తెలిసింది.

బ్యాంక్ ఆఫ్ ఇండియా

Bank of India Relationship beyond banking

అరండల్‌పేట బ్రాంచి, డి.నెం.4-12-40, పి.యస్.కాంప్లెక్స్, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007. ఫోన్: 0863-2271005

అనుబంధం-IV [రూల్-8(1) చూడండి]

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోగా **బకాయిమొత్తము రూ.9,62,017.07 (అక్షరాల తొమ్మిది లక్షల అరవై రెండు వేల పదిహేడు రూపాయలు మరియు ఏడు పైసలు మాత్రమే) + 26.03.2023 తేదీనుండి @ 11.25% పి.ఎ.** చొప్పున వడ్డీ తిరిగి చెల్లించవలసిందిగా **ఋణగ్రహీతలు:** మెస్సర్స్ శివ సాయి ట్రేడర్స్ తరపున **యజమాని: శ్రీ కాజా అంకబాబు, తండ్రి: శంకరరావు మరియు హామీదారు: శ్రీమతి కాజు ఉషా** వారిని కోరుతూ **ది.29.02.2024 తేదీ గల డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **21 ఆగస్ట్ 2024న స్వాధీనం చేసుకున్నా**రని ఋణగ్రహీతకు / హామీదారుకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **రూ.9,62,017.07 (అక్షరాల తొమ్మిది లక్షల అరవై రెండు వేల పదిహేడు రూపాయలు మరియు ఏడు పైసలు మాత్రమే) + 26.03.2023 తేదీనుండి @ 11.25% పి.ఎ.** చొప్పున వడ్డీ కోసం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించు కొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విన్నవించటమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, పెదకాకాని గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం. 559/2, డోర్ నెం.4-49 నందు బహుమతి దస్తావేజు ప్రకారము **శ్రీ కాజా అంకబాబు, తండ్రి: శ్రీ శివశంకరరావు పేరునగల** 97 చ॥గ॥ విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు:** దాత (లేటు) కాజా నాగ మల్లేశ్వరికి చెందిన ఆస్తి - 66 లింకులు; **దక్షిణం:** బావి పోరంబోకు - 32 లింకులు; **పడమర:** దానబోయిన అంకమ్మరావుకు చెందిన ఆస్తి - 66 లింకులు; **ఉత్తరం:** పంచాయతీ బజారు- 32 లింకులు.

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, పెదకాకాని గ్రామపంచాయతీ & గ్రామము, డి.నెం. 559/2 నందు పెదకాకాని పార్టీషన్ దస్తావేజు ప్రకారము **శ్రీ కాజా అంకబాబు, తండ్రి: శ్రీ శివశంకరరావు పేరునగల** 46¼ చ॥గ॥ లేదా 38.67 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి భవనము మరియు ఎసిసి షీట్ షెడ్‌నకు సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు:** కాజా సతీష్‌కుమార్ యొక్క "సి" షెడ్యూలు ఆస్తి - 35.9 అ॥; **దక్షిణం:** దానబోయిన నాగరాజుకు చెందిన ఆస్తి - 12.0 అ॥; **పడమర:** కాజా అంకబాబుకు చెందిన ఆస్తి - 35.09 అ॥; **ఉత్తరం:** పంచాయతీ బజారు- 11.0 అ॥.

తేది: 21-08-2024, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

థాయిలాండ్‌లో మంకీపాక్స్

ఆసియాలోనే మొదటి కేసు

బ్యాంకాక్ : ఆసియాలోనే మొట్టమొదటగా మంకీపాక్స్ కేసు థాయిలాండ్‌లో నమోదయింది. ఈ విషయాన్ని థాయిలాండ్ ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆఫ్రికా నుండి ఇక్కడకు వచ్చిన రోగిలో ఈ వైరస్ బయటపడింది. ఈ నెల 14న బ్యాంకాక్‌లో ఆ రోగి దిగాడని, వెంటనే మంకీపాక్స్ లక్షణాలు వుండడంతో ఆస్పత్రికి పంపామని సంబంధిత వర్గాలు తెలిపాయి. 66ఏళ్ళ ఆ యురోపియన్‌పై నిర్వహించిన పరీక్షల్లో ఎంపాక్స్ క్లేడ్ 1బి సోకినట్లు నిర్ధారించబడిందని వ్యాధి నియంత్రణా విభాగం అధికారులు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థకు కూడా ఈ విషయాన్ని తెలియచేసినట్లు చెప్పారు. ఆ రోగికి దగ్గరగా వున్న మరో 43మందిని కూడా పర్యవేక్షణలో పెట్టామని, ఇప్పటివరకు వారికెలాంటి లక్షణాలు లేవని చెప్పారు. అయినా 21 రోజుల పాటు పర్య వేక్షణలో వుంచనున్నట్లు తెలిపారు. 42 ముప్పు దేశాల నుండి థాయిలాండ్‌కు వచ్చినవారెవరైనా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అధికారులు కోరారు. ఆఫ్రికాలో ముఖ్యంగా కాంగో, బురుండి, కెన్యా, ర్వాండా, ఉగాండాల్లో మంకీపాక్స్ కేసులు, మరణాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డబ్ల్యుహెచ్‌ఒ దీన్ని అత్యవసర ఆరోగ్య పరిస్థితిగా ప్రకటించింది.

బిమ్స్‌టెక్ సదస్సు వాయిదా

బ్యాంకాక్ : వచ్చే నెల్లో తాను ఆతిథ్యం ఇవ్వాల్సిన బిమ్స్‌టెక్ సదస్సును థాయిలాండ్ వాయిదా వేసింది. కొత్త ప్రభుత్వం ఏర్పడేవరకు దీనిపై నిర్ణయం తీసుకోలేమని విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం తెలిపింది. థాయిలాండ్‌లో ప్రస్తుతం తాత్కాలిక ప్రభుత్వం వుంది. గత వారం ప్రధాని శ్రేట్టా తవిసిన్ ప్రభుత్వాన్ని కోర్టు రద్దు చేసింది. ఆ స్థానంలో వచ్చిన పెటొంగ్‌టన్ షినవ్రత ఇంకా తన కొత్త కేబినెట్‌ను ప్రకటించాల్సి వుంది. సెప్టెంబరు 3,4 తేదీల్లో బ్యాంకాక్‌లో ఈ సదస్సు జరగాల్సి వుంది. బిమ్స్‌టెక్‌లో థాయిలాండ్, భారత్, మయన్మార్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, భూటాన్‌లు వున్నాయి. రెండేళ్లకోసారి ఈ దేశాల నేతలు సమావేశమవుతారు.

మోడీ ద్రోహానికి స్మారకచిహ్నంలా ఉపాధిహామీ

- ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రస్తుత స్థితి గ్రామీణ భారతదేశానికి ప్రధాని మోడీ చేసిన ద్రోహానికి సజీవ స్మారక చిహ్నంగా ఉందని, ఏడు కోట్ల మంది అర్హులను తొలగించారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఈ మేరకు పోస్ట్ చేశారు. '13.3 కోట్ల మంది ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ చట్టంపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. మోడీ ప్రభుత్వం తక్కువ వేతనాలు ఇవ్వడంతోపాటు, పనిదినాలను తగ్గిస్తోంది. జాబ్ కార్డులను తొలగిస్తోంది. టెక్నాలజీ ముసుగులో, ఆధార్ వంకతో కేంద్ర ప్రభుత్వం ఏడు కోట్ల మంది కార్మికుల జాబ్ కార్డులను తొలగించింది. దీంతో వీరంతా ఈ పథకానికి దూరమయ్యారు' అని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. గత పదేళ్లలో ఈ ఏడాది పథకానికి కనిష్టంగా నిధుల్ని కేటాయించిందని విమర్శించారు. 'ఈ పథకం కింద చెల్లించే రోజువారీ వేతనాలు సరిపోవని ఇటీవలి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదిక పేర్కొంది. 2014 నుండి ఉత్తరప్రదేశ్‌లో రోజువారీ వేతన రేటు సంవత్సరానికి కేవలం 4 శాతం మాత్రమే పెరిగింది. నేడు కార్మికుడు రోజుకు సగటున రూ.213 సంపాదిస్తున్నాడు. జాతీయ కనీస వేతనం రోజుకు రూ.400 అందించడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది. 13 నెలలుగా గ్రామీణ ద్రవ్యోల్బణం పట్టణ ద్రవ్యోల్బణం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, గ్రామీణ పేదల పట్ల మోడీ ప్రభుత్వం ఉదాసీనత కొనసాగుతోంది. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ ప్రస్తుత స్థితి గ్రామీణ భారతదేశానికి ప్రధాని మోడీ చేసిన ద్రోహానికి సజీవ స్మారక చిహ్నం' అని ఖర్గే ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

టెస్ట్ అరంగేట్రంలోనే స్మిత్ సెంచరీ

ఇంగ్లండ్-శ్రీలంక తొలిటెస్ట్

జెమీ స్మిత్(111 పరుగులు)

మాంచెస్టర్: ఇంగ్లండ్-శ్రీలంక జట్ల మధ్య జరుగుతున్న తొలిటెస్ట్ రసపట్టుగా నడుస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 358పరుగులకు ఆలౌటైన ఇంగ్లండ్.. రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంకను 95 పరుగుల్లోపే నాలుగు వికెట్ల పడకొట్టి పట్టు బిగించింది. కానీ సీనియర్ బ్యాటర్ మాథ్యూస్(65), కమిందు మెండీస్(56నాటౌట్) అర్ధసెంచరీలతో మెరిసి శ్రీలంకను ఆదుకున్నారు. మూడోరోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 6వికెట్ల నష్టానికి 204పరుగులు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లు వోక్స్‌కు రెండు, అట్కిన్సన్, వుడ్, పాట్స్ రూట్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఓవర్‌నైట్ స్కోర్ 6వికెట్ల నష్టానికి 259పరుగులతో మూడో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ జట్టు 358 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్ తరపున అరంగేట్రం టెస్ట్ ఆడుతున్న జెమీ స్మిత్(111) సెంచరీతో కదం తొక్కాడు. వోక్స్(25), అట్కిన్సన్(20), వుడ్(22) కూడా బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో ఇంగ్లండ్‌కు 122పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. శ్రీలంక బౌలర్లు అసితా ఫెర్నాండోకు నాలుగు, ప్రభాత్ జయసూరియకు మూడు, విశ్వ ఫెర్నాండోకు రెండు వికెట్లు దక్కాయి.

షకీబ్‌పై హత్య కేసు నమోదు

ఢాకా: బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ హత్య కేసు నమోదైనట్లు ఢాకా మీడియా కథనాలు వెల్లడించాయి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఇటీవల బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఆందోళనల్లో రూబెల్ అనే యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. దీంతో అతడి తండ్రి రఫీకుల్ ఇస్లామ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కుమారుడి మరణానికి మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వమే కారణమని ఆరోపించాడు. ఆయన ఫిర్యాదు ఆధారంగా షేక్ హసీనా సహా 154 మందిపై పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. ఇందులో షకీబ్ 28వ నిందితుడిగా ఉన్నాడు. బంగ్లాదేశీ ప్రముఖ నటుడు ఫెర్దూస్ అహ్మద్‌ను కూడా ఇందులో 55వ నిందితుడిగా పేర్కొన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్ ఆడుతున్న షకీబ్.. ఈ వార్తపై స్పందించకపోవడం విమర్శలకు దారితీసింది. "అల్లర్ల కారణంగా చోటుచేసుకున్న మరణాలకు.. ఓ చట్టసభ్యుడిగా అతడు బాధ్యత వహించాల్సిందే. అతడు ఎందుకు మౌనంగా ఉంటున్నాడో స్వదేశానికి వచ్చి వివరణ ఇవ్వాలి" అనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల వేళ అతడిపై హత్య కేసు నమోదవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

భారత ప్రభుత్వం

సూక్ష్మ, చిన్న & మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ

ఆఫీస్ ఆఫ్ డెవలప్‌మెంట్ కమీషనర్ (ఎంఎస్ఎంఇ)

ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్‌లో రోహ్తక్, దుర్గ్ & గ్రేటర్ నోయిడాలో డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్ట్ కోసం ప్రకటన

డెవలప్‌మెంట్ కమీషనర్ (ఎంఎస్ఎంఇ) వారి కార్యాలయం, ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారు కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రారంభంలో 5 సంవత్సరాల కాలానికి, పనితీరు సమీక్ష ఆధారంగా, పదవీ విరమణ వరకు పొడిగింపుతో ఎంఎస్ఎంఇ-టిసి, రోహ్తక్ & దుర్గ్ (జనరల్ ఇంజనీరింగ్ సెక్టార్ కోసం) మరియు ఎంఎస్ఎంఇ-టిసి, గ్రేటర్ నోయిడా (ఎంఎస్ఎంఇ సెక్టార్ కోసం) వద్ద **7వ సిపిసి ప్రకారం పే లెవెల్-13 (రూ.123100-రూ.215900)**లో **డిప్యూటీ జనరల్ మేనేజర్(ల)** పోస్టుల భర్తీకి తగిన అర్హత కలిగిన, ఫలితాల ఆధారిత మరియు అంకిత భావంతో కూడిన భారతీయ పౌరుల నుండి దరఖాస్తును ఆహ్వానిస్తుంది.

అవసరమైన అర్హతలు, కావలసిన అర్హతలు, అవసరమైన అనుభవం, ఉద్యోగ వివరణ, అప్లికేషన్ ప్రొఫార్మా మొదలైన ఇతర వివరాల కోసం, దయచేసి http://www.dcmsme.gov.in, www.msmetcrohtak.org, www.msmetcdurg.org, మరియు www.msmetegnoida.org ని సందర్శించండి. పూర్తి అప్లికేషన్ (నిర్దేశించిన ఫార్మాట్‌లో) స్పీడ్ పోస్ట్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్ (టిసిఎస్‌పి), ఆఫీస్ ఆఫ్ ది డిసి (ఎంఎస్ఎంఇ), రూమ్ నెం.738-బి, 7వ అంతస్తు, ఏ-వింగ్, నిర్మాణ్ భవన్, మౌలానా ఆజాద్ రోడ్, న్యూ ఢిల్లీ 110011 వారికి 24.09.2024న సా.5:30 గం.లకు లేదా ముందుగా మాత్రమే చేరాలి.** ప్రత్యేక పోస్ట్/ లొకేషన్ కోసం ప్రత్యేక దరఖాస్తును పంపాలి (దరఖాస్తును కలిగిఉన్న కవరు తప్పనిసరిగా సంబంధిత పోస్ట్(లు)/ లొకేషన్(ల) కోసం దరఖాస్తు చేసిన ఖాళీకొరకు పెద్దఅక్షరాలలో వ్రాసి పంపించాలి.

CBC 25113/12/0050/2425

Utkarsh Small Finance Bank

Aapki Ummeed Ka Khaata

(A Scheduled Commercial Bank)

జోనల్ ఆఫీసు: 7-1-24, 5వ అంతస్తు, ధంసి సురభి కాంప్లెక్స్, గ్రీన్‌ల్యాండ్స్, బేగంపేట్, హైదరాబాద్-500016. రిజిస్టర్డు ఆఫీసు: ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31 (ఏయిర్‌పోర్టు రోడ్), సెహమల్‌పూర్, కాజి సరాయి, హర్‌హువా, వారణాసి, ఉ.ప్ర.-221 105.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా దిగువ రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, వారిచేత బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయ అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు రుణం నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారిచే బ్యాంకుకు ఇచ్చిన వారి గతంలో తెలిసిన చిరునామా పై, ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసులు జారీచేయబడినవి, దీనికి అదనంగా సదరు రుణగ్రహీతలకు వారికి సమాచారం నిమిత్తం ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేయబడుచున్నది.

క్ర. సం.	బ్రాంచి పేరు	ఖాతా పేరు	రుణగ్రహీత / హామీదారు పేరు (ఆస్తి యజమాని)	ఎన్.పి.ఏ తేది	డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు
1	హైదరాబాద్	154214000 0006111	సరిహద్దు జోజి బాబు తండ్రి సరిహద్దు రాయప్ప (రుణగ్రహీత& తాకట్టుదారు), సరిహద్దు మణి భర్త సరిహద్దు జోజి బాబు (సహ-రుణగ్రహీత), సరిహద్దు పృధ్వి రాజు తండ్రి సరిహద్దు జోజి బాబు (సహ-రుణగ్రహీత& తాకట్టుదారు).	04/07/2024	₹ 1,44,136.71/-

ఆస్తి/ల వివరణ: ఆస్తి-1: ఆనందపురం గ్రామం, వాటర్ ట్యాంక్ దగ్గర, పోస్టు పోతిపాడు, మండలం వుంగుటూరు, జిల్లా కృష్ణా, ఆం.ప్ర.-521312 వద్ద 242 చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.285/3లో డోర్ నం.3-123. తూర్పు: గోగులముడి రాజు ఆస్తి, పడమర: పృధ్వి రాజుకు చెందిన బి-షెడ్యూలు ఆస్తి, ఉత్తరం: తురక శద్రక్ ఆస్తి, దక్షిణం: మూడు అడుగుల వెడల్పు నడక దారి మరియు జల్లి చిన్న రామయ్య ఆస్తి.

ఆస్తి-2: ఆనందపురం గ్రామం, వాటర్ ట్యాంక్ దగ్గర, పోస్టు పోతిపాడు, మండలం వుంగుటూరు, జిల్లా కృష్ణా, ఆం.ప్ర.-521312 వద్ద 59 చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.285/3లో డోర్ నం.3-123. తూర్పు: ఎ-షెడ్యూలు ఆస్తి (సరిహద్దు జోజి బాబు), పడమర:మెరుగు ఇర్మియా ఆస్తి, ఉత్తరం: తురక శద్రక్ ఆస్తి, దక్షిణం: మూడు అడుగుల వెడల్పు నడక దారి మరియు జల్లి చిన్న రామయ్య ఆస్తి.

పై రుణగ్రహీతలు మరియు వారి హామీదారులు (ఎవరైతే వర్తించునో వారు) సెక్షన్ 13(2) క్రింద, నోటీసు జారీచేసిన తేది నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇస్తున్నారు, విఫలం చెందిన ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద నోటీసు జారీచేసిన తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకొంటారు.

తేది: 24.08.2024 ప్రదేశం: హైదరాబాద్

సం/- (అధీకృత అధికారి) ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

వక్ఫ్ బిల్లుపై జెపిసిలో వాగ్వాదం

జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు

- ప్రతిపక్షాల ప్రశ్నల వర్షం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ (సవరణ) బిల్లు-2024పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) మొదటి సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. ప్యానెల్‌లోని పలువురు ప్రతిపక్ష సభ్యులు బిల్లులోని నిబంధనలు భావప్రకటన స్వేచ్ఛ, మత స్వేచ్ఛ, సమానత్వ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొన్నారు. బిల్లులో ప్రభుత్వం ప్రతిపాదించిన 40 సవరణలు రాజ్యాంగ విరుద్ధం, మైనార్టీల హక్కులను హరించేవిగా ఉన్నాయని వారు ఎత్తి చూపారు. ప్రత్యేకించి వివాదాస్పద ఆస్తి యాజమాన్యంపై నిర్ణయం తీసుకునేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారం కల్పించే ప్రతిపాదనపై, ముస్లిమేతరులను కూడా వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చడంపై ప్రతిపక్ష సభ్యులు గట్టిగా నిలదీశారు. దాదాపు ఆరు గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో బిజెపి సభ్యులకు, ప్రతిపక్ష సభ్యులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. చర్చ అర్థవంతంగా జరిగిందని, జెపిసి తదుపరి సమావేశం ఈ నెల30 జరుగుతుందని సంయుక్త పార్లమెంటరీ కమిటీ చైర్మన్ జగదంబికా పాల్ తెలిపారు.

వక్ఫ్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో వామపక్షాలతో బాటు కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆప్, వైసిపి, ఎంఐఎం తదితర పార్టీలు వ్యతిరేకించగా, బిజెపి మద్దతు ఇచ్చింది. బిజెపి మిత్రపక్షాలు జెడియు, ఎల్‌జెపి (రామ్‌విలాస్), టిడిపి 'తటస్థ' వైఖరి తీసుకున్నాయి. జెడియు, ఎల్‌జెపి (రామ్‌విలాస్) ముస్లిం సంఘాలు వ్యక్తం చేసిన ఆందోళనలను పరిష్కరించాలని కోరుతున్నాయి..ఈ నెల 8న పార్లమెంటు బడ్జెట్ సమావేశాల చివరి రోజున కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో హడావుడిగా ప్రవేశపెట్టిన వక్ఫ్ (సవరణ) బిల్లును జెపిసికి నివేదించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. లోక్‌షభలో బిజెపికి సొంతంగా మెజార్టీ లేకపోవడం, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల మద్దతు కూడా కష్టమవుతుందని గ్రహించిన మోడీ సర్కార్ ప్రతిపక్షాల డిమాండ్‌కు తలొగ్గింది. సీనియర్ ఎంపి జగదాంబికా పాల్ నేతృత్వంలోని జెపిసిలో పార్లమెంటు ఉభయ సభల నుంచి 31 మంది ఎంపిలు ఉన్నారు. అందులో 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. జెపిసి తన నివేదికను పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో సమర్పించవచ్చని భావిస్తున్నారు.

బిల్లు ఆమోదయోగ్యం కాదు: వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి

సమావేశం అనంతరం వైసిపి ఎంపి వి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు తాము వ్యతిరేకమన్నారు. ఈ బిల్లు హేతుబద్ధతతో తాను ప్రశ్నించానని చెప్పారు.. ఈ బిల్లుపై భాగస్వామ్య పక్షాల్లో అనేక ఆందోళనలు ఉన్నాయి. ప్రస్తుత రూపంలో ఆమోదయోగ్యం కాదని ఆయన అన్నారు. . ఈ సమావేశంలో నసీర్ హుస్సేన్, గౌరవ్ గొగోయ్ (కాంగ్రెస్), కళ్యాణ్ బెనర్జీ (టిఎంసి), వి విజయసాయి రెడ్డి (వైసిపి), అసదుద్దీన్ ఒవైసి (ఎంఐఎం), ఎ రాజా (డిఎంకె), అరుణ్ భారతి (ఎల్‌జెపి), సంజయ్ సింగ్ (ఆప్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టిడిపి) తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లును జెడియు, టిడిపి వ్యతిరేకిస్తాయి : ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు

వక్ఫ్ బిల్లును ఎన్‌డిఎ మిత్రపక్షాలు జెడియు, టిడిపి వ్యతిరేకిస్తాయని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్‌బి) అధ్యక్షులు ఖలీద్ సైఫుల్లా రహ్మనీ తెలిపారు. ఎన్‌డిఎ మిత్రపక్షాలైన చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్‌ను కలిశామని, వక్ఫ్ బిల్లుపై ఇరువురు నేతలు తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారని చెప్పారు. ఎఐఎంపిఎల్‌బి, జమియత్ ఉలేమా-ఎ-హింద్, ఇతర ప్రధాన ముస్లిం సంఘాలు సమిష్టిగా లోక్‌సభలో సమర్పించిన వక్ఫ్ (సవరణ) బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి. ఒకవేళ ఆమోదం పొందితే బిల్లును రద్దు చేసే వరకు దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతామని హెచ్చరించాయి. శుక్రవారం నాడిక్కడ స్థానిక కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఎఐఎంపిఎల్‌బి, జమియత్ ఉలేమా-ఇ-హింద్ సంయుక్త విలేకరుల సమావేశంలో ఎఐఎంపిఎల్‌బి ప్రధాన కార్యదర్శి మొహ్మద్ ఫజ్లూర్ రహీం ముజద్దేది, జమియత్ ఉలేమా-ఇ-హింద్ అధ్యక్షులు అర్షద్ మదానీతో కలిసి ఖలీద్ సైఫుల్లా రహ్మనీ మాట్లాడారు. ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ కూడా బిల్లును తమ పార్టీ వ్యతిరేకిస్తుందని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. లౌకికవాదానికి, రాజ్యాంగానికి ఈ బిల్లు విరుద్ధమని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మార్పులు ముస్లిముల ఆస్తులను లాక్కోవడానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లు రూపొందించేముందు ప్రభుత్వం తమతో సంప్రదించలేదని, చర్చించేందుకు వీలు లేకుండా ముస్లిములకు తలుపులు మూసేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

జెపిసిలో లోక్‌సభ సభ్యులు

లోక్‌సభ నుంచి ప్యానెల్‌లో 21 మంది సభ్యుల్లో 12 మంది ఎన్‌డిఎకు చెందిన వారు. వారిలో ఎనిమిది మంది బిజెపి, ఎన్‌డిఎలోని టిడిపి, జెడియు, శివసేన-షిండే, ఎల్‌జెపి - రామ్‌విలాస్ పార్టీల నుంచి ఒక్కొక్కరు సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు, డిఎంకె, టిఎంసి, ఎస్‌పి, శివసేన-థాకరే, ఎన్‌సి-శరద్‌పవార్, ఎంఐఎం నుంచి ఒక్కొక్కరు సభ్యులుగా ఉన్నారు.

జెపిసిలో రాజ్యసభ సభ్యులు

జెపిసిలో రాజ్యసభ నుంచి పది మంది సభ్యులు ఉన్నారు. బిజెపి నుంచి నలుగురు, ప్రతిపక్ష ఇండియా ఫోరం నుంచి నలుగురు, ఒకరు వైసిపి, ఒక నామినేటెడ్ సభ్యుడు ఉన్నారు.

బిల్లును వెనక్కి తీసుకోండి : సిపిఎం ఎంపి రాధాకృష్ణన్

సిపిఎం ఎంపి కె రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. ఈ బిల్లు దేశానికి ముఖ్యమైన భిన్నత్వంలో ఏకత్వానికి వ్యతిరేకంగా ఉందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన మత హక్కుకు వ్యతిరేకమైనదని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26, 27, 28, 29, 30కు విరుద్ధంగా ఉందన్నారు. ఈ బిల్లు ప్రకారం వక్ఫ్ బోర్డు అనేది నామినేటెడ్ బోర్డు కాబోతుందని, ఈ బిల్లు తీసుకురాకముందు ప్రభుత్వం భాగస్వామ్య పక్షాలతో ఎటువంటి సంప్రదింపులూ చేయలేదని విమర్శించారు. ఈ బిల్లును ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధితురాలి ఆక్రందనలు వినబడలేదా?

- సిబిఐ అధికారుల విస్మయం
- సెమినార్ హాల్‌కు విరిగిన డోర్ బోల్ట్‌పై పరిశీలన
- ఆ నలుగురికి పాలిగ్రాఫ్ ?

కోల్‌కతా : అమానుష ఘటన జరిగిన ఆర్‌జికార్ ఆస్పత్రిలోని సెమినార్ హాల్‌లో ఎలాంటి అంతరాయం, అడ్డంకులు లేకుండా నేరం ఎలా జరిగిందనే విషయమై సిబిఐ ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. సెమినార్ హాల్ తలుపునకు బోల్ట్ విరిగి వుండడాన్ని గమనించింది. దీనిపై విద్యార్థులను ప్రశ్నించగా, కొంతకాలంగా బోల్ట్ పనిచేయడం లేదని, దానిపై ఇంతకుముందు కూడా అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు వారు తెలిపారు. తలుపునకు బోల్ట్ లేనపుడు లోపల బాధితురాలు చేసిన ఆక్రందనలు ఎవరికీ వినిపించలేదా అని అధికారులు ఆశ్చర్యపోతున్నారు. పైగా ఎవరూ లోపలకు రాకుండా బయట ఎవరినైనా కాపలాగా పెట్టి వుంటారా అనే కోణంలో కూడా పరిశీలిస్తున్నారు. దీన్ని నిర్ధారించుకునేందుకు వారు సిసి టివి ఫుటేజీని సమీక్షిస్తున్నారు. 9వ తేదీ రాత్రి 2 నుండి 3గంటల మధ్యలో బాధితురాలు సెమినార్ హాల్లోకి ప్రవేశించిందని ప్రాథమిక పరిశీలనలో వెల్లడైంది. సెమినార్ హాల్లో ఆమె పడుకుని వుండగా చూసినట్లు డ్యూటీలో వున్న డాక్టరు కూడా తెలిపారు. ఆ రాత్రి హాల్లో పడుకున్నా ఆమె తలుపు వేసుకోకపోవడానికి కారణం బోల్ట్ విరిగి వుండడమేనని, ఇది అందరికీ తెలిసిన విషయమేనని అక్కడి డాక్టర్లు, ఇంటర్న్‌లు, జూనియర్ డాక్టర్లు తెలిపారని సిబిఐ అధికారులు చెప్పారు. బాధితురాలితో కలిసి ముందు రోజు రాత్రి డిన్నర్ చేసిన ముగ్గురు జూనియర్ డాక్టర్లు, ఒక ఇంటర్న్‌కు కూడా పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించనున్నారు. ఆ నేరంలో వారి పాత్ర వుందా? లేదా? అనేది నిర్ధారించుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

వ్యవస్థలను నడిపేది ప్రజాఉద్యమాలే

- న్యాయ వ్యవస్థ దానిలో భాగమే
- ప్రజాస్వామ్య, పౌరహక్కుల సంరక్షణ కోసం పోరాటాలే శరణ్యం : మాజీ ప్రొఫెసర్ సాయిబాబా

మాట్లాడుతున్న సాయిబాబా

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

ప్రజాఉద్యమాలే వ్యవస్థలను సక్రమంగా నడపగలుగుతాయని, దీనిలో న్యాయ వ్యవస్థ కూడా ఒక భాగమేనని ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా అన్నారు. ప్రజాస్వామ్య, పౌరహక్కుల సంరక్షణ కోసం పోరాటాలే శరణ్యమని, దానికోసం చివరి వరకు నిలబడతానని తెలిపారు. తెలంగాణ స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారంనాడిక్కడి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తొమ్మిదేళ్లుగా నాగపూర్ జైలు జీవిత కష్టాలను పంచుకున్నారు. [illegible] ప్రజాఉద్యమాలు వస్తేనే సంపద పంపిణీకి సమాన అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

156 రకాల మందులపై కేంద్రం నిషేధం

న్యూఢిల్లీ : రోగుల ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశం ఉందనే కారణంతో కేంద్ర ప్రభుత్వం 156 రకాల మందులను నిషేధించింది. వీటిని ప్రధానంగా జ్వరం, జలుబు, నొప్పులు, ఎలర్జీలకు మందులుగా వాడుతుంటారు. స్థిర మోతాదులో రెండు, అంతకంటే ఎక్కువ క్రియాశీల ఔషధ పదార్థాలను కలిపి వాడే మందులను (కాంబినేషన్ డ్రగ్స్‌ను) కాక్‌టెయిల్ డ్రగ్స్ అని కూడా వ్యవహరిస్తారు. ఎసెక్లోఫెనాక్ 500 ఎంజీ ప్లస్ పారాసెటమాల్ 125 ఎంజీ మాత్రలను, మెఫెనమిక్ యాసిడ్ ప్లస్ పారాసెటమాల్ ఇంజెక్షన్, సెట్రిజెన్ హెచ్‌సిఎల్ ప్లస్ పారాసెటమాల్ ప్లస్ ఫినైలెఫ్రైన్ హెచ్‌సిఎల్, లెవొసెట్రిజిన్ ప్లస్ ఫినైలెఫ్రైన్ హెచ్‌సిఎల్ ప్లస్ పారాసెటమాల్ వంటివి నిషేధిత మందుల జాబితాలో ఉన్నాయి. ఈ మేరకు ఈ నెల 12న నోటిఫికేషన్ విడుదలైంది. సురక్షితమైన ప్రత్యామ్నాయ మందులు ఉండగా ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్‌డిసి) ఔషధాలను వాడడం ప్రమాదకరమని అందులో పేర్కొన్నారు.

చంద్రుని మట్టి నుంచి నీరు

- ఫలించిన చైనా పరిశోధన

బీజింగ్: మానవ ఆవాసానికి చంద్ర మండలం పై వాతావారణం అనుకూలంగా ఉందా లేదా అన్న ప్రశ్నకు సమాధానం వెతికే క్రమంలో చైనా ఒక ముందడుగు వేసింది. చంద్రుని మట్టి నుంచి నీరు తీయడంలో పరిశోధన ఫలించింది. చంద్రుని నుంచి సేకరించిన ఒక టన్ను మట్టి నుంచి 76 లీటర్ల నీటిని ఉత్పత్తి చేశారు.భవిష్యత్తులో చంద్రునిపై పరిశోధనా కేంద్రం, అంతరిక్ష కేంద్రం నిర్మించేందుకు ఈ పరిశోధనలు కొత్త మార్గాన్ని తెరిచాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 2020 చంద్ర మిషన్‌లో భాగంగా చైనా ఈ సరికొత్త ఆవిష్కరణ చేసింది. చంద్రుని నేలలోని ఖనిజాలతో ఉండే హైడ్రోజన్‌ను అధిక ఉష్ణోగ్రతల వద్ద వేడి చేసి ఆవిరిగా మార్చడం ద్వారా నీరు ఉత్పత్తి అయింది. నీటిని తీసిన తరువాత ఆ మట్టిని ఇటుకల తయారీకి ఉపయోగించవచ్చని పరిశోధకులు తెలిపారు.

విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

- ట్యూషన్ నుంచి ఇంటికి వెళ్తుండగా దారుణం

దోషులను శిక్షించాలని ఆందోళన చేస్తున్న విద్యార్థులు, స్థానికులు

గౌహతి : అస్సాం నాగోస్ జిల్లాలో పదో తరగతి బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. 14 ఏళ్ల బాలిక ట్యూషన్ ముగిసిన తర్వాత ఇంటికి తిరిగి వెళ్తుండగా, గురువారం సాయంత్రం ముగ్గురు దుండగులు అడ్డుకుని, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్న బాధిత బాలికను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాధిత బాలికకు స్థానిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స నిర్వహించి, అనంతరం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనను నిరసిస్తూ శుక్రవారం డింగ్ పట్టణంలో స్థానికులు, విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని అస్సాం సిఎం హేమంత బిశ్వశర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

- సిబిఐ ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేస్తోంది : సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించి సిబిఐ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. లిక్కర్ పాలసీ సిబిఐ కేసులో ఢిల్లీ హైకోర్టు బెయిల్ తిరస్కరించడంతో కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ బెయిల్ పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో సిబిఐ కౌంటర్ దాఖలు చేయలేదు. విచారణ సందర్భంగా సిబిఐ ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేస్తోందని కేజ్రీవాల్ తరపున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ తెలిపారు. ఈ క్రమంలో సిబిఐ కౌంటర్ దాఖలుకు గడువు ఇస్తూ విచారణను వచ్చే నెల 5కు కోర్టు వాయిదా వేసింది. ఇడి కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయం తెలిసిందే. సిబిఐ కేసులో బెయిల్ రాకపోవడంతో ఆయన తీహార్ జైలులోనే ఉన్నారు.

నేపాల్‌లో ఘోరం

నదిలోకి దూసుకెళ్లిన బస్సు

27 మంది భారతీయులు మృతి

మరో 16 మందికి తీవ్రగాయాలు

ఘటనా స్థలంలో గాలిస్తున్న సహాయక సిబ్బంది

ఖాట్మండు : నేపాల్‌లో దారుణ ప్రమాదం చోటు చేసుకుంది. భారత పర్యాటకులు ప్రయాణిస్తున్న బస్సు నదిలోకి దూసుకెళ్లడంతో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 16 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. సెంట్రల్ నేపాల్‌లో శుక్రవారం మర్స్యాంగ్డి నదిలో బస్సు పడిపోయింది. ఆ సమయంలో బస్సులో డ్రైవర్, అసిస్టెంట్‌తో సహా మొత్తంగా 43 మంది ప్రయాణికులు వున్నారు. గోరఖ్‌పూర్‌కి చెందిన ఈ బస్సు రిసార్ట్ టౌన్ అయిన పోఖ్రా నుండి బయలుదేరి రాజధాని ఖాట్మండుకు వెళుతోంది. తన్హున్ జిల్లాలో ఆయినా పహరాలో హైవే పై నుండి బస్సు నదిలోకి దూసుకెళ్లింది. వెంటనే నదిలో పడిన బస్సు నుండి 16మందిని కాపాడగలిగారు. వారిని విమానంలో ఖాట్మండుకు తరలించారు. ఈ బస్సు యుపిలో రిజిస్టరైంది. పోఖ్రా నుండి ఖాట్మండు మీదుగా గోరఖ్‌పూర్ వెళుతోంది. ప్రయాణికులంతా మహారాష్ట్రలోని జలగావ్ జిల్లాకు చెందిన యాత్రికులుగా గుర్తించారు. నేపాల్ విపత్తు నిర్వహణా శిక్షణా స్కూలుకు చెందిన సీనియర్ ఎస్‌పి మహదేవ్ పౌడల్ నేతృత్వంలో 45మంది సాయుధ పోలీసు బృందం ఈ సహాయక, వెలికితీత చర్యల్లో పాల్గొంది.

16 మంది మృతులను గుర్తించిన మహారాష్ట్ర అధికారులు

మరణించిన 27 మందిలో 16 మందిని గుర్తించినట్లు మహారాష్ట్ర పోలీసులు ప్రకటించారు. పారీ బరాంబే (8), రంజిత్ అలియాస్ మున్నా (42), సరళా రాణే (42), భారతి జవాదె (62), తులసీరామ్ తవాడే (62), సరళ తవాడే (62), సందీప్ సరోదె (45), పల్లవి సరోదె (43), అనూప్ సరోదె (22), గణేష్ బరాంబె (40), నీలిమ దండే (57), పంకజ్ బంగడె (45), అనిత పాటిల్ (50), విజయ జవాదె (50), రోహిణి జవాదె (51), ప్రకాష్ కోడి మరణించినట్లు పేర్కొన్నారు.

సంఘటనా స్థలానికి యుపి ప్రభుత్వ అధికారులు

తన్హున్ జిల్లా అంబుకరేని ప్రాంతంలో హైవే పై నుండి 150మీటర్ల లోతులో నదిలోకి బస్సు పడిపోవడంతో 27 మంది చనిపోయారని, 16 మందిని కాపాడారని నేపాల్ అధికారులు ధ్రువీకరించారని యుపి ప్రభుత్వ సహాయ కమిషనర్ నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం అందుకోగానే సీనియర్ డివిజనల్ మేనేజర్ సంఘటనా స్థలానికి వెళ్లారని, సహాయక చర్యల సమన్వయం కోసం ఎడిఎంని నియమించామని చెప్పారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నామని చెప్పారు.

గత నెలలోనూ భారీ ప్రమాదం

గత నెల్లో నేపాల్‌లో పొంగి పొర్లుతున్న త్రిశూలి నదిలో రెండు బస్సులు కొట్టుకువెళ్ళిపోయిన ఘటనలో 65మంది ప్రయాణికులు మరణించారు. దాదాపు వంద కిలోమీటర్ల దూరంలో మృత దేహాలు కనిపించాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు భారతీయుల మృత దేహాలు లభ్యం కాగా, ఇద్దరివి ఆచూకీ తెలియరాలేదు. ఎన్‌డిఆర్‌ఎఫ్‌కి చెందిన 12మంది సభ్యుల బృందం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టినా కొట్టుకుపోయిన ఆ బస్సుల ఆచూకీ దొరకలేదు.

అదృశ్య గోదావరి!

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించారు. 'పేరూర్ గేజ్ వద్ద 2,369 టిఎంసిల నీరు ప్రవహించగా, అది కోయిదాకు వచ్చేసరికి 3,218 టిఎంసిలు వుంది. సమస్య అంతా కోయిదా నుండి పోలవరం వరకు ఉన్న ప్రవాహంలోనే ఉంది. 'వరద తీవ్రతతో సంబంధం లేకుండానే, గోదావరిలోని ఈ ప్రాంతంలో ప్రతియేటా భారీ మొత్తంలో నీళ్ల అదృశ్యమవుతున్నాయి' అని రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సంవత్సరాల క్రితం నిపుణులు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. కోయిడా నుండి పోలవరం వరకు మధ్యన ఎలాంటి డ్యామ్‌లు కాని, ఎత్తిపోతల పథకాలు కాని లేవు. ఈ రెండింటి మధ్య కొన్ని వాగులు, వంకల నుండి అదనంగా నీరు చేరుతోంది. ఈ లెక్కన పోలవరానికి వచ్చేలోపు నీటి ప్రవాహం పెరగాలి తప్ప తగ్గకూడదు. అయితే అందుకు భిన్నంగా రోజుకు సుమారు 30 టిఎంసిలకు పైగా నీరు మాయమవుతోంది. సగటున 28.25 టిఎంసిలుగా ఈ నీరు ఉంది' అని వివరించారు. ఈ ప్రాంతంలోనే పోలవరం ప్రాజెక్టు కడుతుండటంతో దాని భద్రతపై అనుమానాలు వ్యక్తం చేశారు.

నీళ్లు ఏమవుతున్నాయి...?

గోదావరి నీళ్ల పెద్ద మొత్తంలో భూమి లోపలి పొరల్లోకి (బిగ్ డీప్ బెడ్ ప్రొఫైల్) ఇంకిపోతున్నాయని సిడబ్ల్యుసి పేర్కొంది. అయితే, 52 కిలోమీటర్ల పరిధిలో కచ్చితంగా ఎక్కడ ఈ ప్రక్రియ జరుగు తోందన్నది నిర్దిష్టంగా గుర్తించాలని, అక్కడ లీకేజీని అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. పోలవరానికి 200 కిలోమీటర్ల ఎగువనున్న ఖమ్మం జిల్లాలోని గుండ్లవాగు ప్రాజెక్టు వద్ద కూడా ఇదే రకమైన పరిస్థితి ఉన్న విషయాన్ని సిడబ్ల్యుసి ప్రస్తావించింది. అయితే పోలవరం ప్రాజెక్టుతో పోలిస్తే గుండ్లవాగు వద్ద భూమిలోకి ఇంకుతున్న నీటి పరిణామం చాలా తక్కువ! ఎన్ని ప్రయత్నాలు చేసినా దానిని పూర్తిస్థాయిలో ఆపలేకపోయిన విషయాన్ని గుర్తించాలని ప్రభుత్వానికి అందచేసిన నివేదికలో నిపుణులు పేర్కొన్నారు. పైగా ఈ రెండు ప్రాంతాల్లోనూ భూమి లోపల నిర్మాణం సుమారు ఒకే మాదిరి ఉందని పేర్కొనడం గమనార్హం.

పోలవరంపై ప్రభావం...

పోలవరం ప్రాజెక్టు 45.72 మీటర్ల (150 అడుగులు) ఎత్తుతో వుంటే రోజుకు 32.5 టిఎంసిలు, 41.15 మీటర్లు (135 అడుగులు) వుంటే రోజుకు 24 టిఎంసిల నీళ్ళ గోదావరి నుంచి మాయమవుతాయని సిడబ్ల్యుసి నివేదిక చెబుతోంది. ఈ అంశాలను పోలవరం డిపిఆర్‌లో ప్రస్తావించినా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తు కడితే రాష్ట్రంలో ముంపు ప్రాంతం విపరీతంగా పెరిగిపోవడంతో పాటు పొరుగు రాష్ట్రాలతో సమస్యలు వస్తున్నాయి. అదే 41.15 మీటర్లు అయితే పొరుగు రాష్ట్రాలతో సమస్యలు రాకపోగా, రాష్ట్రంలో ముంపు ప్రాంతం కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. అయితే, నదీ గర్భంలోనే భూమిలోకి నీరు ఇంకిపోవడం మాత్రం కొనసాగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి పోలవరం కుడి, ఎడమ కాలువల సామర్థ్యాన్ని మరింత పెంచి గోదావరిలో వరదలు వున్నప్పుడు ఎక్కువ నీటిని తీసుకోవడం వంటి ప్రత్యామ్నాయాలు ఆలోచించాలని నిపుణులు చెబుతున్నారు. 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టును నిర్మిస్తే భూగర్భంలో పెద్ద మార్పులు జరిగి దిగువన వున్న ధవళేశ్వరం ప్రాజెక్టుతో పాటు జనావాసాలకు ముప్పు ఏర్పడే అవకాశం వుందన్న ఆందోళనను వారు వ్యక్తం చేస్తున్నారు.

చర్చలతోనే పరిష్కారం !

- మరోసారి స్పష్టం చేసిన భారత్
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో మోడీ భేటీ
- నాలుగు ఒప్పందాలపై సంతకాలు

కీవ్ : యుద్ధాలు, దాడులతో ఏ సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకోలేమని, చర్చలు, సంప్రదింపులు, దౌత్య మార్గాలతోనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భారత్ మరోసారి స్పష్టం చేసింది.ఉక్రెయిన్‌లో తొలిసారి పర్యటిస్తున్న ప్రధాని మోడీ, ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చించారని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఇరు పక్షాలు ఒక పరిష్కారానికి వచ్చే క్రమంలో కావాలంటే అవసరమైన సాయం అందించడానికి భారత్ సిద్ధంగా వుందని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. మోడీ, జెలెన్‌స్కీ సమావేశం అనంతరం కీవ్‌లో జైశంకర్ మీడియాతో మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం బాగా తగ్గిపోయిందని, ఈ నేపథ్యంలో వాణిజ్య సంబంధాలను పునర్నిర్మించేందుకు అంతర్ ప్రభుత్వ సంఘం (ఐజిసి) ఏర్పాటుపై ఇరుదేశాలు దృష్టి సారించాయని అన్నారు. ఈ ఏడాది చివరిలోగా కమిషన్ తొలి సమావేశం జరుగుతుందన్నారు. రష్యా నుండి ఇంధన కొనుగోళ్లు కూడా చర్చకు వచ్చాయన్నారు. ఇంధన మార్కెట్ పరిస్థితులను భారత్ వివరించిందని, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాల రీత్యా ధరలు స్థిరంగా, సహేతుకంగా వుండేలా చూడాలంటే కొన్ని తప్పనిసరి నిర్ణయాలు వుంటా యని చెప్పారు. ఇరువురు నేతలు సవివరమైన, పారదర్శకమైన, నిర్మాణాత్మకమైన చర్చలు జరిపా రని జైశంకర్ తెలిపారు. శాంతి ప్రక్రియలో భారత్ పాత్ర వుండాలని ఉక్రెయిన్ కోరుకుంటోందని చెప్పారు. ఎక్కువ సమయం రష్యా-ఉక్రెయిన్ ఘర్షణలపైనే చర్చించారని తెలిపారు. ఇప్పటివరకు భారత్ 17విడతలుగా ఉక్రెయిన్‌కు మానవతా సాయాన్ని అందజేసిందని మంత్రి చెప్పారు.

నాలుగు ఒప్పందాలు

ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరాయి. వ్యవసాయం, సాంస్కృతిక సహకారం, వైద్య, ఆరోగ్య రంగం, మానవతా సాయం అంశాలకు సంబంధించి కుదిరిన ఒప్పందాలపై మోడీ, జెలెన్‌స్కీ సంతకాలు చేశారు. వాణిజ్యం, ఆర్థిక, రక్షణ, వ్యవసాయ, విద్య తదితర అంశాలపై కూడా చర్చలు జరిగాయి.

మహాత్ముని శాంతి సందేశం

సామరస్య సమాజ నిర్మాణానికి శాంతి కీలకమని మహాత్ముడు ఇచ్చిన సందేశం ఈనాటికీ కాలానుగుణ్యమైందని మోడీ వ్యాఖ్యానించారు. ఆయన ఆదర్శాలు, విలువలు సార్వజనీనమైనవని, లక్షలాదిమందికి ఆశాకిరణం వంటివన్నారు. మాన వాళికి ఆయన చూపిన మార్గంలోనే మనందరం పయనించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు మోడీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

బిషమ్ క్యూబ్‌లు అందజేత

పది జనరేషన్ సెట్‌లతో సహా 22 టన్నుల మెడికల్ పరికరాలను కలిగివున్న బిషమ్ క్యూబ్‌లను శుక్రవారం భారత్, ఉక్రెయిన్‌కు అందజేసింది. 1991లో ఉక్రెయిన్‌కు స్వాతంత్ర్యం లభించి, 1992లో దౌత్య సంబంధాలు ఏర్పడిన తర్వాత తొలిగా పర్యటిస్తున్న భారత ప్రధాని మోడీ అని, ఇది చారిత్రక పర్యటన అని జై శంకర్ వ్యాఖ్యానించారు. రష్యా యుద్ధంలో మరణించిన చిన్నారులపై ఏర్పాటు చేసిన మల్టీమీడియా ఎగ్జిబిషన్‌ను మోడీ సందర్శించారు. యుద్ధానికి బలైన బాలలను చూస్తుంటే మనసు కలిచి వేస్తోందని మోడీ వ్యాఖ్యానించారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, ఇతర ప్రయోజనాలు
- కర్ణాటక సిఎంకు సిఐటియు లేఖ

న్యూఢిల్లీ : కర్ణాటక ఎస్‌సి, ఎస్‌టి, ఇతర వెనుకబడిన తరగతుల (నియామకాల రిజర్వేషన్) (సవరణ) చట్టం-2024కు సవరణలు తీసుకురావాలని, ఉద్యోగుల క్రమబద్ధీకరణను నిషేధించే నిబంధనలను తొలగించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు శాశ్వత హోదా కల్పించాలని సిఐటియు కోరింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, అలాగే రాష్ట్రంలోని ఇతర ప్రైవేటురంగ ఉద్యోగాల్లో శాశ్వత స్వభావం గల ఒకే రకమైన పనికి ఒకే రకమైన వేతనాలు, ఇతర ప్రయోజనాలు ఇవ్వాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ కోరారు. ఈ మేరకు ఆయన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు లేఖ రాశారు.ప్రభుత్వ విభాగాల్లో, పిఎస్‌యుల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి అభ్యర్థులకు రిజర్వేషన్ అమలయ్యేలా సవరణ చట్టాన్ని తీసుకురావడాన్ని సిఐటియు అభినందిస్తోందని తపన్‌సేన్ ఆ లేఖలో పేర్కొన్నారు. సవరణ క్లాజ్ 5లోని నిబంధనల్లో విధించిన షరతుల పట్ల సిఐటియు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బ్యాక్‌లాగ్ ఉద్యోగాలతోపాటు రెగ్యులర్ ఉద్యోగాల్లో ఎలాంటి రిక్రూట్‌మెంట్ జరగడం లేదు. ఈ నేపథ్యంలో రెగ్యులర్ ఉద్యోగాల్లో నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణనూ ఈ నిబంధనలు నిషేధిస్తున్నాయి. రిజర్వ్‌డ్ కేటగిరీలకు చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగులుసహా అందరికీ రెగ్యులర్ ఉద్యోగాలను నిరాకరిస్తున్నారని తపన్‌సేన్ ఆ లేఖలో పేర్కొన్నారు. పై సవరణ చట్టం వల్ల లబ్ధి పొందేవారితో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ హక్కును కూడా ఇది నిరాకరిస్తోందని స్పష్టం చేశారు. దీనివల్ల రిజర్వ్‌డ్ కేటగిరీలకు చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు సామాజిక అన్యాయం జరుగుతుందన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు, వారి సర్వీస్ నిబంధనలన్నీ కాంట్రాక్ట్ లేబర్ (రెగ్యులరైజేషన్ అండ్ అబాలిషన్) చట్టం, 1970, నిబంధనలు-1971 చట్టం కిందకు వస్తాయి. కర్ణాటకలో ఇవన్నీ 1974నాటి చట్టం కిందకు వస్తాయి. ప్రస్తుతమున్న చట్టం ప్రకారం, కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత స్వభావం గల ఉద్యోగాల్లో నియమించరాదు. ఆ ఉద్యోగాల్లో రెగ్యులర్ ఉద్యోగులు మాత్రమే వుండాలి. పైగా, కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా రెగ్యులర్ ఉద్యోగులకు లభించే వేతనాలు, ప్రయోజనాలకు అర్హులని తెలిపారు. కర్ణాటక ప్రభుత్వ సర్వీసుల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రస్తుతం ఈ ప్రయోజనాలు లభించడం లేదని తపన్‌సేన్ ఆ లేఖలో పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీలు వైసిపి చేతిలో ఉన్నప్పటికీ రాజకీయాలకు అతీతంగా 15 ఫైనాన్స్ నిధులను పంచాయతీల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. గత ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద రూ.41 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొందని, ఇందులో రూ.21 వేల కోట్లు ఏయ్యాయో తెలియడం లేదన్నారు. రాష్ట్రంలోని 13,326 పంచాయతీలు ఐక్యంగా కదిలితే రాష్ట్ర అప్పు తీర్చొచ్చున్నారు. స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు, అరటికి ఇన్సూరెన్స్ వర్తింపు కోసం ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్తానన్నారు. వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి కూలీగా పనిచేస్తానని ప్రకటించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక రెవెన్యూ కోర్టులు ఏర్పాటు చేస్తామని, కబ్జాదారులపై గూండా యాక్ట్ తెరుస్తామని తెలిపారు. అరటిని ఖరీఫ్ పంటగా మార్పు చేయడానికి కసరత్తు చేస్తామన్నారు. అనంతరం అన్నమయ్య డ్యాము ముంపు గ్రామమైన పులపుత్తూరులో ఆయన పర్యటించారు. ఇసుక తవ్వకాల వల్లే గత ప్రభుత్వ హయాంలో ఈ డ్యాముకు గండిపడిందన్నారు.

స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు కల్పించాలి

మైసూరివారిపల్లి గ్రామసభలో పగడాల వరలక్ష్మి అనే మహిళ మట్లాడుతూ స్థానిక విద్యావంతులైన యువత ఉద్యోగాలు లేక గల్ఫ్‌కు వలస వెళ్తోందని తెలిపారు. మంగంపేట బెరైటీస్‌లో స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు కల్పిస్తే నిరుద్యోగ తీవ్రత తగ్గుతుందని, ఇందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైల్వేకోడూరులో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఓ ఉపాధ్యాయిని మాట్లాడుతూ గత ప్రభుత్వం జిఒ నెంబర్ 77 ద్వారా తెలుగు భాష ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మీకోసం

ధనియాల రసం రెండు పూటలా తాగితే మూత్ర సమస్యలు రావు.

జీవన సౌరభం

ధైర్యంగా వేసే ప్రతి అడుగులోనూ భయపెట్టే విమర్శలే వస్తుంటాయి. వింటూ ఆగిపోవడమా, వినకుండా సాగిపోవడమా.. అనేది మనం వేసే అడుగులోనే ఉంటుంది.

బడి గంట

రంగాపురం అనే గ్రామంలో రాము, గోపి ఆరవ తరగతి చదువుతున్నారు. రాము చాలా బాగా చదువుతాడు. గోపి మాత్రం అస్సలు చదవడు. ఒక రోజు ఇద్దరు బడికి వెళుతుండగా బడి గంట వినబడింది. ఇద్దరు పరుగెత్తుతూ వెళ్ళారు. అప్పటికే ప్రార్థన మొదలైంది. అందువలన గేటు బయటే నిలబడ్డారు.

'చూసావా గోపి నీవల్ల బడికి లేటుగా వచ్చాము' అన్నాడు రాము. 'ముందు వచ్చి మనం చేసేది ఏమైనా ఉందా?' అన్నాడు గోపి.

'నీకు అర్థం కాదులే' అన్నాడు రాము.

కొన్ని రోజుల తర్వాత పరీక్షలు మొదలయ్యాయి. రాము పరీక్షల కోసం బాగా కష్టపడి సిద్ధమయ్యాడు. ప్రతి ప్రశ్నకు జవాబు రాసాడు. సోము ఏమీ చదవకుండానే పరీక్షకు కూర్చొన్నాడు.

పరీక్షల ఫలితాల్లో రాము తరగతి ఫస్టు వచ్చాడు. గోపి ఫెయిలై అందరికంటే లాస్ట్ వచ్చాడు. అప్పుడు రాము గోపితో 'క్రమశిక్షణతో చదివితే చదువు వస్తుంది. అందుకే మనం బడికి త్వరగా రావాలి. టీచర్లు చెప్పింది వినాలి' అన్నాడు.

'నా తప్పు అర్థమైంది. ఇక నుండి స్కూలుకు ఆలస్యంగా వెళ్లను. బాగా చదువుతాను' అన్నాడు గోపి.

- బి.విశ్వ తేజ,
ఆరవ తరగతి, అనంత సాగర్
ఉన్నత పాఠశాల,
సిద్ధిపేట జిల్లా.

తేడాలు గుర్తించండి

పిల్లలూ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో 4 తేడాలు ఉన్నాయి. గుర్తించండి చూద్దాం.



నేను గీసిన బొమ్మ

వాసా కుసుమప్రియ,
ఎంపియుపి స్కూల్,
వేల్పూర్,
తణుకు మండలం,
పశ్చిమగోదావరి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

బంధం బలపడాలంటే...

శ్రావణ మాసం.. పెళ్లిళ్ల సీజన్. ఎక్కడ చూసినా పెళ్లిసందళ్లతో, మేళతాళాలతో వీధులు కళకళలాడుతున్నాయి. ఈ తరుణంలోనే మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యే భార్యాభర్తల మధ్య పరస్పర అవగాహన చాలా ముఖ్యం. వేర్వేరు కుటుంబాల నుంచి వచ్చిన ఇద్దరు వ్యక్తులు కలిసి ఉండటానికి ముందుగా మానసికంగా సిద్ధపడాలి. అప్పుడే ఆ బంధంలోని మాధుర్యం ఆస్వాదించగలరు. ఒకరినొకరు అర్థం చేసుకోవడం, ఇరువురి అభిప్రాయాలను గౌరవించుకోవడం ఈ కాలం పిల్లలు తప్పకుండా అలవర్చుకోవాలి. ఏ విషయంలోనైనా సరే జీవిత భాగస్వామితో కలిసి చర్చించుకోవాలి. అప్పుడే ఎదుటివారి మనసులో భావన అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.

ఈగోలు లేకుండా

- ఇప్పుడు కొత్తగా పెళ్లిళ్లు అవుతున్న వారిలో పెద్ద చదువులు, ఉద్యోగాలు చేస్తున్నవారే ఎక్కువ ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఇరువురికి ఆత్మభిమానం కాస్త ఎక్కువగా ఉండొచ్చు. అయినా భాగస్వామి పట్ల ఈగోలు పక్కనపెట్టాలి. దాంతో భాగస్వామి మనసులో స్థానం సంపాదించగలుగుతాం.
- పనిచేస్తేనే ఇల్లు గడిచే పరిస్థితులు ఇప్పుడున్నాయి. అయినా ఉన్న తక్కువ సమయంలోనైనా భార్యాభర్తలు ఒకరికోసం మరొకరు సమయాన్ని తప్పకుండా కేటాయించాలి. అప్పుడు వారి బంధం మీద నమ్మకం ఏర్పడుతుంది. నా కోసమంటూ ఓ వ్యక్తి ఉన్నారన్న భావన ఇరువురిలోనూ కలుగుతుంది.
- ఇరువురు కుటుంబ సభ్యులకు గౌరవం, ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంటికి వచ్చినప్పుడే కాకుండా ఫోన్లు చేసైనా భాగస్వామి తల్లిదండ్రులను పలకరించాలి. వారి బాగోగులు అడిగి తెలుసుకుంటూ ఉండాలి. ఎప్పుడైతే అటు, ఇటు తరపు కుటుంబసభ్యులను సమానంగా చూడగలుగుతామో అప్పుడు ఎటువంటి ఇబ్బందులు రావు. దంపతులిద్దరూ కూడా ఈ సమాన ధోరణితో వ్యవహరిస్తే భవిష్యత్తులో సమస్యలే తలెత్తవని కుటుంబ న్యాయ సలహాదారులు సూచనలు చేస్తున్నారు.
- ఒకరిని మరొకరు అర్థం చేసుకోవడంలో పొరపాట్లు జరుగుతాయి. అంత మాత్రాన ఆవేశంలో నిర్ణయాలు తీసుకోకూడదు. అవి గొడవలకు దారి తీస్తాయి. భార్యాభర్తల్లో ఎవరో ఒకరు కోపంతో గట్టిగా మాట్లాడినా మరొకరు ఆ క్షణాన నెమ్మదించటం మంచిది. ఆ సమయంలో ఏం మాట్లాడినా కోపంగా ఉన్న వ్యక్తి స్వీకరించే అవకాశం ఉండకపోవొచ్చు.కొంత సమయం తీసుకుని, ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆ విషయం గురించి మాట్లాడితే మంచిది. ఒక వేళ తప్పుగాని, పొరపాటుగాని జరిగి ఉంటే క్షమించమని అడగటంలో తప్పేమి లేదు.
- పెళ్లైన కొత్తలో దంపతుల మధ్య రహస్యాలు ఉండకూడదని గతంలో జరిగిన ప్రేమ వ్యవహారాలు చెప్పుకున్నా. వాటిని అక్కడితోనే మర్చిపోవాలి. వాటిని మనసులో ఉంచుకుని ప్రతి చిన్న విషయాన్ని అనుమానించకూడదు. అదే విధంగా అనుమానం వచ్చేలా ప్రవర్తించకూడదు.
- ఎదుటి వ్యక్తి మీద ప్రేమని చూపించేలా చిన్న చిన్న కానుకలు ఇస్తూ ఉండాలి. లేదా వారి మీద కవితలు లేదా లేఖలు రాయడం, పాటలు పాడటం చేయాలి. నచ్చిన కలర్‌తో దుస్తులు ధరించడం చేస్తూ ఉంటే భాగస్వామికి మరింత దగ్గరయ్యి భార్యభర్తల బంధం బలపడుతుంది.
- ఇంటిపని, ఆఫీసు పనుల్లో తీరిక లేకుండా గడుపుతున్న భాగస్వామితో సాయంత్రాలు సరదాగా కబుర్లు చెబితే మనసుకు ఎంతో హాయిగా ఉంటుంది.
- భాగస్వామితో మాట్లాడడం, బయటికి తీసుకెళ్లడం అదనపు పనిలా భావించొద్దు. బంధం బలపడేలా చొరవ తీసుకోవడం ఇద్దరి నుండి ఉండాలి. అప్పుడే సంసారం సంతోషమయం అవుతుంది.

జలుబు, దగ్గు .. ఇలా చేస్తే తగ్గు

ఏ కాలమైనా పెద్దలను, పిల్లలను బాగా వేధించే సమస్య జలుబు, దగ్గు. వాటి నుంచి ఉపశమనం పొందేందుకు కొందరు తరచూ యాంటీ బయాటిక్స్ వాడతారు. అలా వాడడం మంచిది కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎటువంటి ఖర్చు లేకుండా ఇంటి చిట్కాలను ఉపయోగించి జలుబు, దగ్గు, సాధారణ జ్వరం వంటి వాటి నుంచి ఉపశమనం పొందవచ్చు.

- నీటిలో కొద్ది పరిమాణంలో వాము, తులసి ఆకులు వేసి మరిగించాలి. ఆ ఆవిరిని పట్టిస్తే దగ్గు చాలా వరకు తగ్గిపోతుంది.
- వేడి పాలలో కొంచెం పసుపు వేసి జలుబు, దగ్గుతో బాధపడుతున్న పిల్లలకు తాగిస్తే ఎంతో రిలీఫ్ వస్తుంది.
- జలుబు చేసినప్పుడు గొంతునొప్పి నుంచి ఉపశమనం పొందాలంటే.. గ్లాసు వేడి నీటిలో టీస్పూను ఉప్పు వేసి బాగా కరిగిన తర్వాత పుక్కిలించాలి. రోజుకు రెండు సార్లు ఇలా చేస్తే సరి.
- వేడి నీటి ఆవిరి పట్టినా, ఆ నీటిలో యూకలిప్టస్ ఆయిల్ కలిపి ఆవిరి పట్టినా జలుబు నుంచి ఉపశమనం కలుగుతుంది. శ్వాస సాఫీగా సాగేందుకు ఇది ఎంతో సహాయకారిగా ఉంటుంది.
- చిన్నపిల్లలకు రోజులో రెండు మూడు సార్లు తేనెను కొద్దికొద్దిగా నాకిస్తే వ్యాధి నిరోధక శక్తి మెరుగవుతుంది. ఐదేళ్ళ వయసు పైబడిన పిల్లలకు తేనెలో దాల్చిన చెక్క పొడి కలిపి తినిపిస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది.
- జలుబు తీవ్రంగా ఉన్నప్పుడు పిల్లల ఛాతీపై ఆవనూనెకు వెల్లుల్లి కలిపి మసాజ్ చేయాలి. మెడ, వీపు భాగాల్లోనూ మెల్లగా మసాజ్ చేయాలి.
- శరీరానికి మంచినీరు ఎంతో అవసరం. పిల్లలు జలుబుతో బాధపడుతున్నప్పుడు ఎక్కువ సార్లు మంచినీరు తాగించాలి. అప్పుడే శరీరం వ్యాధితో సమర్థవంతంగా పోరాడగలదు. కోల్పోయిన నీటి శాతం కూడా వెంటనే భర్తీ అవుతుంది.
- డీహైడ్రేషన్ వల్ల పిల్లలు డయేరియా బారిన పడే ప్రమాదం ఉంది. అందుకే వారి శరీరానికి సరిపడ ద్రవ పదార్థాలను తరచూ తాగించాలి.
- పిల్లలకు జలుబు, దగ్గు ఉన్నట్లయితే గోరు వెచ్చని నీటిని తాగించాలి. గోరు వెచ్చని నీటిని తాగించడం వల్ల ఛాతిలో ఏర్పడిన శ్లేష్మం కరిగిపోతుంది. అంతేకాక ముక్కు రంధ్రాల్లో ఏర్పడిన బ్లాక్స్ కూడా తొలగిపోతాయి.
- పిల్లలకు దగ్గు, జలుబు వచ్చినప్పుడు వారికి స్నానానికి బదులుగా గోరు వెచ్చని నీటితో ఒక టవల్ గానీ, స్పాంజీతో గానీ వారి శరీరాన్ని శుభ్రం చేయాలి.
- దగ్గు, కఫం వంటి వాటితో బాధపడుతున్నప్పుడు శొంఠి పొడిని, మిరియాల పొడిని సమపాళ్లలో కలిపి ఆ మిశ్రమానికి కొద్దిగా తేనెను కలిపి అర టీ స్పూన్ మోతాదులో రోజుకు మూడు పూటలా తీసుకోవాలి.
- శొంఠిని, మిరియాలను, పిప్పళ్లను సమపాళ్లల్లో తీసుకుని వేయించి వాటిని పొడిగా చేసి నిల్వ చేసుకోవాలి. ఈ మిశ్రమానికి కొద్దిగా తేనెను కలిపి తీసుకుంటే కఫంతో కూడిన దగ్గు తగ్గుతుంది.
- ఒక కప్పు పెరుగును, ఒక కప్పు నీళ్లను, చిటికెడు దాల్చిన చెక్క పొడిని, చిటికెడు జీలకర్ర పొడిని, రెండు యాలకులను జార్‌లో వేసి మిక్సీ పట్టుకుని తాగినా కూడా జలుబు, దగ్గు వంటివి తగ్గుతాయి.
- ఒక టేబుల్ స్పూన్ తులసి ఆకుల రసాన్ని, ఒక టేబుల్ స్పూన్ అల్లం రసాన్ని అర టీ స్పూన్ తేనెతో కలిపి ఉదయం పూట తీసుకున్నట్టయితే జలుబు, దగ్గు, కఫంతో కూడిన దగ్గు, సాధారణ జ్వరం వంటివి తగ్గుతాయి.

మోస్ట్ పాపులర్ హీరోగా ప్రభాస్

పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ మొదటి స్థానానికి ఎదిగిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన నటించిన సలార్, కల్కి సినిమాలతో వరుస విజయాలను అందుకున్నారు. ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో ప్రభాస్ నిలిచారు. జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా పాపులర్ హీరోల జాబితా ఈ సంస్థ తాజాగా విడుదల చేసింది. పాపులర్ హీరోల లిస్టులో షారుక్‌ఖాన్, అక్షయ్‌కుమార్, సల్మాన్‌ఖాన్ వంటి హీరోలను దాటేసి మరోసారి ప్రభాస్ టాప్ పొజిషన్‌లో కొనసాగుతున్నారు. ఇక రెండోస్థాపంలో కోలీవుడ్ హీరో విజయ్ దళపతి, నాలుగో స్థానంలో మహేష్‌బాబు, ఐదోస్థానంలో ఎన్టీఆర్, ఏడోస్థానంలో అల్లు అర్జున్, తొమ్మిదో స్థానంలో రామ్‌చరణ్, పదో స్థానంలో తలా అజిత్‌కుమార్ నిలిచారు. మూడు, ఆరు, ఎనిమిది స్థానాల్లో షూరూక్, అక్షయ్, సల్మాన్‌ఖాన్ ఉన్నారు. మే, జూన్ నెలల్లో కూడా ప్రభాస్ టాప్ ఒన్‌లో ఉన్న విషయం తెలిసిందే.

షూటింగ్ చేయాలంటే మా దృష్టికి తేవాలి

ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం విజయవాడ గాంధీ నగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ నూతన చైర్మన్‌గా కంచర్ల అచ్యుతరావును సభ్యులు ఎన్నుకున్నారు. ఈ క్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు తోరం రాజా మాట్లాడారు. 2013 వరకు హైదరాబాద్‌లో ఏపీ ఫిల్మ్ ఇండస్ట్రీ అభివద్ధి చెంది ఎంతో మంది కార్మికులకు చేయూత ఇచ్చిందని అన్నారు. 29వ తేదీన ఏపీ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తారని రాజా వెల్లడించారు. ఇక ఫెడరేషన్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన అచ్యుత రావు మాట్లాడుతూ 'ఇకపై ఆంధ్రప్రదేశ్‌లో ఏ సినిమా షూటింగ్ జరిపినా ఫెడరేషన్ దృష్టికి తీసుకురావాలని, 24 క్రాఫ్ట్ ఆర్టిస్టులకు ఇచ్చే కార్డులను ఇకపై ఆంధ్రప్రదేశ్‌లో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్న'ట్లు తెలిపారు.

'సాలా' సినిమాకు అల్లు అర్జున్ అభినందన

ధీరన్ హీరోగా నటించిన తమిళ మూవీ 'సాలా'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ క్రమంలో హీరో అల్లు అర్జున్‌ను హీరో ధీరన్, హీరోయిన్ రేష్మ వెంకటేష్, ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్, డైరెక్టర్ ఎస్‌డి మణిపాల్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ 'సాలా' సినిమా సూపర్ హిట్ మూవీగా నిలుస్తుందని ఆకాంక్షించారు. తన మిత్రుడు, నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌కు కోలీవుడ్‌లో బిగ్ బ్లాక్ బస్టర్ ఇవ్వాలని కోరారు. ఈ సినిమాను రాయపురంలోని ఫేమస్ పార్వతీ బార్ నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా దర్శకుడు ఎస్‌డి మణిపాల్ రూపొందించారు.

'గద్దర్' అవార్డు కమిటీలో

ప్రతి ఏడాది ఉత్తమ ప్రతిభ కనపరిచిన చిత్రానికి, సినీ కళాకారులకూ ఇకపై 'గద్దర్' పేరిట అవార్డులు ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ దిశగా కార్యాచరణ మొదలైంది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతిపాదనల మేరకు గద్దర్ అవార్డులకు సంబంధించిన విధివిధానాలు, నియమ నిబంధనలు, లోగోను రూపొందించేందుకు సినీ ప్రముఖులతో ఓ ప్రత్యేక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి, ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక చిత్రాల దర్శకుడు, నిర్మాత బి.నరసింగరావుని 'గద్దర్ అవార్డుల' కమిటీ అధ్యక్షుడిగా నియమించారు. దిల్‌రాజుని ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేశారు. కమిటీ సలహాదారులుగా దర్శకులు కె.రాఘవేంద్రరావు, ఆర్.నారాయణమూర్తి, అల్లాణి శ్రీధర్, సానా యాదిరెడ్డి, హరీశ్‌శంకర్, నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు, గీత రచయిత చంద్రబోస్, సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్‌లతోపాటు బలగం వేణుని నియమించారు.

'మిరాయి' తేజ

కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న 'మిరాయి' చిత్రం నుండి తాజాగా తేజ సజ్జా లుక్ విడుదలచేశారు. తేజ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ ఇంటెన్స్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రితికానాయక్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో మంచు మనోజ్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి గౌరా హరి మ్యూజిక్ డైరెక్టర్. ఈ చిత్రం 2025 ఏప్రిల్ 18న 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

మెరిసిన నీరజ్ చోప్రా

- డైమండ్ లీగ్‌లో 89.49మీటర్లతో సీజన్ బెస్ట్ త్రో
- 90.61మీటర్లతో ఆండర్సన్ పీటర్స్ ప్రథమస్థానం



లాసన్నె(స్విట్జర్లాండ్): లాసన్నె వేదికగా జరిగిన డైమండ్ లీగ్ జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా రెండో స్థానంలో నిలిచాడు. శుక్రవారం జరిగిన జావెలిన్ త్రో.. ఆరో ప్రయత్నంలో నీరజ్ తన జావెలిన్‌ను 89.49మీటర్ల దూరం విసిరాడు. ఈ సీజన్‌లో నీరజ్‌కు ఇదే అత్యుత్తమ త్రో. పారిస్ ఒలింపిక్స్‌లో నీరజ్ 89.45మీటర్ల దూరం విసిరి రెండోస్థానంలో కాంస్య పతకం కైవసం చేసుకోగా.. డైమండ్ లీగ్‌లో ఆ ఫీట్‌ను సవరించాడు. ఇక 2022లో స్టాక్‌హోమ్ వేదికగా జరిగిన డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా జావెలిన్‌ను 89.94 మీటర్ల దూరం విసిరాడు. ఇదే అతని కెరీర్‌లో బెస్ట్ త్రో. నిజానికి లాసన్నె డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా తొలి ఐదు ప్రయత్నాలను ఆశించినస్థాయిలో వేయలేకపోయాడు. తొలి అయిదు ప్రయత్నాల్లో 82.10మీ, 83.21మీ, 83.13మీ, 82.34మీ, 85.58మీ. దూరం విసిరాడు. గ్రెనెడాకు చెందిన అండర్సన్ పీటర్స్ ఈ సీజన్‌లో మీట్ రికార్డు క్రియేట్ చేశాడు. అతను 90.61 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరాడు. జర్మనీకి చెందిన జులియన్ వెబర్ 87.08 మీటర్ల దూరం విరిసి మూడవ స్థానంలో నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్‌లో అండర్సన్ 88.54మీ.తో కాంస్య పతకం చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆ ఒలింపిక్స్‌లో పాకిస్తాన్‌కు చెందిన అర్షాద్ నదీమ్ 92.97మీ. త్రో చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పడం తోపాటు స్వర్ణ పతకం ఎగరేసుకుపోయాడు. జులియన్ వెబర్ పారిస్‌లో 87.40మీ.తో 6వ స్థానానికే పరిమితమైనా.. డైమండ్ లీగ్‌లో మూడోస్థానంలో నిలిచాడు. ఈ టోర్నీకి పాకిస్తాన్ స్టార్ త్రోయర్ అర్షాద్ నదీమ్ దూరంగా ఉన్న సంగతి తెలిసిందే.

షద్మన్ ఇస్లామ్(93)

డ్రా దిశగా పాకిస్తాన్, బంగ్లాదేశ్ టెస్ట్

రావల్పిండి: పాకిస్తాన్-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలిటెస్ట్ డ్రా దిశగా పయనిస్తోంది. ఇప్పటికే మూడురోజుల ఆట ముగియడంతో ఇరుజట్లు తొలి ఇన్నింగ్స్‌ను ఇంకా పూర్తి చేయలేదు. మూడోరోజైన శుక్రవారం ఆట నిలిచే సమయానికి బంగ్లాదేశ్ జట్టు 5వికెట్ల నష్టానికి 316పరుగులు చేసింది. ఓపెనర్ షద్మన్ ఇస్లామ్(93) తృటిలో సెంచరీని మిస్ చేసుకోగా.. హక్(50), ముష్ఫికర్ రహీమ్(55నాటౌట్), లిటన్ దాస్(52నాటౌట్) అర్ధసెంచరీలతో మెరిసారు. బంగ్లాదేశ్ జట్టు పాకిస్తాన్‌కంటే ఇంకా 132పరుగులు వెనుకబడి ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ 6వికెట్ల నష్టానికి 448పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్ బౌల ర్లు షెహజాద్‌కు రెండు, నసీమ్ షా, మహ్మద్ అలీ, సయీమ్ ఆయుబ్ లకు ఒక్కో వికెట్ దక్కాయి.

వీరు సత్తా చాటేనా..!

- ఆర్చరీలో శీతల్ దేవిపైనే అందరి దృష్టి
- 28నుంచి పారా ఒలింపిక్స్



శీతల్ దేవి

పారిస్: పారిస్ పారా ఒలింపిక్స్‌లో అందరి దృష్టి వీరిపైనే నెలకొంది. ముఖ్యంగా ఆర్చరీ విభాగంలో శీతల్ దేవిపైనే ప్రధానంగా నెలకొంది. 2022 ఆసియా పారా గేమ్స్‌లో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టిన శీతల్.. ఈ ఒలింపిక్స్‌లో పతకం దక్కడం ఖాయం కనబడుతోంది. రెండు చేతులు లేకపోయినా.. కాళ్ల సాయంతో బాణాలను నిర్ణీత గమ్యానికి చేర్చడంలో దిట్ట శీతల్ దేవి. ఆసియా పారా క్రీడల్లో ఆమె రెండు స్వర్ణ పతకాలతో సత్తా చాటి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. ఇక రాజస్తాన్‌కు చెందిన అవని లఖేరా రైఫిల్ షూటింగ్ విభాగంలో, పురుషుల ఎఫ్-64 విభాగంలో సుమిత్ అంటిల్, బ్యాడ్మింటన్‌లో కృష్ణ నగర్, పారా పిస్టల్ షూటింగ్‌తోపాటు 50మీ. మిక్స్‌డ్ పిస్టల్ ఎస్‌హెచ్-1 విభాగంలో మనీష్ నర్వాల్ పతకాలు సాధించగల అథ్లెట్లు. వీరంతా 2020 టోక్యో పారా ఒలింపిక్స్, ఆసియా పారా క్రీడల్లో పతకాలు సాధించినవారే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68